www.Padasalai.Net www.Trb Tnpsc.com

తమిళనాడు ప్రభుత్వం

# ఏడవ తరగతి

## STANDARD VII

# తెలుగు వాచకం

## TELUGU READER

www.Padasalai.Net

పాఠశాల విద్యాశాఖ

Untouchability is Inhuman and a Crime



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**Government of Tamil Nadu**

First Edition - 2019

(Published under New Syllabus)

**Price : Rs. 80.00**

**Content Creation**

State Council of Educational Research and Training
© SCERT 2019
**Printing & Publishing**

Tamil NaduTextbook and Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in



www.Padasalai.Net

www.Trb Tnpsc.com

## జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా!
పంజాబ సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ!
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ!
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే!
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళ దాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

- రవీంద్రనాథ్ ఠాగూర్.

## జాతీయ గీతం - భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాతు, మహారాష్ట్ర, ద్రావిడం, ఉత్కళం, బెంగాలు మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది.

వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!





www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగల గోదారి కదలిపోతుంటేను
బిరబిర కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయని కీర్తి
మా  చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి



www.Trb Tnpsc.com




## జాతీయ సమైక్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, దృఢతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంభించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థిక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేదాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

## ప్రతిజ్ఞ



భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతిని కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.

అంటరానితనం అమానుషం. మహా నేరం.



www.Padasalai.Net
kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## ముందుమాట

విద్య జ్ఞాన సముపార్జన మార్గం మాత్రమే కాదు, భవిష్యత్ జీవితానికి పునాదిని ఏర్పరచే కలల సౌధం కూడా. అలాగే పాఠ్యపుస్తకం అనేది విద్యార్థుల చేతులలో ఉండే దారి చూపే కరదీపిక మాత్రమే కాదు, తరువాతి తరాల విద్యార్థుల ఆలోచనా విధానాన్ని రూపొందించే సామర్థ్యం కలిగినది. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల రంగుల కలలను రంగరించి ఒక చిత్రలేఖనంగా చిత్రించి ఉన్నాం. దాంతో పాటు కింద ఇవ్వబడిన ఉద్దేశ్యాలను సాధించడానికి ఎంతో ప్రయత్నం చేశాం.

అభ్యసనాన్ని కంఠస్థ దిశ నుండి మరల్చి ఉత్పాదన బాటలో పయనింపజేయడం.

తెలుగువారి సంస్కృతీసంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చారిత్రక పునాదులు, సాహిత్యం, కళలు మొదలైన అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించి, అభివృద్ధిని పెంపొందించటం.

ఆత్మవిశ్వాసంతో సాంకేతిక నైపుణ్యాల సాయంతో విద్యార్థులు నవీన ప్రపంచంలో విజయవంతంగా అభ్యసించడాన్ని నిర్ధారణచేయడం.

జ్ఞాన సముపార్జన కేవలం పుస్తక జ్ఞానంగా మాత్రమే కాక, నిజమైన జ్ఞానాన్ని పొందే సాధనంగా పుస్తకాలు ఉపయోగపడాలి.

ఓటమి భయాన్ని, మానసిక ఒత్తిడిని కలిగించే పరీక్షలను రూపుమాపి, అభ్యసన తియ్యదనాన్ని విద్యార్థులకు అందించడం.

పాఠ్యపుస్తకపు నూతన రూపురేఖలు, అందమైన భావాలు మరియు పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా సరికొత్త పలు నూతన పద్ధతులను అవలంభించిన ఈ నూతన పాఠ్యపుస్తకం మీ చేతులలో కదులాడుతున్నప్పుడు, గర్వం ఉప్పొంగి ఒక నవీన ప్రపంచంలో మీరు ప్రవేశిస్తారని నమ్ముతున్నాం.



www.Trb Tnpsc.com

## విషయ సూచిక


| విభాగం | పాఠ్యాంశం | ఇతివృత్తం | కవి/రచయిత | పుట |
|---|---|---|---|---|
| 1 | భాషావైశిష్ట్యం | | | |
| 1.1 | ఓ కూనలమ్మ! | పద్యభాగం | ఆరుద్ర | 1 |
| 1.2 | మాతృభాష తియ్యదనం | గద్యభాగం | | 7 |
| 1.3 | అల్లూరి సీతారామరాజు | ఉపవాచకం | రచయితల బృందం | 12 |
| 1.4 | వర్ణపటం | వ్యాకరణం | | 17 |
| 2 | ప్రకృతి-పర్యావరణం | | | |
| 2.1 | నెమలికన్ను | పద్యభాగం | చింతాదీక్షితులు | 19 |
| 2.2 | వాతావరణ కాలుష్యం | గద్యభాగం | రచయితల బృందం | 23 |
| 2.3 | చెట్టు కోరిక | ఉపవాచకం | | 29 |
| 2.4 | విభక్తి ప్రత్యయాలు | వ్యాకరణం | | 33 |
| 3 | శాస్త్రం-సాంకేతికం | | | |
| 3.1 | దేశమును ప్రేమించుమన్నా | పద్యభాగం | గురజాడ అప్పారావు | 34 |
| 3.2 | వృథా చేయం | గద్యభాగం | | 39 |
| 3.3 | డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు | ఉపవాచకం | | 44 |
| 3.4 | విరామచిహ్నాలు | వ్యాకరణం | | 47 |
| 4 | విద్య | | | |
| 4.1 | పుష్పవిలాపం | పద్యభాగం | జంధ్యాల పాపయ్యశాస్త్రి | 49 |
| 4.2 | లేఖ | గద్యభాగం | | 57 |
| 4.3 | పరమానందయ్య శిష్యులు | ఉపవాచకం | | 61 |
| 4.4 | పారిభాషిక పదాలు | వ్యాకరణం | | 63 |
| 5 | నాగరికత-వృత్తులు-వ్యాపారం | | | |
| 5.1 | చూడామణి ప్రదానం | పద్యభాగం | గోనబుద్ధారెడ్డి | 64 |
| 5.2 | డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ | గద్యభాగం | రచయితల బృందం | 68 |
| 5.3 | కాంచీపురం | ఉపవాచకం | రచయితల బృందం | 72 |
| 5.4 | పారిభాషిక పదాలు | వ్యాకరణం | | 75 |




kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net


| | | | | |
|---|---|---|---|---|
| 6 | కళలు | | | |
| 6.1 | కోయిల | పద్యభాగం | దువ్వూరి రామిరెడ్డి | 77 |
| 6.2 | కొండపల్లి బొమ్మలు | గద్యభాగం | హెచ్.వి.రామగోపాల్ | 81 |
| 6.3 | బువ్వ | ఉపవాచకం | | 87 |
| 6.4 | క్రియలు | వ్యాకరణం | | 90 |
| 7 | దేశం-సమూహం-ప్రభుత్వం-నిర్వహణ | | | |
| 7.1 | మనదేశం | పద్యభాగం | దాశరథి కృష్ణమాచార్యులు | 91 |
| 7.2 | ప్రకృతి ప్రాణవాయువు | గద్యభాగం | రచయితల బృందం | 96 |
| 7.3 | తృప్తికి మించిన ఐశ్వర్యం ఏముంది? | ఉపవాచకం | | 103 |
| 7.4 | క్రియలు | వ్యాకరణం | | 105 |
| 8 | ధార్మికత-తాత్వికత-చింతన | | | |
| 8.1 | సంక్రాంతి | పద్యభాగం | రాయప్రోలు సుబ్బారావు | 107 |
| 8.2 | వాల్మీకి | గద్యభాగం | | 112 |
| 8.3 | సక్తుప్రస్థుడు | ఉపవాచకం | | 117 |
| 8.4 | వాక్యాలు - రకాలు | వ్యాకరణం | | 120 |
| 9 | మానవత్వం-వ్యక్తిత్వం | | | |
| 9.1 | త్యాగనిరతి | పద్యభాగం | నన్నయ | 122 |
| 9.2 | స్వామి వివేకానంద | గద్యభాగం | రచయితల బృందం | 128 |
| 9.3 | దయ | ఉపవాచకం | | 133 |
| 9.4 | అవ్యయాలు - రకాలు | వ్యాకరణం | | 135 |
| | వేమనపద్యాలు | | | 136 |
| | వ్యాసాలు | | | 138 |
| | లేఖ | | | 141 |


(•) గుర్తించిన పద్యాలను కంఠస్థం చేయాలి.



www.Trb Tnpsc.com

విభాగం 1

పద్యభాగం

# 1.1 ఓ కూనలమ్మ!

- ఆరుద్ర

**అభ్యసన లక్ష్యాలు:-**

- ఆరుద్ర గారి రచనా వైశిష్ట్యాన్ని గురించి తెలుసుకోవడం.
- సామాజిక స్పృహను గుర్తించడం.

## కవి పరిచయం

పేరు : భాగవతుల సదాశివశంకర శాస్త్రి

కలం పేరు : ఆరుద్ర

కాలం : 1925 - 1998

జన్మస్థలం : విశాఖపట్టణం

రచనలు : త్వమేవాహం,సినీవాలి,కూనలమ్మపదాలు, ఇంటింటి పజ్యాలు, శుద్ధమధ్యాక్కరలు, గాయాలు - గేయాలు, సమగ్రాంధ్ర సాహిత్యం మొ॥

పురస్కారాలు : 1985లో ఆంధ్రవిశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" (గౌరవ డాక్టరేట్) పట్టాను వీరికి ప్రదానం చేసింది.



**పాఠ్యభాగ నేపథ్యం:**

జీవిత వైవిధ్యాన్ని అంత్యప్రాసలతో సూక్తిప్రాయంగా, వ్యంగ్యంగా పాఠకుల కళ్లముందు ఉంచటం ఈ పాఠం ఉద్దేశం. ప్రస్తుత పాఠ్యభాగం ఆరుద్ర రాసిన 'కూనలమ్మ పదాలు' అనే గ్రంథం నుండి గ్రహించబడింది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Trb Tnpsc.com


మనసు తెలుపని భాష
మంచి పెంచని భాష
ఉత్త సంద్రపు ఘోష
ఓ కూనలమ్మ!

### ఆలోచించండి - చెప్పండి?

1. పెద్దవారితో స్నేహం ఎలాంటిదో మీ మాటలలో చెప్పండి.
2. మంచి పేరు ఎలా తెచ్చుకోవాలో మీ మాటలలో చెప్పండి.



ఆశ పెరిగినవాడు
అహము పెరిగినవాడు
తనకు తానే కీడు
ఓ కూనలమ్మ!



భాగవతమున భక్తి
భారతములో యుక్తి
రామకథయే రక్తి
ఓ కూనలమ్మ!

పరుల తెగడుటవల్ల
బలిమి పొగడుటవల్ల
కీర్తి వచ్చుటకల్ల
ఓ కూనలమ్మ!

www.Padasalai.Net

అణువు గుండెను చీల్చి
అమిత శక్తిని పేల్చి
నరుడు తన్నున బాల్చి?
ఓ కూనలమ్మ!



గుండెలో శూలమ్ము
గొంతులో శల్యమ్ము
కూళతో స్నేహమ్ము
ఓ కూనలమ్మ!

జనులు నమ్మెడివరకు
కనులు తెరవనివరకు
వెలుగు నకిలీసరకు
ఓ కూనలమ్మ!




తీర్చినట్టి బకాయి
తెచ్చిపెట్టును హాయి
అప్పు మెడలో రాయి
ఓ కూనలమ్మ!

కూరుచుండిన కొమ్మ
కొట్టుకొను వాజమ్మ
హితము వినడు కదమ్మ
ఓ కూనలమ్మ!



సర్వజనులకు శాంతి
స్వస్తి, సంపద, క్రాంతి
నే కోరు విశ్రాంతి
ఓ కూనలమ్మ!



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## భావాలు

1. భాష అనేది మనసులోని భావాన్ని తెలియజేయాలి. మంచిని పెంచాలి. అలా చేయలేకపోతే అది వట్టి సముద్రపు హోరులాగా అర్థంలేనిది అవుతుంది.
2. ఆశలు ఎక్కువైనవాడు, అహంకారం పెరిగినవాడు, తనకు తానే చెడిపోతాడు.
3. భాగవతంలో భక్తి, భారతంలో యుక్తి (ఉపాయం), రామాయణంలో రక్తి (అనురాగం) ఉన్నాయి.
4. ఇతరులను విమర్శించడం వల్ల, తన బలాన్ని పొగడుకోవడం వల్ల మంచిపేరు రాదు.
5. మానవుడు తన మేధోశక్తితో అణుపరిశోధన చేశాడు. అందులోని గొప్ప శక్తిని కనిపెట్టాడు. కాని దాన్ని సక్రమంగా వినియోగించుకోకపోతే అతనికే ముప్పు వస్తుంది.
6. చెడ్డవాడితో స్నేహం గుండెలో గుచ్చుకున్న ఈటె వంటిది; గొంతులో అడ్డుపడ్డ ఎముక వంటిది. ఎప్పుడూ ఇబ్బంది పెడుతుంది. కనుక చెడ్డవానితో స్నేహం తగదు.
7. ప్రజలు నమ్మేవరకు, ఆ స్పృహ రానంతవరకు జ్ఞానం నకిలీ సరుకులా చెలామణీ అవుతుంది.
8. అప్పు మెడకు తగిలించుకున్న బండరాయివంటిది. అప్పు తీర్చివేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది.
9. మంచి చెబితే మూర్ఖుడు వినడు. తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటాడు.
10. ప్రజలందరికీ శాంతి, శుభం, సంపద, ప్రగతి, పరాక్రమం కలగాలని నేను కోరుకుంటాను.

## అభ్యాసవేదిక

### I. అర్థాలు:

| | | | |
|---|---|---|---|
| 1 | కల్ల | = | అబద్ధం |
| 2 | యుక్తి | = | ఉపాయం |
| 3 | కీర్తి | = | యశస్సు |
| 4 | నరుడు | = | మానవుడు |
| 5 | స్నేహం | = | మైత్రి |



www.Trb Tnpsc.com

### II. వ్యతిరేక పదాలు:

| | | | |
|---|---|---|---|
| 1 | కీర్తి | × | అపకీర్తి |
| 2 | శాంతి | × | అశాంతి |
| 3 | ధర్మం | × | అధర్మం |
| 4 | కీడు | × | మేలు |
| 5 | మంచి | × | చెడు |

### III. ప్రకృతి – వికృతి:

| | | | |
|---|---|---|---|
| 1 | కీర్తి | – | కీరితి |
| 2 | స్నేహం | – | నెయ్యం |
| 3 | భాష | – | బాస |
| 4 | శక్తి | – | సత్తి |
| 5 | సముద్రం | – | సంద్రం |

### IV. సొంతవాక్యాలు రాయండి:

| | | |
|---|---|---|
| 1 | కీర్తి | – |
| 2 | స్నేహం | – |
| 3 | యుక్తి | – |
| 4 | వెలుగు | – |

### V. కింది పదాలను విడదీసి రాయండి:

| | | |
|---|---|---|
| 1 | అత్యానందం | – |
| 2 | ప్రత్యుత్తరం | – |
| 3 | అత్యంత | – |



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## VI. ప్రశ్నలు

1. కీర్తి గడించాలంటే ఏం చేయాలి?
2. చెడ్డవారితో స్నేహం తగదు. ఎందుకు?
3. ముప్పు ఎందుకు కలుగుతుంది?
4. మూర్ఖులు అని ఎవరిని అంటారు? వాళ్ళ స్వభావం ఎలా ఉంటుంది?
5. ప్రజలందరు ఎలా ఉండాలని కవి కోరుకున్నాడు?

## VII. విద్యార్థులకు సూచన

1. కూనలమ్మ గేయ భావాలకు సరిపోయే కథలను సేకరించి రాయండి.

## VIII. ఉపాధ్యాయులకు సూచన

1. కూనలమ్మ పదాలకు అనుగుణంగా తగిన భావోద్వేగమైన పదాలను సేకరించి విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

**కింది పదాలకు అదే అర్థం వచ్చే పదాలను పట్టిక నుంచి రాయండి.**

1 నామం ____ ____

2 కీర్తి ____ ____ ____

3 నరుడు ____ ____

4 సంపద ____ ____

5 స్నేహం ____ ____

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ | స | త్వం | గొ | ప్ప | పే | రు |
| ఖ్య | ల | ల | నె | మై | త్రి | నే |
| ము | క్ష్మి | చ్చి | య్య | ప్రే | మ | స్త |
| సి | షి | మ | ము | సి | రి | ము |
| మా | న | వు | డు | య | శ | ము |

సూక్తి:
పగలనక, రేయనక శ్రమించి పసిడిపంటలు పండించే రైతన్నలు సుఖపడితేనే దేశం మొత్తం సుఖంగా ఉన్నట్లు
– సర్దార్ వల్లభాయ్‌పటేల్



www.Trb Tnpsc.com

విభాగం 1

గద్యభాగం

# 1.2 మాతృభాష తియ్యదనం

**అభ్యసన లక్ష్యాలు:-**

- మాతృభాష తియ్యదనాన్ని తెలుసుకోవడం.
- తెలుగు భాషను నేర్చుకొని దాని అభివృద్ధికి పాటుపడడం.

పాఠశాల మొదటి అవధి ప్రారంభమైంది. తెలుగు ఉపాధ్యాయుడు తరగతి గదిలోనికి ప్రవేశిస్తుండగా



విద్యార్థులు: గుడ్ మార్నింగ్ సార్.

తెలుగు మాష్టారు: ఆ.. ఆ... మీకందరికీ శుభోదయం.

తన్మయ: ఈరోజు నా పుట్టిన రోజు దీవించండి మాష్టారూ!

తెలుగు మాష్టారు: దీర్ఘాయుష్మాన్ భవ, సకల విద్యాభివృద్ధి రస్తు.

తన్మయ: మా సహపాఠకులు ఇలా దీవించలేదు, మాష్టారూ!

మాష్టారు: మరెలా దీవించారు?

తన్మయ: హేపీ బర్త్‌డే టూయూ, మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే అని చప్పట్లు కొట్టారు.

మాష్టారు: ఆంగ్లభాషలో అలాగే దీవిస్తారమ్మా!

తన్మయ: మీరన్న మాటలకు అర్థమేంటి మాష్టారూ?

మాష్టారు: నిండు నూరేళ్ళు చల్లగా జీవించమని, అన్ని విద్యలలో గొప్పదానివి కావాలని అర్థమమ్మా!

తన్మయ: ధన్యవాదాలు మాష్టారు!



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

**మాష్టారు:** ఈరోజు అనగా అక్టోబర్ 8వ తేది ప్రముఖ భాషావేత్త, చిత్రకారుడు, నాటకకర్త, వ్యాసకర్త, జాతీయవాది, నటుడు, సినీకళాదర్శకుడైనటువంటి శ్రీ అడవి బాపిరాజు గారి జయంతి. వీరు మాతృభాష మమకారాన్ని గురించి, మాతృభాష తియ్యదనాన్ని గురించి అనేక వ్యాసాలు, నాటకాలు రాశారు.

**తన్మయ:** మాతృభాష అంటే ఏమిటి మాష్టారు?

**మాష్టారు:** ఎటువంటి కష్టం లేకుండా, నేర్చుకుంటున్నామనే భావన లేకుండా తల్లిదండ్రులు, పరిసరాల నుండి లభించే భాష.

**తన్మయ:** మన బడిలో తెలుగు తప్ప అన్ని పాఠ్యాంశాలు ఆంగ్లంలోనే బోధిస్తున్నారు.. తెలుగులో మాట్లాడితే ఒప్పుకోరు మరి ఈ మాతృభాష ఎందుకు మాష్టారూ?

**పావని:** ఏడుస్తూ, మాష్టారూ నన్ను .... నన్ను ..... వీడు కొట్టాడు.

**మాష్టారు:** ఎందుకురా శ్రీనివాస్ పావనీని కొట్టావు?

**శ్రీనివాస్:** పావని నా పుస్తకం లాక్కొంది. అందుకే కొట్టాను మాష్టారూ!

**మాష్టారు:** తిట్టుకోవడం, కొట్టుకోవడం, పుస్తకాలు లాక్కోవడం చేయకూడదు.

**శ్రీనివాస్, పావని:** అలాగే మాష్టారూ, ఇంకెప్పుడూ అలా చేయం.

**మాష్టారు:** తన్మయ చూశావా! మీరందరూ చదువుతున్నది ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కాని ఈ తిట్టుకోవడాలు, మన కష్టాలు, సుఖాలు, బాధలు, స్వప్నంలాంటి భావాలన్నీ చెప్పుకోవడానికి మాతృభాష ఉపయోగిస్తుంటాం.

**తన్మయ:** మరి ఇంగ్లీషు సారు ఆంగ్లమే గొప్ప భాష అన్నారే?

**మాష్టారు:** ఎవరెవరి భాషలు వారికి గొప్పవమ్మా! ఆంగ్లేయులు మన భాషలోని మాధుర్యాన్ని తెలుసుకొని తెలుగును "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని పొగిడారు. సి.పి.బ్రౌన్ అను ఆంగ్ల దొర మన వేమన పద్యాలను ఆంగ్లభాషలోనికి అనువాదం చేసి, తమ స్వదేశానికి తీసుకెళ్ళాడు. అతడు కడప జిల్లా కలెక్టరుగా ఉన్నప్పుడు తెలుగును నేర్చుకొని, తెలుగు – ఆంగ్ల నిఘంటువును కూడా రాశారు. అది ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది. అంతేకాకుండా కడప పట్టణంలో పాఠశాలలను, గ్రంథాలయాన్ని కూడా స్థాపించారు.

**శ్రీనివాస్:** మాష్టారూ! .... తెలుగు భాష విశిష్టతను గురించి ఇంకా విపులంగా చెప్పండి.

**మాష్టారు:** విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయలు "దేశ భాషలందు తెలుగు లెస్స" అని పొగిడారు.



www.Trb Tnpsc.com

అంతేకాకుండా స్వయంగా తెలుగులో పద్యాలు కూడా రాశాడు.

తెలుగదేల యన్న దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ తెలుగొకండ ఎల్ల
నృపుల గొలువ నెరుగవే బాసాడి
దేశ భాషలందు తెలుగు లెస్స.

**ఆలోచించండి – చెప్పండి?**

1. విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషను ఏమని పొగిడారు?
2. వేమన పద్యాలను ఆంగ్లభాషలోకి అనువదించినది ఎవరు?

**తన్మయ:** ఈ మధ్య తెలుగుభాషను ప్రాచీన భాషగా కేంద్రప్రభుత్వం గుర్తించిందని పత్రికలలో చదివాను. నిజమేనా మాష్టారూ!

**మాష్టారు:** ఔనమ్మా!

**పావని:** మా పేర్లను మా ఇంటి చుట్టు పక్కల మా మిత్రులు ఓల్డ్‌నేమ్స్ అంటూ ఎగతాళి చేస్తున్నారు మాష్టారూ!

**మాష్టారు:** మీ చుట్టుపక్కల నున్న మీ మిత్రుల పేర్లు చెప్పండి.

**పావని:** ప్రతిజ్ఞ, మనోజ్ఞ, స్టెల్లా, ధనుష్, పింకీ .....

**మాష్టారు:** నిజానికి మీ మిత్రుల పేర్లకంటే, మీ పేర్లే బాగున్నాయి.

**పావని:** అదెలా మాష్టారూ?

**మాష్టారు:** మీ పేర్లు గమనించండి. మీ పేర్ల చివరలో అచ్చు ఉంటుంది. ఇలా అచ్చుతో ముగియటం తెలుగు భాషలో తప్ప మరి ఏ భాషలో కూడా కనిపించదు. అందుకే తెలుగుకు 'అజంత భాష' అని పేరు వచ్చింది.

**శ్రీనివాస్:** అందుకే మన భాషను "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అన్నారా మాష్టారూ?

**మాష్టారు:** ఔను! మీ స్నేహితుల పేర్లతో పోల్చుకున్నప్పుడు మీ పేర్లకు ప్రత్యేకత ఉంది.

**పావని:** అదెలా మాష్టారూ?

**మాష్టారు:** మీ స్నేహితురాలి పేరు తన్మయ కదా! తన్మయ అంటే అందరినీ ఆకర్షించేది అని అర్థం. అలాగే శ్రీనివాస్ శ్రీ అనగా లక్ష్మి, నివాస్ అనగా నివాసం కాబట్టి శ్రీనివాస్ అనగా లక్ష్మీనివాసమని అర్థం.

(ఇంతలో బడిగంట మ్రోగింది)

**మాష్టారు:** సరే వెళ్ళండి. రేపు కలిసినప్పుడు తెలుగు భాష ప్రాముఖ్యాన్ని గురించి మరిన్ని వివరాలు చర్చిద్దాం.

2



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## అభ్యాస వేదిక

### I. అర్థాలు:

| | | | |
|---|---|---|---|
| 1 | అవధి | = | వేళ |
| 2 | సకలం | = | అన్నీ |
| 3 | నిండు | = | పూర్తి |
| 4 | దీవించడం | = | ఆశీర్వదించడం |
| 5 | స్వప్నం | = | కల |
| 6 | మాధుర్యం | = | తియ్యదనం |
| 7 | విశిష్టత | = | గొప్పతనం |

### II. ప్రకృతి - వికృతి

| | | | |
|---|---|---|---|
| 1 | భాష | - | బాస |
| 2 | దేశం | - | దేసం |
| 3 | ఉపాధ్యాయుడు | - | ఒజ్జ |

### III. కింది పదాలను కలిపి రాయండి

| | | |
|---|---|---|
| 1 | తెలుగు + వీను | = |
| 2 | సామ్రాజ్య + అధినేత | = |
| 3 | తెలుగు + ఒకంద | = |
| 4 | జెను + అమ్మా | = |

### IV. జతపరచండి

| | | | |
|---|---|---|---|
| 1 | మీకందరికీ | - | చల్లగా జీవించండి |
| 2 | నిండు నూరేళ్ళు | - | విజయనగర సామ్రాజ్యాధినేత |
| 3 | అడవి బాపిరాజు | - | శుభోదయం |
| 4 | శ్రీకృష్ణదేవరాయలు | - | జయంతి |

### V. ప్రశ్నలు

1. మాతృభాష అనగానేమి?

2. సి.పి.బ్రౌన్ గురించి వివరించండి?



www.Trb Tnpsc.com

3. తెలుగు భాష విశిష్టతను గురించి రాయండి?

4. అజంత భాష అని తెలుగు భాషకు పేరెలా వచ్చింది?

### VI. విద్యార్థులకు సూచనలు

1. మాతృభాషను ప్రేమించండి. ఇతర భాషలను అభిమానించండి.

2. మాతృభాష గురించి మరికొన్ని వివరాలు సేకరించండి.

### VII. ఉపాధ్యాయులకు సూచన

1. తెలుగు భాషకు పరిపుష్టిని కలిగించిన కవుల చిత్రపటాలను విద్యార్థులచేత సేకరింపజేసి అల్బమ్ తయారుచేయండి.

## ప్రణాళికా పని

➤ మాతృభాషకు సంబంధించిన చక్కనైన పద్యాలను సేకరించి ఒక ఆల్బమ్‌ను తయారుచేయండి.

**సూక్తి:**
మనం సంతోషంగా ఉండడానికి అత్యంత సులువైన మార్గం ఇతరులను సంతోషపరచడమే.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

ఉపవాచకం

# విభాగం 1

# 1.3 అల్లూరి సీతారామరాజు

**అభ్యసన లక్ష్యాలు:-**

- స్వాతంత్ర్యపోరాటంలో అల్లూరి సీతారామరాజు యొక్క దేశభక్తిని గూర్చి తెలుసుకోవడం.
- బ్రిటీష్ పాలనలో భారతీయుల ఆవేదనను తెలుసుకోవడం.

## పరిచయం

సంస్కృతీ, సంప్రదాయాలకు పుట్టినిల్లయిన మన భారతదేశం. సిరిసంపదలతో తులతూగుతుండేది. అపారమైన మన దేశ సంపదను చూసి అన్ని దేశాల వారు అసూయచెందారు. దోచుకోవడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేశారు. మన దేశ సంపదను గూర్చి విన్న బ్రిటీష్ వారు వ్యాపారం కోసమని మన దేశానికి వచ్చారు. మెల్లమెల్లగా భారతీయరాజుల మధ్య అంతఃకలహాలను సృష్టించి, ఒక్కొక్క రాజ్యంగా మొత్తం భారతదేశాన్ని ఆక్రమించుకున్నారు. మనదేశ సంపదంతా దోచుకున్నారు. భారతీయులను బానిసలుగా చేశారు. ఎదురుతిరిగిన వారిని చిత్రహింసలు పెట్టారు. రోజురోజుకు బ్రిటీషు వారి ఆగడాలు ఎక్కువ అయ్యాయి. తన కంటి ముందు తన మనుషులు చిత్రహింసలు పడుతుంటే చూడలేకపోయాడు. భరతమాత బానిస సంకెళ్ళు తెంచడానికి ఆవేశంతో పూనుకున్నాడొక వీరుడు. పట్టుమని పాతికేళ్ళు నిండని యువకుడు 'రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. మన దేశ చరిత్రలో కనివిని ఎరుగని ధర్మయుద్ధం చేసి చరితార్థుడయ్యాడు. తరతరాలుగా నెత్తురు మండే యువతకు ఆదర్శవీరుడిలా నిలిచాడు. పౌరుషానికి మారుపేరుగా ..... స్వేచ్ఛకు, స్వాతంత్ర్యేచ్ఛకు సంకేతంగా .... రూపుగట్టిన ధర్మమూర్తి, భరతమాత ముద్దుబిడ్డ, అతడే మన తెలుగుతేజం 'అల్లూరి సీతారామరాజు".





www.Trb Tnpsc.com

## బాల్యం:

అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4న పశ్చిమ గోదావరి జిల్లా పాండ్రంగి (పద్మనాభం) అనే గ్రామంలో వెంకటరామరాజు, సూర్యనారాయణమ్మలకు జన్మించాడు. సీతారామరాజు అసలు పేరు "శ్రీరామరాజు". కాలక్రమంలో అల్లూరి సీతారామరాజుగా స్థిరపడింది. సీతారామరాజును చిన్నప్పుడు ముద్దుగా 'చిట్టిబాబు' అని పిలిచేవారు.

## విద్యాభ్యాసం:

1908లో సీతారామరాజు తండ్రి కలరా వ్యాధిసోకి మరణించాడు. పేదరికం వలన వీరి కుటుంబం అష్టకష్టాలు పడింది. స్థిరంగా ఒకచోట ఉండలేక వివిధ ప్రదేశాలకు వెళ్ళవలసి వచ్చింది. భీమవరంలో ఒకటవ ఫారం, రామచంద్రాపురంలో రెండవఫారం తరువాత కాకినాడ పిఠాపురం రాజా పాఠశాలలో మూడవ ఫారం చదివాడు. నాల్గవ ఫారం విశాఖపట్నంలో చేరి మధ్యలోనే చదువు ఆపేశాడు.

సీతారామరాజు చిన్నతనంలోనే చుట్టుపక్కల గల కొండలు, అడవులలో తిరుగుతూ గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవాడు. అప్పుడే వత్సవాయి నీలాద్రిరాజు దగ్గర జ్యోతిష్యం, వాస్తుశాస్త్రం, హఠయోగం నేర్చుకున్నాడు. చిన్నతనం నుంచే దైవభక్తి, దానగుణం, నాయకత్వ లక్షణాలు సీతారామరాజులో అధికంగా ఉండేవి.

## ఉత్తరదేశ పర్యటన:

17 సంవత్సరాల వయసులో ఉత్తరభారతదేశ యాత్రకు బయలుదేరాడు. హరిద్వారం నుంచి రుషికేశ్, బదరీనాథ్, కేదారనాథ్, గంగోత్రి, యమునోత్రి, బ్రహ్మకపాలం కీకారణ్యాల గుండా దాసుపోను 400 మైళ్ళు నడిచాడు. కాశీలో ఒక సంవత్సరం ఉండి సంస్కృతం, శాస్త్రాలు నేర్చుకున్నాడు. నాసికాత్ర్యంబకం, బొంబాయి, బరోడా, ఉజ్జయిని, కాశ్మీర్ దేశాలు తిరిగి హిమాలయాల్లో కొంత కాలం తపస్సు చేశాడు. దేశాటనలో ఎందరో తాంత్రికులను, సాధువులను, సామాన్య ఆటవికులను కలసి అపారలోకజ్ఞానం సంపాదించాడు.

ధనుర్విద్య, గుర్రపు స్వారి, తుపాకి లాంటి ఆధునికాయుధాలను గురితప్పకుండా కాల్చడం, కత్తిసాము వగైరా క్షాత్ర విద్యలను నేర్చాడు. అశ్వశాస్త్రం, గజశాస్త్రం వగైరా విద్యలను నేర్చాడు. అశ్వశాస్త్రం, మంత్రతంత్రాలు అభ్యాసం చేశాడు. కాళికోపాసన, నిరంతర యోగాభ్యాసాలతో అద్భుత శక్తులు ఎన్నో సాధించాడంటారు. నూనూగు మీసాల నూత్న యవ్వనం నాటికే ఇన్నేసి విద్యలను అవలీలగా సాధించినా ఆయన మనసు మాత్రం మాతృదేశ దాస్యవిముక్తి మీదనే లగ్నమై ఉండేది.

## స్వాతంత్ర్య పోరాటం:

దేశసంచారం చేసిన కాలంలో అతడు ఎందరో విప్లవకారులను కలసి పోరాట వ్యూహాలను చర్చించాడు. తన 19వ ఏట గయ కాంగ్రెసులో అతడు పాల్గొన్నాడు. గాంధీ అంటే రాజుకు ఎంతో గౌరవం. ఆయన నిర్దేశించిన మద్యపాన నిషేధం పై తన పరిధిలో గట్టి కృషిచేశాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

ఆ రోజులలో గూడెంలో తాసిల్దారుగా ఉన్న బాస్టియను క్రౌర్యానికి, అవినీతికి అతడి అండతో చెలరేగే స్థానిక అధికారుల ఆగడాలకు, చిత్రహింసలకు గురై, వెట్టిచాకిరి చెయ్యలేక అడ్డమైన పన్నులు కట్టలేక నానాక్షోభ పడుతున్న బాధితులు రామరాజు దగ్గర వారి గోడును వెళ్ళబోసుకొనేవారు. రామరాజు వారికి దేశభక్తి నూరిపోసి, అన్యాయాలను ఎదిరించి పోరాడాలని ప్రబోధించేవాడు. ఈ విషయం తెలుసుకున్న బ్రిటీష్ అధికారులు అతను అక్కడ ఉంటే తిరుగుబాటు తప్పదని భావించి పోలవరం డిప్యూటి కలెక్టర్ ఫజులుల్లాఖాన్ అధ్యక్షతగల సమీపాన గల పైడిపుట్ట గ్రామంలో 50 ఎకరాల సర్కారీ భూమిని రాజుకు మంజూరు చేయించి ... తల్లి, తమ్ముడితో కాపురం ఉండటానికి పూరిపాక వేయించి, పాడికోసం రెండు ఆవులు, వ్యవసాయానికి రెండు జతల ఎడ్లు కూడా ఇప్పించి మకాం మార్పించారు. బ్రిటీష్ వారిచ్చే కానుకలు కోసం తన దేశభక్తిని తాకట్టుపెట్టే వ్యక్తికాదు రామరాజు, ఎలాగయినా ఇక్కడి నుంచి తప్పించుకొని వెళ్ళి బ్రిటీషువారిపై యుద్ధం చేయాలని భావించి, తీర్థయాత్రలకు వెళ్ళాలని అనుమతి సంపాదించాడు.

## ఉద్యమ సన్నాహాలు:

నేపాలు యాత్రకని 1922 జూన్‌లో బయలుదేరి, పోలీసుల కన్నుకప్పి మన్యంలో ఉండే విప్లవ సన్నాహాల్లో పడ్డాడు. నిరుపేదలు, నిరక్షరాస్యులు అయిన ఆదివాసులను కూడగట్టి, మట్టిమనుషులను మరఫిరంగులుగా తీర్చిదిద్ది మహోద్యమాన్ని నిర్మించి ఉజ్వల పోరాటానికి నాంది పలికాడు.

తన ఉద్యమానికి కావలసిన సైనికులను మన్యంలో తయారుచేసుకున్నాడు. గాం మల్లుదొర, గాం గంటం దొర, సీతారామరాజుకు కుడి, ఎడమ భుజాలుగా నిలవగా .... ఎండుపడాలు, అగ్గిరాజు, గోకిరి ఎర్రేసు, సంకోజి ముక్కుడు, బొంకుల మోదిగాడు వంటి సాహసవీరులు మూడొందల మందితో విప్లవసైన్యం సృష్టించుకున్నాడు.

తన సైన్యానికి కావల్సిన తర్ఫీదును తానే ఇచ్చేవాడు. అల్లూరి సేనకు కట్టుబాట్లు గట్టిగా ఉండేవి. అవసరమైతే తెల్లవాళ్ళను చంపవచ్చు, హింసించవచ్చు కాని భారతీయ ఉద్యోగుల జోలికి మాత్రం పోకూడదు. ప్రజలను బాధింపకూడదు అని నిశ్చయించుకొని 1922 ఆగష్టు 19న చింతపల్లి పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించి తుపాకులు, కత్తులు, తుపాకి గుండ్లను తమ వశంచేసుకున్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని భావించి బ్రిటీష్ వారి పోలీస్‌స్టేషన్‌లపై దాడిచేశాడు. కృష్ణదేవిపేట, రాజవొమ్మంగి ఇలా వరుసగా మూడురోజుల్లో మూడు పోలీస్‌స్టేషన్లపై దాడి చేశాడు. ఈ విషయం ఆంధ్రదేశమంతా వ్యాపించి దేశభక్తులను ఉద్రూతలూగించాయి. సీతారామరాజుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బ్రిటీష్‌వారికి మాత్రం కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఎలాగయినా ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నం చేశారు. కాని బ్రిటీష్‌వారికి పరాభవం తప్పలేదు.

ఎన్నో యుద్ధాలు చేశాం, ఎన్నో తిరుగుబాట్లను ఎదుర్కొన్నాం, కాని ఇలాంటి యుద్ధం, ఇలాంటి తిరుగుబాటు ఎన్నడూ చూడలేదు. కనీవిని ఎరగలేదు అని తెల్లదొరలు తెల్లబోయారు.

మన్యం సీమలో రామరాజు వీరవిహారం చేస్తున్న తీరు దేశవాసులు కథలు,కథలుగా చెప్పుకొని ఆనందించేవారు. ప్రజల్లో గొప్ప మార్పు వచ్చింది. కుల, మత భేదాలు లేకుండా బ్రిటీష్ ప్రభుత్వంపై గల



www.Trb Tnpsc.com


ద్వేషంతో ప్రజలంతా ఒకే సైనిక జాతిగా రామరాజు మార్గంలో నడిచారు. సహాయసహకారాలు అందించారు. సుమారు మూడువందల గ్రామాల్లో ఉద్యమం చెలరేగింది.

రామరాజును ఎలాగయినా పట్టుకోవాలని బ్రిటీష్‌వారు కోయవారిని నానారకాలుగా చిత్రహింసలు పెట్టారు. పట్టిస్తే 1500 రూపాయలు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు, అయినా ప్రజలు తమ ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధపడ్డారు, కాని రాజు జాడ చెప్పలేదు.

ఒకసారి సీతారామరాజు అన్నవరం వచ్చారు. ఆ వార్త ఆ గ్రామమే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాలకు పాకింది. 'బ్రిటీష్‌వారిని ధైర్యంగా ఎదిరించిన మగధీరున్ని చూడడానికి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ప్రజలు అడుగడుగునా సాష్టాంగ నమస్కారాలు చేసి పాదాలు కళ్ళకద్దుకున్నారు, అవకాశం చిక్కనివారు దూరం నుంచే దండాలు పెట్టారు. సత్రపు ద్వారం రాగానే అక్కడున్న ప్రజలు రాజుపై పూలవాన కురిపించారు, తమ బాధలు తొలగించే దేవుడొచ్చాడని ప్రజలంతా ఆనందభాష్పాలతో రాజును దర్శించుకున్నారు.

గంభీరమైన కంఠంతో భరతమాత బానిస సంకెళ్ళు తెంచడానికి, తన ప్రాణాన్నైనా ఇవ్వడానికి సిద్ధమే అనగానే .. జయహో.... సీతారామరాజు ... జయహో ... అనే నినాదాలు ఆకాశాన్ని తాకాయి. త్వరలోనే స్వాతంత్ర్యం పొందుతామనే నమ్మకం ప్రజలకు కలిగింది. అందుకే బ్రిటీష్‌వారు ఎన్ని చిత్రహింసలు పెట్టినా అల్లూరి జాడ మాత్రం ప్రజలు చెప్పలేదు.

దాదాపు రెండు సంవత్సరాలపాటు భారత స్వాతంత్ర్య పోరాటంలో కనీవినీ ఎరుగని రీతిలో పోరాటం నడిపి బ్రిటీష్‌వారిని ముప్పుతిప్పలుపెట్టి, ముచ్చెమటలు పట్టించాడు. సీతారామరాజు యుద్ధనైపుణ్యం ముందు ఇక





kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

మావల్ల కాదని చేతులెత్తేశారు అధికారులు. ఉద్యమాలను కర్కశంగా అణచడంలో సిద్ధహస్తుడైన, చండశాసనుడు అని పేరుపొందిన "రూథర్‌ఫర్డ్"ని ఏజెన్సీకి ప్రత్యేక అధికారిగా నియమించారు. రూథర్‌ఫర్డ్‌తో పాటు అస్సాం నుంచి 'గుడాల్' అనే అధికారిని కూడా రంగంలోకి దింపారు.

సీతారామరాజు అనుచరులను పట్టుకున్నారు. కొంతమందిని కాల్చిచంపారు. అమాయక గిరిజనులను చిత్రహింసలు పెట్టారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా స్త్రీలపై విచ్చలవిడిగా దురాగతాలకు పాల్పడ్డారు. గ్రామాలకు గ్రామాలను కాల్చి బూడిదచేశారు. ఆహార పదార్థాలు అందకుండా చేశారు. సీతారామరాజుని పట్టిస్తే బహుమతులిస్తామని ఎరచూపారు. కానీ ఎవ్వరూ సీతారామరాజు జాడచెప్పలేదు. రాజును పట్టుకోవడం బ్రిటీష్‌వారికి సాధ్యంకాలేదు.

### అస్తమించిన భానుడు:

1924 సంవత్సరం మేనెల 7వ తేది భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చాలా ముఖ్యమైన రోజు. గొప్ప లక్ష్యంతో ప్రారంభించిన ఉద్యమం సగంలోనే ఆగిపోయింది. ప్రజలకోసం రామరాజు తనను తానే అర్పించుకోవలసి వచ్చింది. తన కోసం అమాయకులైన గిరిజనులు చంపబడడం తనకు నచ్చలేదు. అందుకే తానే బ్రిటీష్ వారికి దొరికిపోవాలనుకున్నాడు. తాను ఉన్న స్థలాన్ని బ్రిటీష్‌వారికి తెలియజేశాడు. సంప్రదింపులు అని చెప్పి రాజుని బంధించారు.

ఉద్యమాన్ని ఆపేస్తే ప్రభుత్వంలో మంచి ఉద్యోగం ఇస్తామన్నారు. మా దేశాన్ని వదలివెళ్ళండి, బతుకు తెరువుకు మాదేశం వచ్చి మాకు ఉద్యోగం ఇస్తారా! అని నిర్భయంగా బ్రిటీష్ పాలనను ఎదిరించాడు. గుడాల్ కోపంతో మండే సూర్యుడులాంటి మహావీరుణ్ణి తుపాకీతో కాల్చాడు.

వందేమాతరం .....

వందేమాతరం .....

వందేమాతరం .....

**భారతమాతకు .......జై అంటూ** ఆ మహావీరుడు నేలకొరిగాడు. ప్రచండ వేగంతో ఆంగ్లేయులకు చుక్కలు చూపించిన మండే సూర్యుడు అస్తమించాడు. భరతమాత సంకెళ్ళు తెంచడానికి ఒక గొప్ప ఉద్యమాన్ని నడిపిన అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. అల్లూరి సీతారామరాజు విద్యాభ్యాసాన్ని వివరించండి?
2. అల్లూరి సీతారామరాజు ఉత్తరదేశయాత్రను వివరించండి?
3. సీతారామరాజు స్వాతంత్ర్య పోరాటాన్ని రాయండి?
4. ఉద్యమంలో సీతారామరాజు అనుచరులు ఎవరు?



www.Trb Tnpsc.com

విభాగం 1

వ్యాకరణం

# 1.4 వర్గపటం

| వర్గపటం | | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|---|
| 'క' వర్గం | → | క | ఖ | గ | ఘ | ఙ |
| 'చ' వర్గం | → | చ | ఛ | జ | ఝ | ఞ |
| 'ట' వర్గం | → | ట | ఠ | డ | ఢ | ణ |
| 'త' వర్గం | → | త | థ | ద | ధ | న |
| 'ప' వర్గం | → | ప | ఫ | బ | భ | మ |
| | | ↓ | ↓ | ↓ | ↓ | ↓ |
| | | పరుషాలు | వర్గయుక్కులు | సరళాలు | వర్గయుక్కులు | అనునాసికాలు |

**పరుషాలు :-** పరుషాలు అంటే కఠినంగ పలుకబడు అక్షరాలు పై ఐదు వర్గాలలోని మొదటి అక్షరాలను 'పరుషాలు' అంటారు.

ఉదా॥ క, చ, ట, త, ప

**సరళాలు:-** సరళాలు అంటే సులభంగా పలుకబడు అక్షరాలు. మూడవ వర్గంలోని అక్షరాలను 'సరళాలు' అంటారు.

ఉదా॥ గ, జ, డ, ద, బ



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

**అనునాసికాలు:–** నాసికం అంటే ముక్కు. ముక్కు సహాయంతో పలుకబడే అక్షరాలు. ఐదవ వర్గంలోని అక్షరాలను "అనునాసికాలు" అంటారు.

ఉదా॥ ఙ, ఞ, ణ, న, మ

**వర్గయుక్కులు:** నొక్కి పలుకబడే అక్షరాలను వర్గయుక్కులు అంటారు. రెండు, నాలుగు వర్ణాలలో ఉన్నవాటిని "వర్గయుక్కులు" అంటారు.

ఉదా॥ ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ.

**సూక్తి:**

వృక్షాలు పరోపకారులు,
ఆవులు పరోపకారులు,
నదులు పరోపకారులు,
మనమూ పరోపకారం చేయాలి.



www.Trb Tnpsc.com

విభాగం 2

పద్యభాగం

# 2.1 నెమలికన్ను

– చింతా దీక్షితులు

**అధ్యయన లక్ష్యాలు**

- చింతా దీక్షితుల పద్యాలలో మాధుర్యాన్ని తెలుసుకోవడం.
- కృష్ణునికి, నెమలికన్ను అంటే ఎంత ఇష్టమో తెలుసుకోవడం.

**కవి పరిచయం:**

కవి : చింతా దీక్షితులు

కాలం : 1891 – 1960

రచనలు : ఏకాదశి (కథలు), శబరి (నాటకం), హాస్య కథలు వటీరావు కథలు, లక్కపిడతలు మొదలగునవి.

బిరుదు : కథా చక్రవర్తి

**పాఠ్యభాగ నేపథ్యం**

శ్రీకృష్ణుని బాల్యక్రీడలకు వేదిక బృందావనం. శ్రీకృష్ణుని స్పర్శను పొందినవన్నీ పావనమైనవి. మరి కృష్ణుని శిరసున ఉన్న నెమలికన్ను ఎంత అదృష్టవంతురాలు. నెమలికన్నును గూర్చి తెలుసుకోవడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

1. ధగ ధగ మెరిసే కాంతిని చల్లే
కళ్ళు నెమలి కెవరిచ్చారో
పురి విప్పుతు అది నాట్యమాడగా
తాండవ కృష్ణుడు జ్ఞప్తికి రాదా!

2. మేఘాలందం నీలాలందం
కాంతల కాటుక కన్నుల అందం
అందాలన్నీ జీవందాలిచి
నీలో నాట్యం చేసేనే !





kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

3. జ్ఞాపకముంటే చెప్పరాదటే
కృష్ణుని బాల్య క్రీడలు మాతో
కృష్ణుని వేణికి నీవా అందం
నీకే అందం ఆ వేణా?

4. చెప్పరాదటే, చిన్ని కృష్ణునీ
కూకటి ముడితో తాండవ మాడిన
నాటి వైభవము నీదే అయితే
కృష్ణ గాథలను కర్ణామృతముగ

5. ఆనాడా మురళాలించితివట
గోపాలోన్నత శిరమున నిలిచి
మురళీ మోహన దివ్య గీతముల
ప్రతిబింబములా నీలో తళుకులు!

6. నిన్ను బాలకులు నిత్యము కోరుతు
నీతో ఆటలు ఆడే వేళల
వారు కృష్ణులను భావము పుట్టును.
నిజమంటావా కాదా చెప్పవె!



**భావాలు:**

1. ధగ ధగ మెరిసే కాంతులు చిమ్ము కళ్ళు నెమలికెవరిచ్చారో? ఆ నెమలి నాట్యమాడుతుంటే తాండవకృష్ణుడు జ్ఞప్తికి రాడా?
2. మేఘాల అందం, తలనీలాల అందం, అందమైన స్త్రీల కాటుక కన్నుల అందం అన్నీ జీవం దాల్చి నీలో నాట్యం చేస్తున్నాయి.
3. నీకు జ్ఞాపకముంటే కృష్ణుని బాల్య క్రీడలు మాతో చెప్పరాదా? కృష్ణుని సిగకు నీవు అందమా? లేక నీకు కృష్ణుని సిగ అందమా?
4. చిన్ని కృష్ణుని కూకటిముడితో నాట్యమాడిన నాటి వైభవం నీదైతే ఆ కృష్ణ గాథలను చెవులకింపుగా చెప్పరాదా?
5. ఆనాడు ఆ మురళీ నాదాన్ని గోపాలుని శిరసున నిలిచి విన్నావట. ఆ మురళీ మోహన దివ్య గీతాల ప్రతిబింబాలే నీలోని తళుకులా?
6. బాలురు నిత్యం నిన్నే కోరుతూ, నీతో ఆటలు ఆడే సమయంలో వారికి వారే కృష్ణులనే భావం కలుగుతుంది. అది నిజమా? కాదా?

**ఆలోచించండి - చెప్పండి?**

1. శ్రీకృష్ణుని గురువు ఎవరు?
2. శ్రీకృష్ణుడు ఏ పర్వతాన్ని తన చిటికిన వేలితో ఎత్తాడు?



www.Trb Tnpsc.com

## అభ్యాస వేదిక

**I. అర్థాలు**

1. వేణి = జుట్టు
2. తాండవమాడిన = నాట్యమాడిన
3. కర్ణామృతం = చెవులకు అమృతం వంటిది
4. కూకటి ముడి = జుత్తు ముడి
5. ఆలించితివి = వింటివి
6. కాంతలు = స్త్రీలు
7. మురళి = పిల్లనగ్రోవి
8. శిరం = తల
9. క్రీడలు = ఆటలు

**II. వ్యతిరేక పదాలు**

1. అమృతం × విషం
2. నిత్యం × అనిత్యం
3. జీవం × నిర్జీవం
4. ఉన్నతం × నిమ్నం

**III. ప్రకృతి – వికృతి**

1. కృష్ణుడు – కన్నయ్య
2. నాట్యం – నట్టెం
3. వేణి – వేనలి

**IV. సొంత వాక్యాలలో రాయండి**

1. తాండవ మాడు –
2. ప్రతిబింబం –
3. కర్ణామృతం –
4. ఆలించు –



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

### V. విడదీసి రాయండి

1. కర్ణామృతం – కర్ణ + అమృతం
2. అందాలన్నీ –
3. గోపాలోన్నత –
4. మేఘాలందం –
5. నిజమంటావా –

### VI. ప్రశ్నలు

1. నెమలిని చూస్తే తాండవ కృష్ణుడు ఎందుకు జ్ఞాపకం వస్తాడు?
2. నెమలిలో ఎలాంటి అందాలు జీవం దాల్చాయి?
3. కృష్ణుని బాల్య క్రీడలు, గాథలు నెమలిని ఎందుకడిగాడు కవి?
4. నెమలికన్ను లోని తళుకులకు కారణమేమిటి?
5. బాలకులకు కృష్ణులనే భావం ఎందుకు పుడుతుంది?

### VI. విద్యార్థులకు సూచనలు

1. శ్రీకృష్ణుని బాల్యక్రీడలను పోతన భాగవతం ద్వారా తెలుసుకోండి.

### VII. ఉపాధ్యాయులకు సూచన

1. బాల్యంలో శ్రీకృష్ణుడు చేసిన సాహసకార్యాలను విద్యార్థులకు వివరించండి.

### ప్రణాళికా పని

1. శ్రీకృష్ణుడు బాల్యంలో చేసిన అల్లరి పనులను కథగా రాయండి.
2. నెమలి ఈకలతో మీరు ఎలా ఆడుకున్నారో మీ జ్ఞాపకాలను రాయండి.

సూక్తి:
అన్ని కళల్లోకి గొప్ప కళ అందమైన నడవడిక
– ఎమర్సన్



www.Trb Tnpsc.com

గద్యభాగం

విభాగం 2


## 2.2 వాతావరణ కాలుష్యం

రచయితల బృందం

**అభ్యసన లక్ష్యాలు**

- వాతావరణ కాలుష్యానికి గల కారణాలను తెలుసుకోవడం.
- భూతాపాన్ని ఎలా తగ్గించాలో తెలుసుకోవడం.

"వాతం" అంటే గాలి అని అర్థం. "ఆవరణం" అంటే మన చుట్టు ఉన్న ప్రదేశం. "కాలుష్యం" అంటే కలుషితమవడం. కాబట్టి గాలితో నిండి ఉన్న పరిసర ప్రదేశాలు కలుషితమవడాన్ని వాతావరణ కాలుష్యమని అంటారు. వాతావరణం అనేక కారణాల చేత కలుషితమవుతుంది.



మానవ సుఖప్రద జీవనానికి నేల, నిప్పు, నీరు, గాలి అనేవి ముఖ్యమైనవి. వీటిలో ఏది కాలుష్యానికి గురయినప్పటికీ జీవరాసి మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. వాతావరణంలో సమతుల్యత అత్యంత ప్రధానమైన విషయం. చెట్లకూ చేమలకు మానవ జీవనానికి అవినాభావ సంబంధం కలదని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

పగటిపూట మనం విడిచి పెట్టే బొగ్గుపులుసు వాయువును చెట్లు గ్రహించి, ప్రాణవాయువును మనకందిస్తాయి. రాత్రి పూట మాత్రం ప్రాణవాయువును తీసుకుంటాయి. అంటే వాతావరణ సమతుల్యతకు చెట్లు ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి.

వాతావరణ కాలుష్య సమస్య ఈనాటిది కాదు. మానవ ఆవిర్భావ కాలం నుండే ప్రారంభమైందని చెప్పవచ్చు. అయితే రోజురోజుకీ సమస్య పెరిగి పెనుభూతంగా రూపొందింది. కాలుష్యాన్ని నివారించి వాతావరణంలో సమతుల్యతను పాటించడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయి. సమిష్టిగా అందరూ ఈ ప్రమాదాన్ని గుర్తించినపుడు సమస్యను సులభంగా పరిష్కరించవచ్చు.

### కాలుష్య కారణాలు

నానాటికీ పెరిగిపోతున్న పారిశ్రామికీకరణ, ప్రజలలోని నిరక్షరాస్యత, అవగాహనా శక్తి లోపించడం, పెరిగిపోతున్న వాహనాలు, మొక్కల పరిరక్షణకు ఉపయోగించే ఎరువులు, పురుగుల మందులు, జనాభా పెరుగుదల, దీంతోపాటు రోజురోజుకూ తగ్గిపోతున్న వృక్ష సంపద మొదలైనవి మానవ వినాశనానికి కారణభూతాలు అవుతున్నాయి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితుల కారణంగా ప్రజలు పల్లెటూళ్ళ నుండి నగరాలకు వలస వెళ్తున్నారు. నగరాల విస్తీర్ణం విపరీతంగా పెరిగిపోతున్నది. ఇంతమంది పట్టణాలకు వలసలు వెళ్లడం వల్ల పట్టణాలలోని వాతావరణ సమతుల్యత రానురాను తగ్గిపోతున్నది. ఈ కారణంగానే పట్టణ జీవితం ప్రశ్నార్థకంగా మారుతున్నది.

### వాతావరణ కాలుష్యం - రకాలు

1. వాయు కాలుష్యం
2. జల కాలుష్యం
3. ఆహార కాలుష్యం
4. ధ్వని కాలుష్యం
5. కాంతి కాలుష్యం

**ఆలోచించండి - చెప్పండి?**

1. చెట్లు ఏ వాయువును గ్రహించి ఏ వాయువును మనకందిస్తున్నాయి?
2. సిమెంట్ పరిశ్రమలున్నచోట ప్రజలకు ఎటువంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది?

### 1. వాయు కాలుష్యం

భూతలం మీద జీవరాశులు ఉత్పన్నమయినప్పటి నుండి ప్రాణవాయువు అవసరం పెరిగిపోతున్నది. ఇందుకు ప్రధాన కారణం జీవరాశుల సంఖ్య అధికం కావడమే. ఈ జీవరాశుల కావలసిన ప్రాణవాయువును వృక్ష సంపద అందజేస్తుంది. (కాని భిన్న కారణాల మూలంగా వాయు కాలుష్యం నానాటికి పెరుగుతున్నదే తప్ప తగ్గుముఖం పట్టడం లేదు) కానీ నివాస ప్రాంతాల్లో ఉండే చెట్లను నరికివేయడం, పట్టణ విస్తీర్ణం పెరగడం, అడవులను ఆక్రమించుకొనడం, చెట్లను నరికి వేయడం వల్ల సమతుల్యత కోల్పోవడం జరుగుతున్నది. ఉన్న చెట్లకు కూడ వాయువును పరిశుభ్రం చేసే శక్తి తగ్గిపోతున్నది.

వ్యర్థ పదార్థాలను దహనం చేసేటప్పుడు కొన్ని కలుషిత వాయువులు వాతావరణంలో ప్రవేశిస్తాయి. రైళ్ళు, కార్లు, ట్రక్కులు, విమానాలు వంటివి ఇంధనాలను అంతర్ధహనం చెందించడం వల్ల హైడ్రోకార్బన్స్, కార్బన్ మోనాక్సైడ్, సీసం, నైట్రోజన్ ఆక్సైడ్‌లు గాలిలో చేరుతాయి.

ఫ్యాక్టరీ పొగ గొట్టాల నుండి వెలువడే వ్యర్థ వాయువులు పొగ రూపంలో కలిసినపుడు ఆ పొగలోని మసి కణాలు సూక్ష్మరూపంలో ఉండి, పొగమంచును ఏర్పరచే చర్యకు దోహదం చేస్తాయి. బరువుగా ఉండే ఈ పొగమంచు భూమిని అంటి పెట్టుకుని ఉండటంవల్ల గాలిలో ఏర్పడిన కాలుష్యాలు వాతావరణ ఉపరి భాగానికి వ్యాపనం చెందలేవు. అందువల్ల తప్పనిసరిగా ఆ గాలినే పీల్చవలసి వస్తోంది.

ఈ కాలుష్య కాలుష్యంతో కూడిన పీల్చడం ద్వారా అనేక దుష్ఫలితాలు కలుగుతున్నాయి. కలుషితమైన గాలిని పీల్చడం ద్వారా గొంతు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు ప్రబలుతున్నాయి.

సిమెంట్ పరిశ్రమలున్నచోట డస్ట్ ఫిల్టర్స్ లేకపోతే సిమెంట్ దుమ్ము ఫ్యాక్టరీ పొగ గొట్టం ద్వారా గాలిలో కలుస్తుంది. ఇది పీల్చిన వాళ్ళకి ఉబ్బసం, టి.బి (క్షయ), గొంతు నొప్పి, దగ్గు, ఇసనోఫీలియా మొదలైన రోగాలు వస్తాయి. పరిసర ప్రాంతాలలోని చెట్లు ఈ ధూళి వల్ల ఉత్పాదక శక్తిని కోల్పోతాయి.



www.Trb Tnpsc.com



భూమికి 6 - 10 మైళ్ళ ఎత్తున (17 కిలోమీటర్లు) ఓజోన్ పొర ఉంటుంది. ఇది సూర్యుని నుండి వెలువడే ప్రమాదకరమైన అతినీలలోహిత కిరణాలు భూమి పై పడకుండా అడ్డుకుంటుంది. ప్రస్తుతం భూతాపం పెరగడం వలన ఓజోన్ పొర క్షీణిస్తున్నది. అతినీలలోహిత కిరణాలు భూమిపై ప్రసరించడం వలన పంటల దిగుబడి తగ్గడం, ప్రజలు చర్మ క్యాన్సర్‌కు గురికావడం వంటి దుష్ఫలితాలకు దారి తీస్తుందని పరిశోధనలో తేలింది. కనుక వాతావరణంలోని ఓజోన్ పొరను రక్షించుకోవాల్సిన ఉమ్మడి కర్తవ్యం ప్రపంచ దేశాలన్నింటి పైనా ఉన్నది.

### 2. జల కాలుష్యం

భారతదేశంలోని నదీ జలాలన్నీ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలతో నిండి ప్రాణాంతకాలుగా పనిచేస్తున్నాయి. కొన్ని కరిగిన ఘనపదార్థాల వల్ల తాగే నీళ్ళు కొన్ని ప్రాంతాలలో ఫ్లోరిసిస్ అనే వ్యాధిని కలుగజేస్తున్నాయి.

పట్టణాలలో జనాభా సమస్య విపరీతమై పోవడం వల్ల రోజంతా నీరు సరఫరా చేయడానికి వీలు లేక రోజులో కొన్ని గంటలు మాత్రమే నీటిని అందించే పథకం వల్ల కొంతకాలం గొట్టాలలో పీడనం తగ్గి, అవి అతుకులున్న చోట మురుగు కాల్వల పక్కగా మంచి నీటి గొట్టాలున్నపుడు కొంత చెత్తా చెదారాన్ని గ్రహించి తాగే నీటిని కలుషితం చేసి కలరా, కామెర్లు వంటి జబ్బులను కలుగజేస్తున్నాయి. నీటి పరిశుభ్రతా పథకాలు సరిగా అమలు కానప్పుడు కూడా తాగే నీరు కలుషితమైపోయి రోగకారకమవుతుంది.

గ్రామాలలో తాగే నీటికి చెరువులను ఉపయోగించాల్సిన సందర్భంలో అందులోనే పశువులను కడగడం, బట్టలు ఉతకడం వల్ల చర్మ వ్యాధులు సంక్రమిస్తాయి. అంతేకాక చెట్లకు, మొక్కలకు వాడే పురుగు మందుల అవశేషాలు, చెట్లకు బలానిచ్చే ఎరువుల కలుషిత పదార్థాల వలన చెరువులు, కుంటలు? కాలుష్యానికి గురి అవుతున్నాయి. సరైన మురుగు కాల్వల పథకాలు లేకపోవడం వల్ల దోమల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నది.

### 3. ఆహార కాలుష్యం

మానవుడి అజాగ్రత్త వల్ల ఆహార పదార్థాల తయారీలో, నిల్వచేయడంలో కొంత కల్తీకి అవకాశం ఉంది. పంటలకు హాని చేసే క్రిములను నాశనం చేయడానికి వాడే క్రిమిసంహారక ద్రవ్యాలు ఆహారంతో కలిసి ఉండవలసిన దానికంటే ఎక్కువ పాళ్ళలో ఉన్నప్పుడు హాని కలుగజేస్తాయి. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థ పదార్థాలు స్థానికంగా ఉన్న పంట పొలాలను, లెడ్, జింక్ వంటి లోహాలతో కలుషితం చేస్తాయి. చిట్టెలుకలు, బల్లులు, బొద్దింకలు మొదలైన జీవులు, వాటి విసర్జనాల వల్ల ఆహారం కలుషితం కావడంతో అనారోగ్యం కలుగుతుంది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

### 4. ధ్వని కాలుష్యం



సాంకేతిక పరిశ్రమలు, యంత్ర పరికరాలు తయారు చేసే కర్మాగారాలు, హెచ్చు స్థాయిలో శబ్దాన్ని కలుగజేసి, అక్కడ పనిచేసే కార్మికులకు శబ్దకాలుష్యాన్ని, తద్వారా చెవుడు, అనారోగ్యాన్ని కలుగజేస్తున్నాయి. ధ్వని నిరోధకాలను వాడడం, ఇయర్ మఫ్లర్స్ ని ఉపయోగించడం, యంత్రాలను సరియైన స్థితిలో ఉంచుకొనడం ద్వారా ధ్వని కాలుష్యాన్ని కొంతవరకు నివారించవచ్చు.

### 5. కాంతి కాలుష్యం

కాంతి కాలుష్యం మహానగరాలలోని పరిశీలనా కేంద్రాలపై ప్రభావం చూపడం వల్ల అవి తమ నైపుణ్యాన్ని కోల్పోతూ ఉన్నాయని, విపత్కరమైన పతనాన్ని ఎదుర్కోవలసి వస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఇన్ని రకాల కాలుష్యాలతో నిండిన పల్లెలు, పట్టణాలు నగరాలలోని ప్రజలు పేదరికంతో పాటు అనారోగ్య వాతావరణంలో నివసిస్తున్నారు. ఒకవైపు వాతావరణ కాలుష్యం మరొకవైపు పర్యావరణ కాలుష్యం వలన భూతాపం (గ్లోబల్ వార్మింగ్) ఎక్కువయిపోతోంది.

వాతావరణంలో గల $CO_2$, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్, క్లోరోఫ్లోరో కార్బన్‌లను దీర్ఘ తరంగ రేడియేషన్ గ్రహించి, వాటిని తిరిగి భూమికి వెనక్కి పంపిస్తుంది. మానవ చర్యల మూలంగా వాతావరణంలో ఈ వాయువులు ఎక్కువయితే, భూమికి ఎక్కువ ఉష్ణాన్ని వెనుకకు పంపడం వలన, భూగోళంపై ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. ఈ రకమైన సంఘటనను " హరితగృహ ప్రభావం లేక గ్లోబల్ వార్మింగ్ " అంటారు.

గ్లోబల్ వార్మింగ్ వలన ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతాయి. తద్వారా అనేక చర్మ రోగాలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) ఎక్కువవడం వలన గత వంద సంవత్సరాల్లో $0.4^0$ నుండి $0.8^0$ .. దాకా ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇప్పుడున్న పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే 2100 సంవత్సరానికి $1.4^0$ నుండి $5.8^0$ .. దాకా భూమిపై ఉష్ణోగ్రత పెరుగుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే హిమనీనదాలు, మంచు ఖండాలు కరగటం ప్రారంభమయ్యాయి. దీనివలన సముద్ర మట్టం పెరిగి భూభాగం తగ్గిపోతుంది. వాతావరణంలో కూడా తీవ్ర మార్పులు ఏర్పడుతున్నాయి. ఒకవైపు అకాల వర్షాలు, తుఫానులు, మరోవైపు తీవ్ర కరువు కాటకాలను ఎదుర్కొంటున్నాం.

#### గ్లోబల్ వార్మింగ్‌కు దారితీసే కింది కారణాలు:

1. శిలాజ ఇంధనాలయిన బొగ్గు, పెట్రోలు మండించుట.
2. అటవీ సంపద తగ్గడం వలన వాతావరణంలో గల కార్బన్ డై ఆక్సైడ్ పరిమాణం పెరుగుదల.
3. జంతు వ్యర్థం నుండి మీథేన్ వాయువు విడుదల.



www.Trb Tnpsc.com

#### గ్లోబల్ వార్మింగ్ నియంత్రణ:

1. అడవులను తిరిగి పెంచే పథకాలు.
2. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయం.
3. క్లోరోఫ్లోరో కార్బన్‌లను తొలగించుట.
4. గ్రీన్ హౌస్ వాయువుల ఉత్పత్తిని తగ్గించే దిశగా చర్యలను తీసుకోవడం.

ఇలా గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) నివారణకు తగిన చర్యలు తీసుకుని మన భూమిని మనమే రక్షించుకోవాలి. అందుకు విద్యార్థి దశ నుండే వాతావరణ కాలుష్యం, పర్యావరణ కాలుష్యం గురించిన అవగాహనను పెంచుకోవాలి.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

| | | | |
|---|---|---|---|
| 1. | నిరక్షరాస్యత | = | చదువు లేక పోవుట. |
| 2. | ధ్వని | = | శబ్దం |
| 3. | ఉష్ణోగ్రత | = | వేడి. |

### II. ప్రకృతి – వికృతి

| | | | |
|---|---|---|---|
| 1. | ఆహారం | – | ఓగిరం |
| 2. | పట్టణం | – | పట్నం |
| 3. | శబ్దం | – | సద్దు |
| 4. | వ్యర్థం | – | వమ్ము |

### III. కలిపి రాయండి

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | పరిశ్రమలు | + | ఉన్నచోట | = | |
| 2. | కలుషితము | + | ఐన | = | |
| 3. | విపత్కరము | + | ఐన | = | |
| 4. | విద్య | + | అర్థి | = | |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

IV. జతపరచండి

| | | | |
|---|---|---|---|
| 1. | ఓజోన్ | - | అత్యధిక ఉష్ణోగ్రత |
| 2. | గ్లోబల్ వార్మింగ్ | - | ఊపిరితిత్తుల వ్యాధులు |
| 3. | జల కాలుష్యం | - | వాతావరణ అసమతుల్యత |
| 4. | వాతావరణ కాలుష్యం | - | భూమికి 6 - 10 మైళ్ళు ఎత్తు |

V. ప్రశ్నలు

1. వాతావరణ కాలుష్యానికి గల కారణాలేవి?
2. వాతావరణ కాలుష్యం ఎన్ని రకాలు?
3. వాయు కాలుష్యం వలన కలిగే రోగాలను తెలపండి.
4. ఓజోన్ పొర గురించి రాయండి.
5. "గ్లోబల్ వార్మింగ్" (భూతాపం) అంటే ఏమిటి?

VI. విద్యార్థులకు సూచన:

1. వాతావరణ కాలుష్య నివారణకు విద్యార్థిగా మీరు ఏమి చేయగలరో తెలుపుతూ ఒక వ్యాసాన్ని రాయండి.

VII. ఉపాధ్యాయులకు సూచన:

1. గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) సంబంధించి తరగతి గదిలో ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని నిర్వహించండి.

### ప్రణాళికా పని

ఈ కింది చిత్రాన్ని చూసి ఏ కారణాల వల్ల నది కలుషితమవుతోందో తెలిపి జల కాలుష్యం వలన ఏర్పడే దుష్ఫలితాలను 15 పంక్తులలో వివరించండి.





www.Trb Tnpsc.com

ఉపవాచకం

విభాగం 2

## 2.3 చెట్టు కోరిక

ఒక దట్టమైన అడవి మధ్యలో ఒక అందమైన చిన్న మామిడిచెట్టు ఉండేది. దాని సన్నని కొమ్మల మధ్య నుంచి దూరడం అంటే గాలికి ఎంతో ఇష్టం. ఆ కొమ్మల మీద కూర్చోవడమంటే పక్షులకు ఇష్టం. ఒక్కొక్కప్పుడు కోతులు కొమ్మలను పట్టుకొని ఆడుకుంటూ, ఊగుతూ ఉండేవి. చెట్ల తొర్రల్లో చీమలు కాపురం ఉండేవి. ఉడుతలు పైకీ, కిందికీ తిరుగుతూ సంబరంగా ఉండేవి. వీటన్నిటితో చెట్టు ఆనందంగా గడుపుతుంది. ఇవన్నీ చెప్పే ముచ్చట్లను వినడం చెట్టుకు చాలా ఇష్టం.

ఒక రోజున చెట్టు "మీరు ఎక్కడికి వెళ్లి వస్తున్నారు?" అని పక్షులను అడిగింది. "గూడు కట్టడం కోసం గడ్డి, పుల్లలు ఏరుకొస్తున్నాను." అన్నది ఒక పక్షి. ఇంకొక పక్షి "ఆహారం కోసం నేను తిరగని చోటు లేదు. చివరికి ఒక పాప తినడానికి కొన్ని గింజలు పెట్టింది" అని సంబరంగా చెప్పింది.





kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

ఈ లోపల కోతులు వచ్చాయి, "ఎక్కడ నుంచి వస్తున్నారు?" అని కోతులను అడిగింది చెట్టు. కోతులు "మేము ఈరోజు గుడికి వెళ్ళాం. అక్కడ అరటి పండ్లు, కొబ్బరి ముక్కలు దొరికాయి. దారిలో జామ పండ్ల తోటకు పోయాం. ఆ తోటలో పండ్లు కోసుకొని తిన్నాం. అక్కడే టోపీలు అమ్ముతున్న ఆయన దగ్గర టోపీలన్నీ గుంజుకొచ్చాం. ఇదిగో! మా నెత్తిమీద చూడు" అంటూ టోపీలను చూపించాయి.

చిన్న మామిడిచెట్టు నవ్వింది. "మీరు భలే గమ్మత్తు చేస్తున్నారే!" అన్నది. అంతలో చీమలు బారులు కట్టి తొర్రలోకి రావడం చూసింది. చీమల్ని అడిగింది చెట్టు, "మీరు ఎక్కడికి వెళ్ళి వస్తున్నారు?" అని అందుకు చీమలు, "వచ్చేది వానాకాలం కదా! ముందుచూపుతో తిండి సంపాదించుకొని తెస్తున్నాం". అని చెప్పాయి. ఊళ్ళో పిల్లలకు ఉసిరి కాయలు కోసి ఇచ్చాం. మేమూ కొన్ని తిని వస్తున్నాం" అని ఉడుతలు కూడా చెప్పాయి.

అందరూ వెళ్ళిపోయాక ఒంటరిగా మిగిలిపోయిన చిన్న మామిడిచెట్టు నిట్టూర్చింది. "నేనెప్పుడూ ఎక్కడికీ పోలేను" అని కళ్ళల్లో నీళ్ళు తెచ్చుకున్నది. "ఏడవకే, నా చిన్ని చెట్టా" అని పక్క నున్న పెద్ద చెట్టు సముదాయించింది. "మనం చెట్లం, ఒకచోట నిలకడగ నిటారుగా నిలిచి ఉంటాం. మనం పక్షులకు, ఉడతలకు, కీటకాలకు, ఇంకా అనేక జీవులకు నివాసం కల్పిస్తాం. మనం ఇలా ఒక చోట నిలిచి ఉండకపోతే కాయలు, పండ్లు ఎలా భరిస్తాం? మనం భూమిని పట్టుకొని ఉండకపోతే మట్టి కొట్టుకుపోదా?" అన్నది పెద్ద చెట్టు.

"వీటితో నాకేం సంబంధం?" అని చిన్న చెట్టు కోపగించుకున్నది.

"నాకు కూడా పక్షుల్లా, కోతుల్లా, చీమల్లా తిరగాలని ఉన్నది. ఎగరాలని ఉన్నది" అని చిన్న చెట్టు అనుకున్నది. "నిజంగా అలా జరిగితే ఎంత బాగుండేదో! అని చిన్న చెట్టు వాపోయింది. అలా జరగాలని వన దేవతను కోరుకున్నది. చిన్న చెట్టు అలా అనుకుందో లేదో, చెట్టు వేర్లు భూమిలో కదిలాయి. భూమి పైకి వచ్చాయి.

" అరే .....! నేను కూడా నడుస్తున్నా" అని చెట్టు సంతోషపడ్డది. " నేనింక ప్రపంచమంతా చూసి వస్తా" అనుకుంటూ చిన్న చెట్టు అడవిలోంచి బయలుదేరింది.

చెట్టు అలా నడుచుకుంటూ పోతున్నది. దానికి రోడ్డు పక్కన వంట వండుకొంటున్న వాళ్ళు కనిపించారు. నడిచే చెట్టును చూసి భయపడి పారిపోయారు. చిన్న చెట్టు నవ్వుకున్నది.

అది నిప్పును చూసింది. ఇదెలా ఉంటుందో? చూద్దామని ఒక కొమ్మను నిప్పు మీదకు వంచింది. నిప్పు తగలగానే కొమ్మ అంటుకున్నది. మంటలు మీదికి లేవడం మొదలైంది.

" అమ్మో మంట! అమ్మో బాధ!" అనుకుంటూ ఏడ్చింది. " కాపాడండి! కాపాడండి!" అని మొత్తుకున్నది. పక్షులు ఈ చెట్టు అరుపులు విన్నాయి. ఆకాశంలో పైకెగిరి గాలికి చెప్పాయి. మా స్నేహితుణ్ణి కాపాడమని వేడుకున్నాయి. గాలి గబగబా వెళ్ళి ఒక మేఘాన్ని చెట్టు వైపు పంపించింది. దాంతో మబ్బు వచ్చింది, వాన కురవడం మొదలు పెట్టింది. మంట ఆరిపోయింది. చెట్టు "హమ్మయ్య!" అని గట్టిగా ఊపిరి పీల్చుకుంది. చెట్టు మళ్ళీ ముందుకు నడిచింది. దాని కొమ్మలు చాలా కాలిపోయాయి. దాని అందం కూడా తగ్గిపోయింది. అలా నడుస్తూ నడుస్తూ మిట్టపల్లి అనే ఊరు చేరుకున్నది.



www.Trb Tnpsc.com



జీవితంలో ఇంతవరకు ఆ చిన్న చెట్టు ఊరు ఎలా ఉంటుందో చూడలేదు. అందుకని అది ఆశ్చర్యంతో అలా చూసుకుంటూ నిలబడింది. ఇంతలో కట్టెలు కొట్టుకొనేవాళ్ళు ఇద్దరు నడుస్తున్న చెట్టును చూశారు. దగ్గరకొచ్చి కమ్మలు విరగ్గొట్టడం మొదలుపెట్టారు, చెట్టెక్కి కాయలు కోసుకోసాగారు.

" అయ్యయ్యో! ఎవరైనా వచ్చి నన్ను కాపాడండి " అని చెట్టు మొత్తుకున్నది. ఆ అరుపులు గండు చీమలు విన్నాయి. వెంటనే బయటకి వచ్చాయి. కట్టెలు కొట్టేవాళ్ళ చెయ్యి మీదికి పాకి బాగా కుట్టాయి. వాళ్ళు భయపడి పారిపోయారు. చిన్న మామిడి చెట్టు తన రూపం చుసుకుని బాధపడుతూ ముందుకు సాగింది. దారిలో ఎండ ఎక్కువగా ఉండటంతో చెట్టు తట్టుకోలేక పోయింది. ఆకలి కూడా వేయసాగింది. కానీ దాని ఆకలి తీర్చే వారే లేరు. చెట్టు బాధతో ముందుకు సాగింది. రోడ్డు మధ్యలో నడుస్తున్న చెట్టును చూసి అందరూ తికమక పడ్డారు. చెట్టును తప్పించే ప్రయత్నంలో బస్సులు, కార్లు, బండ్లు ఒకదానికొకటి గుద్దుకున్నాయి.

చెట్టును ఒక పోలీసువాడు చూశాడు. "చెట్టు రోడ్డు మీద నడవకూడదు" అంటూ చిన్ని చెట్టును గబగబా లాక్కుపోయాడు.

"అయ్యో! అయ్యో! సాయం చేయండి. నన్ను కాపాడండి" అని చిన్న చెట్టు గట్టిగా ఏడ్చింది. ఈసారి కోతులు చెట్టును కాపాడడానికి వేగంగా వచ్చాయి. పోలీసాయన మీదకు దూకబోయాయి. పోలీసు కోతులను తరిమి కొట్టాడు. అదను చూసి చెట్టు కూడా పరిగెత్తింది. అలా పరిగెత్తి ...... పరిగెత్తి చెట్టు చివరికి అడివి చేరింది. తనకు నడక వద్దేవద్దని వనదేవతను వేడుకున్నది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

పక్కనున్న పెద్ద చెట్టు "నువ్వు చాలా మారిపోయావు. విశాల ప్రపంచాన్ని చూశావా? కోరిక తీరిందా? ఎలా ఉంది?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

"ఈ అడవిలో ఉన్నంత సుఖం ఇంకెక్కడ లేదని తెలుసుకున్నా, బుద్ధి వచ్చింది" అని చిన్న చెట్టు చెప్పింది. కొంతకాలానికి చిన్న మామిడి చెట్టుకు కొత్త చిగుళ్ళు మొలిచాయి. కొత్త కొమ్మలు పెరిగాయి. అన్ని జీవులకు అది నీడనిస్తూ వాటితో ఆనందంగా జీవించసాగింది.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. అడవిలో ఉన్న మామిడిచెట్టు దగ్గరికి ఎవరెవరు వస్తుండేవారు?
2. చిన్న మామిడిచెట్టు ఎందుకు బాధ పడింది?
3. చిన్న మామిడిచెట్టు కోరిక ఏమిటి?
4. చిన్న మామిడిచెట్టు నడవటం మొదలుపెట్టాక ఏమి జరిగింది?

సూక్తి:

భారతీయులుగా జీవించడం అలవరచుకోండి.స్వదేశీ భావనలు పెంచుకోండి

- సరోజినీ నాయుడు



www.Trb Tnpsc.com

వ్యాకరణం

విభాగం 2

# 2.4 విభక్తి ప్రత్యయాలు

### విభక్తి ప్రత్యయాలు

వాక్యంలోని పదాలకు గల పరస్పర సంబంధాన్ని తెలియజేసేవి విభక్తులు. ఆ సంబంధాన్ని తెలియజేయటానికి ఉపయోగించబడేవి ప్రత్యయాలు. ఇవి ఎనిమిది విధాలు.

| విభక్తులు | - | ప్రత్యయాలు |
|---|---|---|
| 1. ప్రథమా విభక్తి | - | డు, ము, వు, లు |
| 2. ద్వితీయా విభక్తి | - | నిన్, నున్, లన్, కూర్చి, గురించి |
| 3. తృతీయా విభక్తి | - | చేతన్, చేన్, తోడన్, తోన్ |
| 4. చతుర్థీ విభక్తి | - | కొఱకున్, కై |
| 5. పంచమీ విభక్తి | - | వలనన్, కంటెన్, పట్టి. |
| 6. షష్ఠీ విభక్తి | - | కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్. |
| 7. సప్తమీ విభక్తి | - | అందున్, నన్. |
| 8. సంబోధనా ప్రథమా విభక్తి | - | ఓ, ఓరి, ఓయి, ఓసి. |

### అభ్యాసం

**తగిన విభక్తి ప్రత్యయాలతో ఖాళీలను నింపండి.**

1. రాము - లక్ష్మణు - అన్నదమ్ము - (డు/ము/లు)
2. మనం గాంధీ - తెలుసుకోవాలి (కూర్చి/గురించి/తో)
3. నేను కలం - రాస్తాను (చేతన్/తో/యొక్క)
4. నేను మిత్రుని - వేచి చూస్తున్నాను (గురించి/కొఱకు/నన్)
5. దొంగల - గ్రామస్థులు భయపడ్డారు (వలన/కూర్చి/లోపలన్)
6. భారతదేశం నా - మాతృభూమి (ఓరి/యొక్క/నిన్)
7. గ్రామం - దేవాలయం ఉంది. (వలన/యొక్క/అందు)



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

పద్యభాగం

విభాగం 3

# 3.1 దేశమును ప్రేమించుమన్నా

గురజాడ అప్పారావు

అధ్యయన లక్ష్యాలు

- గురజాడ అప్పారావు గొప్పతనాన్ని తెలుసుకోవడం.
- భారతదేశ ఔన్నత్యాన్ని గుర్తించడం.

కవి పరిచయం:



కవి: గురజాడ అప్పారావు

కాలం: 20వ శతాబ్దం

ఇతర రచనలు: కన్యాశుల్కం, పూర్ణమ్మ, దిద్దుబాటు మొదలగునవి

శైలి: గ్రాంధిక భాషకున్న పరిమితుల్ని ఎత్తిచూపి సజీవ వ్యవహారిక భాషలో రచనలు చేశారు.

పాఠ్యభాగ నేపథ్యం

దేశభక్తి, దేశాభిమానం గురించి ఈ గేయంలో గురజాడ అప్పారావుగారు చక్కగా నిర్వచించారు. ప్రజలు దేశాభివృద్ధికి ఏవిధంగా పాటుపడాలో, దేశభక్తిని ఏవిధంగా ప్రదర్శించాలో ఈ పాఠ్యభాగంలో వివరించారు.

1. దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టి పెట్టోయ్
గట్టిమేల్ తల పెట్టవోయ్



www.Trb Tnpsc.com

2. పాడిపంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటుపడవోయ్
తిండి కలిగితె కండకలదోయ్
కండ కలవాడేను మనిషోయ్

3. ఈసురోమని మనుషులుంటే
దేశమేగతి బాగుపడునోయ్
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరుకులు నింపవోయ్

4. దేశాభిమానము నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయ్
పూని యేదైనాను, వొక మేలు
కూర్చి జనులకు చూపవోయ్

5. సొంతలాభం కొంత మానుకు
పొరుగు వాడికి తోడు పడవోయ్
దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్

6. చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడవవలెనోయ్
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయ్



ఆలోచించండి - చెప్పండి?

1. "కండకలవాడే మనిషని" గురజాడ ఎందుకు అన్నారు?
2. "బాల్య వివాహాన్ని" వ్యతిరేకిస్తూ గురజాడ రాసిన కవితా ఖండిక ఏది?

భావాలు:

1. ఓ భారతీయుడా! నీవు దేశాన్ని ప్రేమించు. మంచిని పెంచు. పనికిమాలిన మాటల్ని కట్టిపెట్టి ప్రయోజనకరమైన పనులను చేపట్టాలి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

2. నీవు కష్టించి పనిచేసి పాడి పంటల్ని అభివృద్ధి చేయwww.Padasalai.Net [illegible] అంటే మనిషికి తగినంత బలం వస్తుంది. అలా బలం ఉన్న వాడే నిజమైన మనిషి.

3. ప్రతి ఒక్కరూ నాకెందుకని ఊరుకుంటే దేశం ఎలా బాగుపడుతుంది. నైపుణ్యాలను పెంపొందించుకొని దేశీయ సరకులతో దేశాన్ని నింపండి.

4. నాకు దేశాభిమానం ఉందని ఊరకనే గొప్పలు చెప్పవద్దు. నీవు ప్రయత్నించి ప్రజలకు ఏదైనా ఒక మేలు చేసి చూపించాలి.

5. నీ సొంతలాభం కొంత మానుకొని ఇరుగు పొరుగు వారికి సహాయపడాలి. దేశమంటే నదులు, పర్వతాలు, నేల కాదు. దేశమంటే అందులో జీవించే మనుషులే!

6. భారతీయులందరు చెట్టాపట్టాలేసుకొని స్నేహపూర్వకంగా ఏ జాతి వారయినా ఏ మతం వారయినా మానవులందరూ అన్నదమ్ముల్లాగా కలిసి జీవించాలి.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు:

| | | | |
|---|---|---|---|
| 1 | ఈసురోమని | = | నిర్లక్ష్యంగా |
| 2 | తోడుపడు | = | సహాకరించు |
| 3 | జనులు | = | ప్రజలు |

### II. వ్యతిరేక పదాలు:

| | | | |
|---|---|---|---|
| 1 | మంచి | × | చెడు |
| 2 | లాభం | × | నష్టం |
| 3 | మేలు | × | కీడు |

### III. ప్రకృతి – వికృతి:

| | | | |
|---|---|---|---|
| 1 | దేశం | – | దేసం |
| 2 | మనిషి | – | మనిసి |



www.Trb Tnpsc.com

### IV. సొంత వాక్యాలు రాయండి :

1. పాడి పంటలు
2. అణగి మణగి
3. దేశభక్తి

### V. విడదీసి రాయండి:

1 ప్రేమించుమన్నా =

2 దేశమేగతి =

3 మతములన్నీ =

4 దేశమనియెడి =

### VI. ప్రశ్నలు:

1. దేశ ప్రజలు ఎలా ఉండాలని కవి చెప్పాడు?
2. మనిషి అంటే ఎలా ఉండాలి?
3. మనిషి ఏఏ గుణాలు అలవరచుకోవాలి?
4. మనిషి ఎటువంటి పనులను చేపట్టాలి?

### VII. విద్యార్థులకు సూచనలు:

1. దేశభక్తులను గురించి వారి గొప్పతనాన్ని గురించి తెలుసుకోవాలి.

### VIII. ఉపాధ్యాయులకు సూచనలు:

1. దేశభక్తి గేయాలను విద్యార్థులకు తెలియజేయండి.



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## ప్రణాళికా పని

కింది పట్టికలోని పదబంధాల్లో గల జాతీయాలను గుర్తించండి. వాటితో వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| భగీరథ ప్రయత్నం | గుండె కరిగింది | తలపండిన |
| కొట్టిన పిండి | కంటికి కాపలా | కాలికి బుద్ధి చెప్పటం |
| అన్నం అరగటం | వీనుల విందు | కాయలు కాయటం |
| తలలో నాలుక | నా ప్రయత్నం | తుమ్మితే ఊడే ముక్కు |
| పెళ్ళి విందు | పుక్కిటి పురాణం | చెప్పులరగడం |
| కలగాపులగం | కళ్ళు కాయలు కాయటం | చెవిలో పోరు |

ఉదా: తలపండిన: రామయ్య వ్యవసాయం చేయడంలో తలపండినవాడు కాబట్టి ప్రతి ఏటా మంచిపంట పండిస్తున్నాడు.

సూక్తి:

విద్య, స్వాభిమానం, శీలం ఈ మూడూ నా ఆరాధ్యదేవతలు.

– డా॥బి.ఆర్.అంబేద్కర్.



www.Trb Tnpsc.com

విభాగం 3

గద్యభాగం

# 3.2 వృథా చేయం

- విద్యుత్తు ప్రాముఖ్యతను తెలుసుకోవడం
- విద్యుత్తును వృథా చేయక, పొదుపు చేయాలని తెలుసుకోవడం

సాధారణంగా డబ్బును పొదుపు చేయాలని మనకు తెలుసు. అలాగే నీటిని పొదుపుగా వాడాలని కూడా తెలుసు. మరి ఇంకా వేటిని పొదుపుగా వాడాలో కూడా తెలుసుకోవాలి. ప్రజల నిత్యావసరాలైన నీరు, విద్యుత్ వృథా గురించిన అవగాహనను విద్యార్థుల్లో కలిగించడమే ఈ పాఠం ఉద్దేశం. శైలజ, లక్ష్మి, రాధలు మంచి మిత్రులు. వాళ్ళు ఒక మంచి విషయం గురించి మాట్లాడుకున్నారు. దేని గురించి మాట్లాడుకున్నారు? ఏమేం చేయాలనుకున్నారో పాఠం చదవండి, తెలుసుకోండి.



ఆ రోజు ఆదివారం. శైలజ హడావిడిగా అన్నం తిని ఆటలకు బయల్దేరింది. దారిలో ఆమె చూపు గోడపై అతికించిన పెద్ద కాగితం పై పడింది. ఏమిటిది? అనుకొని, ఆసక్తిగా ఆ కాగితం వైపు అలా చూస్తున్నది. ఇంతలోనే శైలజ స్నేహితులు లక్ష్మి, రాధ, సరిత, అనిరుధ్ అక్కడకు వచ్చి "ఏంటీ గోడవైపు అలా గుడ్లప్పగించి చూస్తున్నావు?" అని అడిగారు. దానికి శైలజ "గోడమీద అతికించిన ఈ పెద్ద కాగితంలో ఏమున్నదో చూస్తున్నా" అన్నది. అందరు కలిసి గోడ దగ్గరికి వెళ్ళి, ఆ కాగితాన్ని చదివారు అందులో ఈ విధంగా ఉన్నది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

**ఒక నిమిషం ఆలోచించండి!**

**విద్యుత్తు వినియోగదారులకు విజ్ఞప్తి.**

విద్యుత్తు విలువ మీకు తెలుసు. దాన్ని ఎంత పొదుపుగా వాడుకుంటే అంత మంచిది. లేకపోతే భవిష్యత్తు అంధకారమవుతుంది.

**విద్యుత్ పొదుపు చేయడానికి సూచనలు:**

- ఇంట్లో ఉన్నప్పుడు పగటిపూట బల్బులు వేసుకోకండి.
- గాలి, వెలుతురు కోసం ఫ్యాను, ఏ.సి, కూలర్లకు బదులు కిటికీలు తెరిచి ఉంచుకోండి.
- ఇంటి నుండి బయటకు వెళ్తున్నప్పుడు విద్యుత్తును నిలిపివేయండి.
- మాటిమాటికీ ఫ్రిజ్ తలుపు తెరువవద్దు.
- గీజర్ / హీటర్, లిఫ్టులు మొదలైన వాటిని తక్కువగా వాడండి.
- ఎలక్ట్రిక్ కుక్కర్, మైక్రోవేవ్ ఓవెన్‌కి బదులు గ్యాస్ పొయ్యిని వాడండి.
- విద్యుత్తు ఆదా చేసే సామర్థ్యమున్న (ఐదు నక్షత్రాలు) ఎలక్ట్రానిక్ పరికరాలను మాత్రమే వాడండి.





"ఇందులో విద్యుత్తుకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. విద్యుత్‌ను పొదుపు చేయమని రాసి ఉన్నది" అన్నారు లక్ష్మి, రాధ, అనిరుధ్.

పెద్ద పెద్ద కాగితాలు గోడలకు అతికించి ఉండటం చూస్తూ ఆడుకోవడానికి మైదానం వైపుకు వెళ్ళారు.

ఇంతలో నర్మద అక్కడకు రావడం చూసి, పిల్లలందరూ సంతోషంతో "అక్కా!" అని ఆమె చుట్టూ చేరారు.

**నర్మద:** ఏం మాట్లాడుకుంటున్నారు?

**శైలజ:** అక్కా! గోడలపై పెద్దపెద్ద కాగితాలు అతికించి ఉండటం మేం ఇక్కడికి వస్తుంటే చూశాం. దాని గురించే మేమందరం మాట్లాడుకుంటున్నాం.

**నర్మద:** అదా సంగతి! నేను గూడా ఇటువైపు వస్తుంటే గోడలపై చూశాను. దాన్ని పెద్ద కాగితం అనగూడదు. "పోస్టరు" అనాలి.

**రాధ:** మరి దాన్ని ఎవరు అక్కడ అతికించారు?



www.Trb Tnpsc.com

**నర్మద:** విద్యుత్ శాఖవారు అతికించారు. ఇటువంటి పోస్టర్లు మీరు ఇంకా ఏమైనా చూశారా?

**సరిత:** ఇంతకన్నా కొంచెం చిన్న పోస్టరును మన ఊరి జాతరలో చూశాం. ఫిబ్రవరి 4వ తేదీ అమ్మవారి ఉత్సవం జరుగుతుందని రాసి ఉంది.

**నర్మద:** ఇంకా ఎవరైనా ఇటువంటి పోస్టరు చూశారా?

**అనిరుధ్:** సినిమా పోస్టరు చూశాను. దానిమీద హీరో బొమ్మలు, ఇంకా వేరే బొమ్మలు కూడా ఉన్నాయి. సినిమా పేరు, దర్శకుని పేరు, నిర్మాత పేరు, ఇంకా వేరే పేర్లు కూడా రాసి ఉన్నాయి.

**శైలజ:** చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మన ఊర్లో పోస్టరు అతికించారు.

**లక్ష్మి:** ఈ పోస్టర్లు ఎందుకు అతికిస్తారు?

**నర్మద:** సమాచారం తెలపడం కోసం, ప్రజలను చైతన్య పరచడం కోసం కార్యాలయాల్లో, చౌరస్తాలో (నాలుగు వీధుల కూడలి) జనసమ్మర్ధంగా ఉండే చోట పోస్టర్లను అతికిస్తారు. ప్రభుత్వ కార్యక్రమాలను గురించి తెలియజేయడానికి, వ్యాపార సంస్థలు తమ సంస్థల గురించి, ఉత్పత్తుల గురించి ప్రచారం చేసుకోవడానికి పోస్టర్లను ముద్రించి గోడల మీద అతికిస్తారు.

**అనిరుధ్:** సర్కస్ గురించి తెలియజేసేవి కూడా అతికిస్తారు గదా!

**నర్మద:** అవును.

**అనిరుధ్:** విద్యుత్ గురించి పోస్టరులో ఏమున్నది అక్కా?

**నర్మద:** కరెంటును తెలుగులో విద్యుత్తు అంటారు. ఫ్రిజ్, రైస్ కుక్కర్, మిక్సీ, వాషింగ్ మెషీన్ మొదలైనవి విద్యుత్తుతో పనిచేస్తాయి. పంటచేలలో బోర్ మోటర్లు పని చేస్తుంటాయి. ఎలక్ట్రిక్ రైలు నడవడానికి విద్యుత్తు అవసరం. కాబట్టి విద్యుత్తును పొదుపు చేయాలని పోస్టర్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. అందరికీ తెలిసేటట్టు చేస్తున్నారు.

**ఆలోచించండి - చెప్పండి?**

1. ఈ పాఠం ద్వారా ఏమేమి, ఎందుకు వృథా చేయకూడదని తెలుసుకున్నారో చెప్పండి.
2. మీ ఇంట్లో దేనికి ఎక్కువ విద్యుత్తు అవసరం అవుతుంది, దానిని ఎలా తగ్గించాలో చెప్పండి.

**రాధ:** ఇన్ని అవసరాలుండగా విద్యుత్ సరఫరాను రోజులో ఎక్కువసార్లు ఎందుకు నిలిపివేస్తున్నారు?

**నర్మద:** జలాశయాల్లో నీళ్ళు అడుగంటడం, బొగ్గు నిల్వలు తగ్గిపోవడం దీనికి కారణం. అందుకని విద్యుత్తు కోత తప్పనిసరి అయ్యింది.

**అనిరుధ్:** విద్యుత్తు కోతకు నీళ్ళకు సంబంధం ఏముంది?

**నర్మద:** విద్యుత్తు ఉత్పత్తికి నీటిని వినియోగిస్తారు. వానలు లేక జలాశయాల్లో చాలినంత నీరు లేక విద్యుత్తు మన అవసరాలకు తగినంత తయారవడం లేదు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

**శైలజ:** అయితే బొగ్గుకు, విద్యుత్తుకు ఉన్న సంబంధం గురించి చెప్పు అక్కా!

**నర్మద:** మన రాష్ట్రంలో ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి బొగ్గుతోనే జరుగుతున్నది. నైవేలి, తూత్తుక్కొడి మొదలగు పవర్ స్టేషన్లు ఉన్నాయి. విద్యుత్ తయారీ అధిక ఖర్చుతో కూడుకున్నది. అందుకొరకు మనం విద్యుత్తును ఆదా చేయాలి. పొదుపుగా వాడితే దానిని ఉత్పత్తి చేసినట్లు లెక్క

**సరిత:** ఆదా చేయటమా? అంటే?

**నర్మద:** మన ఇంటిలో అవసరం లేకున్నా ఫ్యాన్ వేయడం, ఫ్రిజ్ తలుపు మాటిమాటికి తీయడం, ఇంట్లో ఎక్కువ బల్బులు వాడడం, పగటిపూట గూడా లైట్లు వెలిగించడం మొదలైన వాటితో విద్యుత్తును వృథా చేస్తున్నాం. ఇవన్నీ తగ్గిస్తే విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నట్లే. అందుకని విద్యుత్తును వినియోగించే ముందు ఒక్క నిమిషం ఆలోచించాలి.

**పిల్లలందరూ:** సరే అక్కా! 'ఈరోజు నుంచి మేమంతా మా ఇండ్లలో విద్యుత్తును వృథా చేయమని ప్రతిజ్ఞ చేస్తున్నాం' అని పిల్లలందరూ నర్మద అక్క దగ్గర సెలవు తీసుకొని ఆటల్లో మునిగిపోయారు.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు:

| | | | |
|---|---|---|---|
| 1 | ఉత్సవం | = | పండుగ |
| 2 | పరికరాలు | = | వస్తువులు |
| 3 | జలాశయం | = | నీరు నిలువ ఉండే స్థలం |

### II. ప్రకృతి - వికృతి

| | | | |
|---|---|---|---|
| 1 | సంతోషం | - | సంతసం |
| 2 | కుడ్యం | - | గోడ |
| 3 | యాత్ర | - | జాతర |
| 4 | ప్రతిజ్ఞ | - | ప్రతిన |



www.Trb Tnpsc.com

### III. కలిపి రాయండి:

| | | |
|---|---|---|
| 1 | కార్య + ఆలయం | = |
| 2 | జల + ఆశయాలు | = |
| 3 | పిల్లలు + అందరు | = |

### IV. ప్రశ్నలు:

1. గోడమీద అతికించిన పోస్టర్లను గురించి తెలపండి?
2. తమిళనాడులోని రెండు థర్మల్ పవర్ స్టేషన్‌ల గురించి చెప్పండి?
3. విద్యుత్తుని ఎలా పొదుపు చేయాలి?
4. దేనివలన విద్యుత్పోత జరుగుతుంది?

### V. విద్యార్థులకు సూచనలు:

1. విద్యుత్తుకు ప్రత్యామ్నాయంగా వేటిని వినియోగించగలమో తెలుసుకోండి.

### VI. ఉపాధ్యాయులకు సూచనలు:

1. విద్యుత్తు లాగానే నీటికి సంబంధించిన విషయాలను గురించి ఇంకా విపులంగా విద్యార్థులకు తెలియజేయాలి.

## ప్రణాళికా పని

విద్యుత్తుతో పనిచేసే కొన్ని వస్తువుల పేర్లు రాయండి.

1.
2.
3.
4.
5.



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

విభాగం 3

ఉపవాచకం

# 3.3 డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు

**అభ్యసన లక్ష్యాలు:-**

- వైద్య రంగంలో సుబ్బారావు చేసిన ఆవిష్కరణలు తెలుసుకోవడం.
- ప్రజాసేవలో తెలుగు వారి పాత్రను తెలుసుకోవడం.

మనం మందుల షాపుకి వెళ్ళి చూస్తే అద్దాల బీరువాలలో రకరకాల మందులు కనిపిస్తాయి. వాటన్నింటినీ చూస్తే 'అబ్బా! ఇన్ని మందులు ఎవరు కనిపెట్టారో?' అని ఆశ్చర్యం కలుగుతుంది. అనేకమంది మేధావులు అహోరాత్రులు పరిశోధనలు చేసి వాటిని కనిపెట్టారు. వాళ్లంతా పాశ్చాత్యులని అనుకోకూడదు. వారిలో కొందరు భారతీయులున్నారు. పైగా మన తెలుగు గడ్డపై జన్మించిన ఒక మహానుభావుడు ఉన్నాడు. ఆయనే యల్లాప్రగడ సుబ్బారావు.



ప్రపంచ మానవాళికి సేవలందించిన సుబ్బారావు; 1896 జూలై 1 న పవిత్ర గోదావరీ తీరాన రాజమహేంద్రవరంలో జన్మించాడు. ఆయన పుట్టినిల్లు సిరిసంపదలతో తులతూగేది కాదు.

పుట్టగానే తండ్రిని పోగొట్టుకున్నారు. పెరిగి తెలివి వచ్చిన నాటికి అన్నగారు 'స్ప్రూ' అనే భయంకర వ్యాధికి గురి అయ్యాడు. అతడికి ఆ చిన్ని సుబ్బారావు ఎంతో సేవ చేశాడు. సరైన మందులు లేక రోగ బాధతో సతమతమవుతున్న అన్నగారి స్థితిని చూసి విచారించేవాడు.

స్ప్రూ, కలరా, కుష్ఠు మొదలయిన భయంకరమైన ఈ రోగాలను పారదోలే తరుణోపాయంలేదా? అనే



www.Trb Tnpsc.com

ఆలోచన ఆనాడే అతడిలో అంకురించింది. అయితే బాగా చదువుకోవడానికి సరిగా డబ్బు దొరికేది కాదు. సన్యాసుల్లో కలవాలనుకున్నారు. మానవ సేవ చేస్తున్న రామకృష్ణ మఠం వారిని సంప్రదించారు. ఆ మఠాధిపతులు " రోగ గ్రస్తులైన జనావాళికి సేవ చేసే వైద్యుడివి" కమ్మని ఆశీర్వదించారు. వారి ఆజ్ఞను శిరసావహించి మెద్రాసు మెడికల్ కాలేజీలో చేరాడు. ఆర్థిక పరిస్థితులను తట్టుకోవడానికీ, అతడి డాక్టర్ చదువు చక్కగా సాగడానికి తల్లి అతడికి వివాహం చేసింది.

ఆయన భార్య కస్తూరి వారి ఇంటి ఆడబిడుచు. ఆయన చదువు సాఫీగా సాగింది. 1921లో డాక్టర్ పట్టా సంపాదించాడు. తరువాత ఆ కాలేజీలోనే ఆయనకు డిమాన్స్ట్రేటర్ పదవి లభించింది.

భారతదేశంలో ఇంకా చదవదగ్గది కనిపించలేదు. మనిషిని పట్టి పీడించే ఉష్ణమండలపు జబ్బులను ఇంగ్లాండు వెళ్ళి పరిశోధించాలనుకున్నాడు. అందుకతడు ఇంగ్లాండు వెళ్ళాడు. లండన్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్‌లో చేరి డిప్లొమా సంపాదించాడు. అమెరికాలోని హార్వర్డ్ వైద్య విద్యాలయానికి చెందిన డాక్టర్ రిచర్డ్ స్ట్రాంగ్ అనే వైద్యాచార్యుడితో సుబ్బారావుకు పరిచయం ఏర్పడింది.

సుబ్బారావులోని ప్రతిభను గుర్తించి డాక్టర్ స్ట్రాంగ్ అతడిని అమెరికా ఆహ్వానించాడు. నిరంతర పరిశీలనా ధ్యేయం ఉన్న సుబ్బారావుకు పెన్నిధి దొరికినట్లయింది.

కొన్ని నెలలు బాగా శ్రమించాడు. పగలు చదువుకుంటూ రాత్రి హాస్పిటల్‌లో పని చేస్తూ కాలం గడిపాడు. ఒక సంవత్సరం అలా కష్టపడ్డాడు. డాక్టర్ స్ట్రాంగ్ గారి సహాయంతో వారానికి పది డాలర్ల జీతంతో లైబ్రరీలో ఉద్యోగం సంపాదించాడు.

హార్వర్డ్‌లో ఒక సంవత్సరం గడిచింది. అతడికి బయోకెమిస్ట్రీ మీదికి మనసు పోయింది. వెంటనే ఆ శాఖలో చేరాడు. డాక్టర్ ఓఫోలిన్ అనే ప్రముఖ శాస్త్రజ్ఞుడి నాయకత్వంలో తన పరిశోధన కొనసాగించాడు. 1930లో డాక్టర్ పట్టా సంపాదించాడు.

అక్కడ కండరాలపై రసాయనిక ప్రభావం గురించి పరిశోధన చేశాడు. ఆ పరిశోధన ఆయనకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది.

భారతదేశం వచ్చి భారతీయులకు సేవచేస్తూ తన పరిశోధన కొనసాగించాలనే కోరిక కలిగింది. కలకత్తాలో 'ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైజీన్ అండ్ పబ్లిక్ హెల్త్' అనే సంస్థ స్థాపించబడింది. ఫోర్డు ధర్మ నిధి సంస్థ సుబ్బారావుని దానిలో ఆచార్యునిగా పొమ్మని ఆదేశించింది. కాని ఆ పదవి సుబ్బారావుకు ఇవ్వక అధికారులు ఒక ఆంగ్లేయునకు ఇచ్చారు.

తరువాత ఆయన దృష్టి 'స్ప్రూ' మొదలైన భయంకర రోగాల మీదకు మళ్ళింది. వాటిని గురించి పరిశోధన కొనసాగించాడు. దానితో వచ్చే 'ఎనీమియా' మీద కూడా పరిశోధనలు సాగాయి. ఎన్నో వైద్య విధానాలు కనుక్కొన్నాడు. ఆ విధానాలు .B -2 అనే వెలలేని మందు వెలుగులోకి రావడానికి సహాయపడ్డాయి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

అమెరికాలోని పెరల్ లివర్ దగ్గర లెడర్లే పరిశోధనాలయం ఉంది. దానిలో వారానికి మూడు రోజులు పని చేసే అవకాశం దొరికింది. ఆ సమయంలో రోజుకు ఇరవై రెండు గంటలు కూడా సుబ్బారావు పనిచేసేవాడట. 1940లో లెడర్లే పరిశోధనాలయానికి సుబ్బారావును అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమించారు. తరువాత దాని డైరెక్టర్ పదవిని అలంకరించాడు. ఒక భారతీయుడికి ఈ పదవి లభించడం అపూర్వం! కావలసినంత ధనసహాయం, చేతి కింద దాదాపు 300 మంది పరిశోధకులు, సహచరులతో నిరంతరం శ్రమించాడు. రకరకాల పరిశోధనలు చేసి 'ఫోలిక్ ఆసిడ్' అనే మందు కనుక్కున్నారు.

చిన్నప్పుడు సుబ్బారావు అన్నగారు బాధపడ్డ స్ప్రూ జ్వరం .... ఎనీమియా జబ్బుకు త్వరలో నయమయ్యే మందులు తయారయ్యాయి. సుబ్బారావు ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గురించి కూడా ఆ పరిశోధనాలయంలో పరిశోధనలు సాగాయి. ఇంకా యూరోమైసిన్ అనే మందు కూడా ఇక్కడ కనుక్కున్నారు. "లెడర్లే పరిశోధనాలయం" ఆయన ఆధిపత్యంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. జనావళికి మహోపకారం చేసే రకరకాల మందుల్ని అందించింది. ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం. చాలా మంది అమెరికన్ పిల్లల చదువుకు సహాయపడ్డాడు.

ప్రపంచంలో పిల్లలకు ఆయన ఇచ్చిన కానుకలు విటమిన్లు, అంటీ బయోటిక్లు, ల్యూకోమియా అనే జబ్బులకు ఔషధాలు. తోటి సోదరుల రోగాలను నిరోధించాలనే తపనతో పాటుపడ్డ ఆ మహనీయుడు తన ఆరోగ్యాన్ని లెక్క చేయలేదు. చివరికి ఆయనకు కరోనరీ థ్రాంబోసిస్ అనే వ్యాధి సోకింది. ఆ వ్యాధికి గురయి 1948 ఆగస్టు 9న అమెరికాలోనే మరణించాడు. ఆయన పరిశోధించి ప్రజావళికి అందించిన వైద్య విధానాలు చిరకాలం నిలిచి ఉంటాయి.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. సుబ్బారావు గారు ఎప్పుడు జన్మించారు?
2. సుబ్బారావు గారిని వైద్య విద్య చదవడానికి ప్రోత్సహించిందెవరు?
3. సుబ్బారావు గారిని అమెరికా ఆహ్వానించిందెవరు?
4. సుబ్బారావుగారు కనిపెట్టిన ఔషధాలేమిటి?
5. ఆయనకు (సుబ్బారావు గారికి) ఎవరంటే ఇష్టం?

**సూక్తి**

సమస్త ప్రాణికోటి యెడల దయ, కరుణ కలిగి ఉండడమే నిజమైన ధర్మం, నిజమైన మతం.

– గౌతమ బుద్ధుడు.



www.Trb Tnpsc.com

వ్యాకరణం

విభాగం 3

# 3.4 విరామ చిహ్నాలు

అర్థవంతంగా చదవడానికి, రాయడానికి, ఉపయోగపడే గుర్తులే 'విరామ చిహ్నాలు'. విరామం అంటే ఆపడం. చిహ్నం అంటే గుర్తు. విరామ చిహ్నాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

1. పూర్ణ బిందువు (Full stop).
2. వాక్యాంశ బిందువు (Comma) ,
3. అర్ధబిందువు (Semi colon) ;
4. అనుకరణ చిహ్నాలు (Quotation marks) " "
5. ప్రశ్నార్థకం (Question marks) ?
6. ఆశ్చర్యార్థకం (Exclamatory marks) !
7. కుండలీకరణం (Bracket) ( )

**1. పూర్ణ బిందువు (.)**

వాక్యం పూర్తి అయినట్లుగా సూచించడానికి బిందువు పెడతారు.

**2. వాక్యంశ బిందువు (,)**

చెప్పవలసిన అంశం ముగిసే ముందు, అసమాపక క్రియలను వాడి వాక్యం రాస్తున్నప్పుడు 'కామా' ఉపయోగిస్తారు.

ఉదా: వనజ, సరళ అంగడికి వెళ్ళి, వస్తువులు కొని, ఇంటికి వచ్చారు.

**3. అర్ధ బిందువు: (;)**

ఒక పెద్ద వాక్యంలో భాగంగా ఉండే చిన్న వాక్యాల చివర అర్ధబిందువు వస్తుంది.

ఉదా: చదివినంత మాత్రాన సంస్కారం కలుగదు; చదువు చదివి కూడా కొందరు మూర్ఖులుగా ఉన్నారు.

**4. అనుకరణ చిహ్నాలు (తలకిందు కామాలు) (" ")**

ఒక్కరన్న మాటను ఇంకొకరికి చెపుతున్నప్పుడు, సంభాషణల్ని రెండేసి తలకిందు కామాలలో ఉంచుతారు.

ఉదా: "ధర్మో రక్షితి రక్షితః" – అని వేదం చెపుతుంది.

**5. ప్రశ్నార్థకం (?)**

ఏదైనా విషయాన్ని గురించి ఎదుటివారిని ప్రశ్నించేటప్పుడు ఆ వాక్యం చివర ఈ ప్రశ్న గుర్తును (?) ఉపయోగిస్తారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

ఉదా: రాముా! నీవేం చేస్తున్నావు?

దీపికా! నీవేం చదువుతున్నావు?

6. ఆశ్చర్యార్థకం (!)

ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని, భయాన్ని, వింతను తెలిపే పదాల చివర ఈ గుర్తు (!) ఉపయోగిస్తారు.

ఉదా: ఆహా! తాజ్‌మహల్ ఎంతో సుందరంగా ఉంది కదా!

7. కుండలీకరణం ( )

భాషా పదాల వివరణ ఇవ్వడానికి ఇతర పదాలను తెల్పడానికి ఈ కుండలీ కరణం వాడుతారు.

ఉదా: డబ్బులున్నవారు లోహవిహంగం (విమానం)లో విహరిస్తారు.



www.Trb Tnpsc.com

విభాగం 4

పద్యభాగం

## 4.1 పుష్పవిలాపం

జంధ్యాల పాపయ్యశాస్త్రి

అభ్యసన లక్ష్యాలు

- పూల మనోభావనను తెలుసుకోవడం
- కరుణశ్రీ పద్యాలలోని మాధుర్యాన్ని తెలుసుకోవడం

కవి పరిచయం



కవి : జంధ్యాల పాపయ్యశాస్త్రి

కాలం: 4-8-1912 నుండి 21-06-1992

ఇతర రచనలు: విజయశ్రీ, ఉదయశ్రీ, కరుణశ్రీ కావ్యాలు చాలా ప్రసిద్ధి పొందాయి. పద్య, గద్య, ఖండ కావ్యాలు, నాటికలు, నవలలు, బాలకథలు, వీరగాథలు, జీవిత చరిత్రలు, నీతి శతకాలు అనేకం రచించారు.

బిరుదులు : కవితా కళానిధి, కవికులాలంకార, అభినవపోతన

1.తే. చేతులారంగ నిన్ను పూజించు కొరకు
కోడి కూయంగనే మేలుకొంటి నేను
గంగలో మున్గి ధౌతవల్కలము గట్టి
పూలుగొనితేర నరిగితి పుష్పవనికి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net



2. ఉ. నే నొక పూలమొక్కకడ నిల్చి చివాలున కొమ్మ వంచి గో
రానెడు నంతలోన విరులన్నియు జాలిగ నోళ్ళువిప్పి 'మా
ప్రాణము తీతువా' యనుచు బావురుమన్నవి క్రుంగిపోతి నా
మానసమం దెదో తళుకుమన్నది పుష్పవిలాప కావ్యమై.

3. తే. తల్లి యొడిలోన తలిరాకు తల్పమందు
ఆడుకొను మమ్ములను బుట్టలందు చిదిమి
అమ్ముకొందువా! మోక్ష విత్తమ్ము కొరకు
హృదయమే లేని నీ పూజలెందుకోయి?



www.Trb Tnpsc.com



4. తే. జడమతులమేము, జ్ఞానవంతుడవు నీవు
బుద్ధి యున్నది భావసమృద్ధి గలదు
బండబారెగదోయి నీ గుండెకాయ
శివునికై పూయదే నాల్గు చిన్నిపూలు

5. తే. ఊలు దారాలతో గొంతుకురి బిగించి
గుండెలో నుండి సూదులు గ్రుచ్చి కూర్చి
ముడుచుకొందురు ముచ్చట ముదుల మమ్ము
అకట! దయలేనివారు మీ యాడువారు.

6. తే. గుండె తడిలేక సూనెలో వండిపిండి
అత్తరులు చేసి మా పేద నెత్తురులను
కంపు దేహాలపై గుమాయింపు కొరకు
పులుము కొందురు హంత! మీ కులమువారు.

**ఆలోచించండి - చెప్పండి?**

1. భారతదేశంలోని ప్రసిద్ధి చెందిన పుష్పాల ఉద్యానవనాలను పేర్కొనండి.



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

7.ఉ. అక్కట హాయి మేయు మహిషాసురులెందరో నాల్గు ప్రక్కలన్
ప్రక్కలమీద చల్లుకొని, మా పసి మేనులు పాదు కాళ్ళతో
ద్రొక్కుచు దొర్లి దొర్లి మఱురోజుదయానను వాడివత్తలై
రెక్కలు జారిపోన్ పరిహరింతురు మమ్ముల బెంటదిబ్బపై !

8.ఉ. మా వెలలేని ముగ్ధ సుకుమార సుగంధ మరంధ మాధురీ
జీవితమెల్ల మీకయి త్యజించి కృశించి నశించిపోయె, మా
యౌవన మెల్ల కొల్లగొని ఆ పయి చిపురుతోడ చిమ్ముమ
మ్మావల పారబోతురు గదా ! నర జాతికి నీతి యున్నదా!

9.తే. బుద్ధదేవుని భూమిలో పుట్టినావు
సహజమగు ప్రేమ నీ లోన చచ్చెనేమి
అందమును హత్య చేసెడి హంతకుండ
మైలపడిపోయెనోయి ! నీ మనుజజన్మ



10.తే. పూజలేకున్న బాబు నీ !పున్నెమాయె!
కోయబోకము మా పేద కుత్తుకలను
అకట చేసేత మమ్ముల హత్య చేసి
బాపుకొనబోవు ఆ మహా భాగ్యమేమి?

11.తే. ఇట్లు పుష్పాలు నన్ను చీవాట్లు పెట్టి
నట్లుగాన్ పూలుకోయ చేయాడ లేదు
ఏమితోచక దేవర కెరుకసేయ
వట్టి చేతులతో ఇటు వచ్చినాను.



www.Trb Tnpsc.com

భావాలు:

1. ఓ స్వామీ! నిన్ను చేతులారా పూజించాలనుకొన్నాను. కోడి కూయటంతోనే నిద్రలేచి, గంగా నదిలో స్నానం చేసి ఉతికిన బట్టలు ధరించాను. తోటలోకి పూలకోసం వెళ్ళాను.

2. ఓ స్వామీ! నేను పూలమొక్క దగ్గర నిలుచుని ఒక్కసారిగా కొమ్మను వంచి గోటితో పువ్వుని తుంచబోయాను. పూలన్నీ జాలిగా తమ నోళ్ళు తెరచి మా ప్రాణాలను తీస్తావా? అంటూ బిగ్గరగా ఏడ్చాయి. నేను బాధతో కుంగిపోయాను. ఆ సమయంలో నా మనసులో మెదిలిన మెరుపులాంటి భావాలు పుష్పవిలాప కావ్యమయింది.

3. తల్లిలాంటి మొక్క ఒడిలో చిగురుటాకు పరుపు మీద ఉండి ఆడుకొంటూ ఉంటాం. అలా స్వేచ్ఛతో ఉన్న మమ్మల్ని కోసి బుట్టలోనింపి మోక్షమనెడి సంపద కోసం మీరు అమ్ముకొంటారు. మా బాధను అర్థంచేసుకొనే మనసులేని నీ పూజలు ఎందుకు?

4. మేము తెలివిలేని వారం. మరి నీవు తెలివిగలవాడివి. నీకు మనసున్నది. దానికి ఆలోచించే సామర్థ్యం ఉంది. అన్నీ ఉండి కూడా నీ మనసు బండలాగా మారిందా!

5. దారంతో మా గొంతుల్ని బంధిస్తారు. సూదులతో గుచ్చి దండగా మారుస్తారు. ఆ దండల్ని అందమైన జడల్లో అలంకరించుకొంటారు. ఈ ఆడవారికి కూడా మా పై ఏ మాత్రం దయలేదు కదా!

6. మమ్మల్ని నూనెలో వేసి వండి పిండి, బలహీనులమైన మా రక్తాన్ని అత్తరులుగా మారుస్తారు. వాటిని సువాసన కొరకు మీ కంపు కొట్టే శరీరాలపై పూసుకొంటారు. ఇది న్యాయమేనా?

7. అయ్యో! విలాస జీవితం గడిపే రాక్షస స్వభావులెందరో ఉన్నారు. వాళ్ళు పరుపుల మీద నాలుగు వైపులా మమ్మలను చల్లుకుంటారు. మా లేత శరీరాలను కాళ్ళతో తొక్కుతారు. మా పై దొర్లుతారు. మరుసటి రోజు ఉదయాన మేము వాడి వత్తలై పోయి రేకులు జారిపోయి ఉంటాం. అటువంటి మమ్మలను పెంటదిబ్బలపై పడేస్తారు.

8. విలువైన, అమాయకమైన, కోమలమైన, పరిమళ భరితమైన మామధుర జీవితాలు మీ కోసం త్యజింపబడి, కృశించి నశించాయి. మా యౌవనాన్ని కొల్లగొట్టి, అటు తర్వాత చీపురలతో మమ్మల్ని ఊడ్చి పడేస్తారు. అసలు మనుష్యజాతికి నీతి అనేది ఉందా?

9. అహింసను, కరుణను బోధించి, ఆచరించి చూపిన బుద్ధుడు జన్మించిన భరత భూమిలో పుట్టావు. అలాంటి భూమిలో పుట్టిన నీలో సహజంగా ఉండవలసిన కరుణ, ప్రేమ లోపించాయా? మమ్మల్ని మా అందాల్ని నశింపజేస్తున్నావు. దీనితో నీ మానవ జన్మమే వ్యర్థమవుతుంది కదా!

10. నీవు పూజ చేయనంత మాత్రాన ఏ నష్టం వాటిల్లదు. దానికై మాలాంటి బలహీన ప్రాణుల గొంతుపిసికి చంపవద్దు. అలా మమ్మల్ని నీ చేతులారా చంపి, నీవు పొందే గొప్ప ప్రయోజన మేమిటి?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

11. ఓ స్వామి! ఈ విధంగా పూలు నాతో కఠినంగా మాట్లాడినట్లుగా నా మనసుకు తోచింది. అప్పుడు పూలుకోయడానికి నాకు చేయి రాలేదు. ఏమి చేయాలో అర్థంకాక నీకు చెప్పాలనుకొన్నాను. అందుకే వట్టి చేతులతో ఇలా వచ్చాను.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. మేలుకొను = నిద్ర నుండి లేచు
2. ధౌత = తెల్లని
3. వల్కలం = నారబట్ట
4. చివాలున = హఠాత్తుగా
5. విరులు = పువ్వులు
6. సుగంధం = మంచి పరిమళం
7. జడమతులు = మందకొడియైన బుద్ధికలవారు
8. తలిరాకు తల్పం = చిగురుటాకు అనే శయ్య

### II. వ్యతిరేక పదాలు

1. పుణ్యం × పాపం
2. జ్ఞానం × అజ్ఞానం
3. దయ × నిర్దయ
4. పుట్టడం × గిట్టడం
5. భాగ్యం × నిర్భాగ్యం
6. కంపు × సువాసన



www.Trb Tnpsc.com

### III. ప్రకృతి - వికృతి

1. భాగ్యం - బాగ్గెం
2. జట - జడ
3. దైవం - దయ్యం
4. యౌవనం - జవ్వనం
5. హృదయం - ఎద, ఎడద
6. పుణ్యం - పున్నెం

### IV. సొంతవాక్యాలు

1. మహాభాగ్యం -
2. మనుజజన్మ -
3. సుగంధం -
4. పున్నెమాయె -

### V. విడదీసి రాయండి

1. చేతులారంగ =
2. మహిషాసురులు =
3. బుట్టలందు =
4. విరులన్నియు =
5. విశ్వాత్ముడు =

### VI. ప్రశ్నలు

1. భక్తుడితో పుష్పాలు ఏమని అన్నాయి?
2. పుష్పాలను మానవులు ఎలా బాధపెడుతున్నారు?
3. పూలను కాళ్ళతో త్రొక్కేవాళ్ళు ఎలాంటివారు?
4. పూల యౌవనం ఎవరికొరకు త్యజింపబడుతుంది?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

### VII. విద్యార్థులకు సూచన


1. పుష్పవిలాప పద్యాలను రాగయుక్తంగా పాడండి.


### VIII. ఉపాధ్యాయులకు సూచన

1. కరుణశ్రీ ఇతర రచనలను విద్యార్థులకు పరిచయం చేయండి.

### ప్రణాళికా పని

పదం చివరి అక్షరంతో ప్రారంభమయ్యే పదాలను రాయండి.






www.Trb Tnpsc.com

గద్యభాగం

విభాగం 4

## 4.2 లేఖ

అభ్యసన ఫలితాలు

- లేఖ ద్వారా సామాజిక అంశాలను ఎలా వెల్లడించాలో తెలుసుకోవడం.
- లేఖ స్వరూప స్వభావాల్ని తెలుసుకోవడం.

(ఇది ఒక లేఖ. లేఖ అంటే రచింపబడేది అని అర్థం. ఆధునిక సాహిత్యంలో లేఖకు ఎంతో ప్రాముఖ్యముంది. లేఖలో కేవలం వ్యక్తిగత విషయాలను చెప్పడం కోసమే కాకుండా సామాజికాంశాలను కూడా వెల్లడించడానికి వీలవుతుంది. ప్రస్తుత లేఖలో రామాపురం ప్రజలు సాగిస్తున్న సమర్థ జీవనం కనిపిస్తుంది.)






kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

తేది :
స్థలం :

రామాపురం గ్రామ అధ్యక్షులకు నమస్కారం!

నేను మా పాఠశాల పని నిమిత్తం మీ గ్రామంలో పది రోజులున్నాను. ఆ సమయంలో నేను మీరు చేస్తున్న కృషిని గమనించే అవకాశం కలిగింది.

ముఖ్యంగా, నీటి వనరులను సంరక్షించుకోవడంలో మీరు చేపట్టిన పద్ధతులు నన్ను ఆకర్షించాయి . కొళాయిల్లో వచ్చే నీటిని ఎక్కడా ఎవరూ దుబారా చేయడం లేదు. నీళ్ళు పట్టుకున్న వెంటనే కొళాయి మూసి వేస్తున్నారు. ఒక్క చోటే కాదు. గ్రామమంతటా ఆ జాగ్రత్త కనిపించింది. దీని వల్ల నీరు వృథాగా పోదు.

పంట పొలాల్లో చాలాచోట్ల 'బిందు వ్యవసాయం' (డ్రిప్ఇరిగేషన్) చేపట్టారు. నీటి వాడకంలో జాగ్రత్త చూపి, ఉన్న నీటినే సమర్థవంతంగా వాడుకుంటున్నారు.

నేనొక గ్రామస్థుడితో మాట్లాడాను. అతడు చెప్పిన సమాచారం ప్రకారం, ప్రతి సంవత్సరం వానకాలానికి ముందు నెలల్లో చెరువుల పూడికలు తీస్తున్నారు. చెరువుల గండ్లు సరిచేసుకుంటున్నారు. దీనితో వాన నీరు వృథా కాకుండా నిల్వవుంటుంది. గ్రామ ప్రజలకు, గ్రామంలోని పంట పొలాలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. గండి తెగిపోయే పరిస్థితి రాకుండా ఉంటుంది.

ఇంకొక ఆసక్తికరమైన అంశాన్ని మీ గ్రామంలో గమనించాను. ఎక్కడైనా కొళాయి పైపులో సమస్య ఏర్పడి నీళ్ళు వృథాగా పోతుంటే గ్రామస్థులు ఒకరికోసం ఎదురుచూడకుండా తామే ముందుకువచ్చి వెంటనే సరిచేసుకుంటున్నారు. దీనివల్ల రోజుల కొద్ది నీరు వృథా కావడమన్న ప్రమాదం తప్పింది. ప్రతి ఇంటి ముందు వర్షపునీటిని సంరక్షించే ఇంకుడు గుంటలు త్రవ్వారు. ఇది భూగర్భ జలాల స్థాయిని పెంచి, నీటి సమస్యను చాలావరకు నివారిస్తుంది.

నేను పని నిమిత్తం ఊళ్ళు తిరుగుతూ ఉంటాను. మీ గ్రామం చూశాక నాకు చాలా సంతోషం కలిగింది. మీరు చేస్తున్న కృషికి అభినందనలు తెలుపుతున్నాను. మీలాగే అందరూ ఇలాంటి జాగ్రత్తలను చేపట్టగలిగితే నీటి వనరులను సంరక్షించుకోవడం సులభసాధ్యమవుతుంది. భావితరాలకు నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త వహించడం మనందరి కనీస బాధ్యత.

ఇట్లు.

హనుమంతరావు టీచర్
16/94, టీచర్స్ కాలనీ,
కోడంబాకం,
చెన్నై - 54.



www.Trb Tnpsc.com

## అభ్యాస వేదిక

### I. అర్థాలు:

| | | | |
|---|---|---|---|
| 1 | సంరక్షించుకోవడం | = | కాపాడుకోవడం |
| 2 | దుబారా | = | వ్యర్థం చేయడం |
| 3 | భూగర్భ జలమట్టం | = | భూమి లోపలి పొరల్లోని జలమట్టం |

### II. ప్రకృతి = వికృతి

| | | | |
|---|---|---|---|
| 1 | సంతోషం | = | సంతసం |
| 2 | భూమి | = | బూమి |

### III. కలిపి రాయండి:

| | | | | |
|---|---|---|---|---|
| 1 | ఇంక | + | ఒక | = |
| 2 | పది రోజులు | + | ఉన్నాను | = |
| 3 | నేను | + | ఒక | = |

### IV. జతపరచండి

| | | | |
|---|---|---|---|
| 1 | పంట పొలాలు | - | పూడిక |
| 2 | చెరువులు | - | చేయరాదు |
| 3 | నీటిని వృథా | - | ఇంకుడు గుంటలు |

### V. ప్రశ్నలు

1. కొళాయి నీటి గురించి గ్రామస్థులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?
2. చెరువులలో నీరు నిలవుండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
3. ఇంకుడు గుంటల ప్రయోజనాలేమిటి?

### VI. విద్యార్థులకు సూచన

1. మీ ఇంట్లో చేసిన వర్షపు నీటి సేకరణ గురించి వివరిస్తూ మీ మిత్రునకు /మిత్రురాలికి లేఖ రాయండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## VII. ఉపాధ్యాయులకు సూచన

1. మీ పాఠశాలలో వర్షపు నీటిని ఎలా సేకరించాలో, ఇంకుడు గుంటలను ఎలా చేయాలో విద్యార్థులకు వివరించి వారిచే చేయించండి.

### ప్రణాళికా పని

కింది చక్రంలోని ఒక్కొక్క పదాన్ని మీ సొంత వాక్యంలో ప్రయోగించి రాయండి.

1. కొళాయి - నేను ఎక్కడైనా నీరు వృథాగా పోతుంటే కొళాయిని కట్టేస్తాను.
2. చెట్లు -
3. నీళ్ళు -
4. చెరువు -
5. గ్రామం -
6. సంరక్షణ -
7. కాలుష్యం -
8. వర్షం -



www.Trb Tnpsc.com

ఉపవాచకం

విభాగం 4

# 4.3 పరమానందయ్య శిష్యులు



పరమానందయ్యకు అమాయకులైన పన్నెండు మంది శిష్యులు ఉన్నారు. ఒకరోజు ఆ శిష్యులందరూ పక్క ఊరికి పోవలసి వచ్చింది. తిరుగు ప్రయాణం అయ్యేసరికి చాలా చీకటి పడింది. ఆ ప్రయాణంలో ఒక వాగును దాటాల్సి వచ్చింది. శిష్యులందరికీ వాగును చూడగానే భయం కలిగింది, "ఎలా దాటాలి!" అని కాలుగాలిన పిల్లుల్లా అటు ఇటూ తిరగసాగారు. వారిలో ఒక శిష్యుడు "ఒరేయ్! ఇప్పుడు రాత్రి అయ్యిం కదా! వాగు దినమంతా ప్రవహించి అలిసిపోయి ఉంటుంది. అది నిద్రపోయే సమయం చూసి మనం దాటుదాం"అన్నాడు."మరి వాగు నిద్రపోతున్నదో! లేదో! ఎలా తెలుస్తుందిరా?" అని ఇంకొక శిష్యుడు అన్నాడు. "ఓహో! అదెంత పని? నేను చిటికెలో కనిపెడతా చూడు" అని వాగు దగ్గరికి వెళ్ళాడొక శిష్యుడు.

పారుతున్న వాగు నిద్రపోతున్నదో! లేదో ఆ శిష్యునికి తెలియలేదు. మండుతున్న కట్టెను ఒకదానిని తీసుకొని వాగులో ముంచాడు, "సుయ్"మని చప్పుడుతో కట్టె ఆరిపోయింది. ఆ చప్పుడుకు వాడికి భయం వేసింది."వాగుకు ఏం పని మిగిలిందో ఏమో! నిద్రపోలేదు. తెలివితోనే ఉంది!" ఉరుక్కుంటూ వచ్చి చెప్పాడు.

"ఒరేయ్! నేను వాతలు పెట్టానని కోపం వచ్చి వాగు నా మీద పగబడుతుందో ఏమో!" అని భయపడసాగాడు."ఏం కాదురా! మన గురువుండగా మనకేం భయం" అన్నాడు ఇంకొక శిష్యుడు.మరి కొంతసేపయ్యాక వేరొక శిష్యుడు వాగు నిద్రపోతున్నదో! లేదో! చూసివస్తానని వెళ్ళాడు.వాగును చూసి, తిరిగి



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

వచ్చాడు. "ఒరేయ్! వాగు నిద్రపోతుందిరా!" అన్నాడు ఉత్సాహంగా. "ఎలా కనిపెట్టావురా!" అని శిష్యులలో ఒకడు అడగ్గానే "అదే కట్టెను పట్టుకుని నీటి అంచునా అటు ఇటూ తిప్పి, ఒక్కసారిగా నీళ్ళలో ముంచాను, వాగు కిక్కురుమనలేదు. అంటే వాగు నిద్రపోతున్నట్లే కదా!" అన్నాడు.

మరి మన అలికిడికి వాగుకు తెలివి వస్తే?" భయంగా అన్నాడొకడు. పరమానందయ్య శిష్యుల్లో ఒకడు అందరికీ ధైర్యం చెప్పి వాగు దగ్గరకు తీసుకొచ్చాడు. వాళ్ళు వాగులోకి దిగబోతూ "అమ్మో! వాగులో మునిగిపోతామేమో" అంటూ భయపడ్డారు. "మనం ఒకరి చేయి ఒకరం పట్టుకొని వాగు దాటుదాం" అన్నాడొకడు. "సరే" అన్నారు. అందరూ కలిసి వాగును దాటారు. శిష్యుల్లో ఒకరికి "అందరం వాగు దాటామా?" అన్న అనుమానం వచ్చింది. "ఒరేయ్! మీరంతా వరుసలో నిలబడండి, నేను లెక్కపెడతా" అన్నాడు. అందరూ వరుసగా నిలబడ్డారు.

"ఒకటి, రెండు, మూడు ....... పదకొండు ఓరేయ్! పదకొండు. ఒరేయ్! పదకొండు మంది మాత్రమే ఉన్నాం. వాగు పగబట్టి ఒకర్ని మింగేసిందిరోయ్!" అన్నాడు ఏడుపుగొంతుతో ....."ఏదీ నేను లెక్కపెడతా" అంటూ శిష్యులంతా ఒకరి తర్వాత ఒకరు లెక్కపెట్టారు. ఎన్నిసార్లు లెక్కపెట్టినా సంఖ్య పదకొండే వచ్చింది. "అవును రా! నిజంగానే మనలో ఒకరిని వాగు మింగిందిరా!" అంటూ భోరు భోరున ఏడుస్తూ గురువు దగ్గరకు వెళ్ళారు. జరిగిన విషయం చెప్పి మళ్ళీ భోరున విలపించారు.

పరమానందయ్య అందరినీ తేరిపార చూశాడు. శిష్యులను మళ్ళీ లెక్క పెట్టమన్నాడు. ఒక్కొక్కడు లెక్క పెడితే మళ్ళీ పదకొండే వచ్చింది. శిష్యులు చేసిన తప్పును గురువు గుర్తించాడు. ఆ తర్వాత ఏం జరిగి ఉంటుందో ఊహించండి.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. పరమానందయ్య శిష్యులు ఎంతమంది? ఎలాంటి వారు?
2. వాగు నిద్రపోతోందని పరమానందయ్య శిష్యులు ఎందుకన్నారు?
3. పరమానందయ్య శిష్యులు వాగును ఎలా దాటాలని నిర్ణయించుకున్నారు.
4. పరమానందయ్య శిష్యులు ఏడుస్తూ గురువు దగ్గరికి ఎందుకెళ్ళారు?

**సూక్తి:**

నదులు మనకు జీవనాధారం మనం వాటిని కాలుష్యం చేయకుండా కాపాడుకోవాలి.



www.Trb Tnpsc.com

విభాగం 4

వ్యాకరణం

# 4.4 పారిభాషిక పదాలు

1. ద్రుతం
2. ద్రుత ప్రకృతికం
3. కళలు

**1. ద్రుతం:** 'న'కారాన్ని "ద్రుతం' అని అంటారు. ఇది పొల్లు నకారంగా (న్) కూడా ఉండవచ్చును.

న, ని, న్, ను

ఉదా॥ అందున్, అతను, చేయుచున్.

**2. ద్రుత ప్రకృతికం:** 'ద్రుతం' అంతమందు (పదం చివర) గల పదాలను ద్రుత ప్రకృతికమని అంటారు.

ఉదా॥ వెళ్ళెన్, చూసెను, వచ్చెను, పెట్టెను.

**3. కళలు:** ద్రుత ప్రకృతికం కాని పదాలను "కళలు" అంటారు.

ఉదా॥ భీముడు, విష్ణువు, గోడ, మేడ.

### ప్రణాళికా పని

కింది గడులలో ఉన్న ద్రుత ప్రకృతిక పదాలను, కళలను గుర్తించి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| వు | దీ | అ | న్న | డి |
| వే | రు | వె | మ్మ | కొ |
| మ | న్న | గు | న | లు |
| న | చి | అ | ల | వు |
| కొ | ల | ను | వ | న్నె |

1. అన్న
2.
3.
4.
5.
6.
7.
8.
9.
10.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Trb Tnpsc.com

పద్యభాగం

విభాగం 5

# 5.1 చూడామణి ప్రదానం

గోనబుద్ధారెడ్డి

**అధ్యయన లక్ష్యాలు:**

- తెలుగులో మొదటి రామాయణం రంగనాథ రామాయణమని తెలుసుకోవడం.
- రంగనాథ రామాయణం ద్విపద ఛందస్సులో రాయబడిందని తెలుసుకోవడం.

**కవి పరిచయం:**

కవి : గోనబుద్ధారెడ్డి

కాలం : 13వ శతాబ్దం

రచనలు: రంగనాథ రామాయణం

**పాఠ్యభాగ నేపథ్యం**

రావణాసురుడనే రాక్షసుడు సీతాదేవిని అపహరిస్తాడు. శ్రీరాముడు లక్ష్మణునితో కలిసి సీతాన్వేషణకు బయలుదేరగా వారికి మార్గమధ్యంలో కిష్కిందలో సుగ్రీవునితో పరిచయం ఏర్పడుతుంది. వానరులు శ్రీరామునికి సహాయం చేస్తాయి. అందులో హనుమంతుడు చాలా బలవంతుడు. సముద్రాన్ని తన శక్తి సామర్థ్యాలతో దాటి లంకలో ప్రవేశించి అక్కడ సీతను కనుక్కొంటాడు. హనుమంతుని పరాక్రమాన్ని వర్ణించి సీతాదేవి నమ్మకాన్ని పొందడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

ఈవు విచారింప ఇసుమంత గాని
లేవు; సముద్రమే లీల దాటితివి?

ఆరూఢ బల విక్రమాస్పతంబయిన
నీ రూప మెట్టిదో నిజముగా జూపు;

ఏను నీ నిజరూపమేర్పడ జూచి
కాని నా తలమానికము నీకు నీయ

అనిన ఆ హనుమంతుదాకాశమె
తన మేను నిండ ఉద్దండుడై పెరిగి,

**ఆలోచించండి - చెప్పండి?**

1. వాయుపుత్రుడని ఎవరిని అంటారు?
2. సీత హనుమంతునికి ఇచ్చిన భూషణం ఏమిటి?





అతి భీషణాకరుడగుచు నిల్చినను
అతివ చిత్తంబున అతిభీతి పొంది

"అసమాన గాత్ర! ఓ అంజనాపుత్ర!
విసుమాన మీ రూప వెసదాచు" మనుచు

హనుమంతు గొనియాడి, అతని దీవింప,
తన విశ్వరూపంబు తడజూచి సురలు

వినుతింప అది దాచు వెన్నుండు వోలె
అనిలజుండంతలో అలతియై నిలిచె;

నిలిచిన హనుమంతు నెమ్మియై చేర
బిలిచి, లోకొంగున బిగియంగ ముడిచి

యున్న శిరోరత్న మొయ్యన విడిచి
అన్నాతి ప్రీతిమై అపుడొసంగుటయు,

వనిత శిరోమణి వలనొప్ప అంది
కొని, మ్రొక్కి సీత వీడ్కొని వేడ్కనరిగె.

**సారాంశం:**

" నిన్ను చూస్తే సామాన్యుడిగా కనబడుతున్నావు సముద్రాన్ని ఏ విధంగా దాటావు? చాలా బలపరాక్రమాలు కలిగిన నీ అసలు రూపం ఏమిటో చూపు. నేను నీ నిజరూపాన్ని చూసిగాని నా శిరోభూషణాన్ని నీకు ఇవ్వను" అని సీత పలుకగా, హనుమంతుడు ఆకాశం దాకా తన శరీరాన్ని పెంచి భయం కలిగే విధంగా మహాకాయుడై నిలువగా, అది చూసి భయపడిన సీత సాటిలేని శరీరం కలవాడా! ఓ అంజనా పుత్రుడా! వేగంగా పెరిగిన నీ రూపం ఆశ్చర్యాన్ని గొల్పుతోంది" అంటూ హనుమంతున్ని మెచ్చుకొని, అతన్ని దీవించింది.

తన విశ్వరూపాన్ని చూసి భయపడిన దేవతలు వేడుకొనగా తిరిగి తన నిజరూపాన్ని పొందిన శ్రీమహా విష్ణువు లాగా వాయుపుత్రుడు వెంటనే తన నిజరూపంలో నిలవగా, సీత హనుమంతున్ని దగ్గరకు పిలిచి తన చీర కొంగున ముడివేసి ఉన్న శిరోభూషణాన్ని తీసి ప్రేమతో ఇవ్వగా, హనుమంతుడు దానిని అందుకొని ఆమెకు మొక్కి, సీత నుండి వీడ్కోలు తీసుకొని వెళ్ళాడు.

## అభ్యాస వేదిక

**I. అర్థాలు:**

1. చూడామణి = తలమానికం, శిరోమణి
2. ప్రదానం = ఇవ్వటం



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

3. భీషణం = భయంకరం

4. అలతి = కొంచెం, అల్పం

5. ఇసుమంత = చాలా తక్కువగా

6. అతివ = స్త్రీ

7. వెన్నుడు = విష్ణువు

8. సురులు = దేవతలు

9. అనిలజుడు = హనుమంతుడు

10. అరుగు = వెళ్ళు

## II. వ్యతిరేక పదాలు:

1. నిజం × అబద్ధం

2. భీతి × నిర్భీతి

3. సురులు × అసురులు

4. సామాన్యుడు × అసామాన్యుడు

5. దేవతలు × రాక్షసులు

## III. ప్రకృతి - వికృతి

1. ఆకాశం - అకసం

2. ఆశ్చర్యం - అచ్చెరువు

3 సముద్రం - సంద్రం

## IV. కింది పదాలను విడదీసి రాయండి:

1. రూపమెట్టిదో -

2. అపుడొసంగుట -

3. రూపమేర్పడ -

4. భీషణాకారుడగుచు -

## V. సొంతవాక్యాలు రాయండి:

1. అసామాన్యుడు -

2. బలపరాక్రమాలు -



www.Trb Tnpsc.com

## VI. ప్రశ్నలు

1. సముద్రాన్ని అవలీలగా దాటింది ఎవరు?

2. హనుమంతుడు విశ్వరూపాన్ని ఎవరికి చూపించాడు?

3. తన వద్దకు వచ్చిన హనుమంతునితో సీత ఏమంది?

4. సీత హనుమంతునికి ఏమి ఇచ్చింది?

5. చూడామణి ప్రదాన పాఠ్యసారాంశం మీ మాటల్లో రాయండి.

## VII. విద్యార్థులకు సూచన:

1.రంగనాథ రామాయణాన్ని గురించి చదివి అందులో ఉన్న విషయాలను తెలుసుకోవడం

## VIII. ఉపాధ్యాయులకు సూచనలు:

1. తెలుగులో ఉన్న ఇతర రామాయణాల గురించి వాటిని రచించిన కవుల గురించి విద్యార్థులకు విశదీకరించి చెప్పండి.

## ప్రణాళికా పని

పదజాలం

1. కింది పట్టికను పరిశీలించండి. అందులో రాముని గుణగణాలకు సంబంధించిన పదాలున్నాయి. అయితే ఒక్కొక్క పదం రెండుగా విడిపోయింది. వాటిని కలిపి రాయండి. ఆ పదాల ఆధారంగా సొంత వాక్యాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| నీతి | ఆదర్శ | బొంకని | పాలకుడు | మయుడు |
| నిధి | ప్రాయుడు | సంధుడు | శరధి | దాన |
| భాగ్య | సత్య | పూర్య | వినోది | గుణ |
| పయోనిధి | వివేక | వినయ | కరుణా | సంపన్నుడు |

ఉదా॥ నీతినిధి – నీతినిధియైన సర్పంచ్ వల్ల గ్రామానికి మేలు జరుగుతుంది.

2. హనుమంతుని గొప్పతనం తెలుసుకున్నారు కదా! అతని వీరత్వాన్ని గురించి తెలిపే కథలను, పద్యాలను సేకరించండి. మీ పాఠశాలలో ప్రదర్శించండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

గద్యభాగం

విభాగం 5

# 5.2 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ

**అధ్యయన లక్ష్యాలు:**

- ఉపాధ్యాయ దినోత్సవ చరిత్రను తెలుసుకోవడం.
- ఆదర్శప్రాయమైన దేశభక్తి కలిగిన నాయకులను గూర్చి తెలుసుకోవడం.



శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న జన్మించాడు. ఇతని జన్మస్థలం తమిళనాడు రాష్ట్రంలోని తిరుత్తణి. రాధాకృష్ణ తండ్రి రామస్వామి అయ్యర్, తల్లి సీతమ్మ. తండ్రి ఒక జమిందారిలో తాసిల్దార్. రామస్వామి సంస్కృత, తెలుగు భాషల్లో గొప్ప పండితుడు కావడం చేత రాధాకృష్ణ కూడా గొప్ప తెలివి గల మేధావిగా రూపొందాడు. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, వేలూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగు చోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందారు. రాధాకృష్ణకు తన పదిహేనవ ఏట శివగామి పద్మమ్మగారితో వివాహం జరిగింది. బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు గలవాడైన విద్యార్థిగా, మనస్తత్వ శాస్త్రం పై చేసిన ఉపన్యాసాలు అందరినీ అలరించేవి.

ఇతడు 21 సంవత్సరాలైనా దాటని వయసులో క్రీ.శ. 1911వ సంవత్సరం మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రొఫెసర్ అయ్యారు. విద్యార్థులు ఇతని పట్ల అత్యంత గౌరవ మర్యాదలు ప్రదర్శించేవారు. రాధాకృష్ణ అనేక తత్వశాస్త్ర గ్రంథాల్ని చదివి భారతీయ తత్త్వం గురించిన సత్యాన్ని తెలుసుకున్నాడు. తత్త్వశాస్త్రంలో అతని ప్రతిభను విని మైసూరు విశ్వవిద్యాలయం అతనిని ప్రొఫెసర్‌గా నియమించింది. ఆయన ఉపన్యాసాలను ఎంతో శ్రద్ధగా వినేవారు విద్యార్థులు.

రాధాకృష్ణ తన ఉపన్యాసాల్లో విద్యార్థుల్ని ఉద్దేశించి "విద్య సర్వసంపదలకు నిలయం. ప్రతి పౌరుడూ దేశం మనకేమి చేసింది? అని ఆలోచించక దేశానికి మనమేం చేశాం? అని గుర్తించి దేశ సేవ చేయాలి. అప్పుడు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది. దేశంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లి విరుస్తాయి" అని వారిని ఉత్తేజపరిచేవాడు. రాధాకృష్ణ కృషి ఫలితంగా 1916వ సం॥ రాజమండ్రి కళాశాలలో పదోన్నతి లభించింది. తరువాత 1924లో కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవిని పొందారు. కలకత్తా వెళ్ళాలని నిశ్చయించుకొనప్పుడు ఆయన ఇంటిముందు గుర్రపు బండి సిద్ధంగా ఉంది. ఈ విషయం తెలుసుకొన్న విద్యార్థులు తమ అధ్యాపకునికి వీడ్కోలు



www.Trb Tnpsc.com

చెప్పడానికి విద్యార్థులు ఆయన ఇంటికి వచ్చారు. బండికి కట్టిన గుర్రాలను వదిలించారు. రైల్వేస్టేషన్ దాకా బండిని తామే లాక్కొని వెళ్ళారు. మైసూర్ వీధుల్లో ఊరేగించారు. అది విద్యార్థులకు ఆయన పట్ల ఉన్న ప్రేమకు సంకేతం. విద్యార్థుల భక్తిశ్రద్ధలను గమనించిన రాధాకృష్ణ కళ్ళు చెమ్మగిల్లాయి. అది గురుశిష్యుల హృదయానుబంధం. విద్యార్థులే స్వయంగా బండిని లాగి గురుభక్తిని చాటారు.

**ఆలోచించండి - చెప్పండి?**

1. సర్వేపల్లి రాధాకృష్ణగారు తన నివాస గృహాన్ని చరమదశలో ఏమి చేశారు?

కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా ఉన్నప్పుడు ఆయన "భారతీయ తత్త్వశాస్త్రం" అన్న గ్రంథం రాశారు. ఆ గ్రంథం విదేశీ పండితుల ప్రశంసలందుకుంది.

క్రీ.శ. 1931వ సంవత్సరం రాధాకృష్ణ "ఆంధ్ర విశ్వవిద్యాలయానికి "ఉపకులపతి"గా నియమింపబడ్డారు. ఆంధ్ర యూనివర్సిటీలో క్రీడలకు ముఖ్యత్వం కల్పించాడు. ఆటల పోటీలు ప్రారంభించి, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన బహుమతులు, ట్రోఫీలు, ధనం అందజేశాడు. క్రీడల వల్ల విద్యార్థుల్లో ఐక్యత చురుకుదనం పెరుగుతుందని ఆనాడే గ్రహించాడు. స్త్రీవిద్యకు అనేక ప్రోత్సాహాల్ని అందించాడు.

12-7-1949న మన భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాధాకృష్ణను రష్యా దేశపు రాయబారిగా నియమించాడు. రష్యా పరిపాలకుడు 'స్టాలిన్' ఒక విధమైన మనస్తత్వం గలవాడు. ఏ రాయబారితోనూ ఎక్కువ మాట్లాడడు. కానీ రాధాకృష్ణ కార్యానుసరణ, తెలివితేటలు స్టాలిన్‌ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్టాలిన్ రాధాకృష్ణతో అభిమానంగా మాట్లాడేవాడు. ఈ అభిమానం చేత స్టాలిన్ మన దేశానికి అధిక ప్రాధాన్యమిచ్చి సహాయ సహకారాల్ని అందించాడు. స్టాలిన్ రాధాకృష్ణను "మానవ సౌభాగ్యం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న మహానుభావుడు" అని శ్లాఘించాడు. స్టాలిన్‌తో రాధాకృష్ణ చేసిన మిత్రత్వం వల్ల భారత్‌కు ఎంతగానో మేలు జరిగింది. ఇందుకు సంతోషపడిన నెహ్రూ రాధాకృష్ణను ఉపరాష్ట్రపతి పదవి నిర్వహించవలసిందిగా కోరాడు. నెహ్రూ మాటను కాదనలేక రాధాకృష్ణ ఉపరాష్ట్రపతి పదవి చేపట్టాడు. ఆ పదవిలో 10సంవత్సరాల పాటు సేవలందించిన తర్వాత క్రీ.శ. 1962వ సంవత్సరం భారత రాష్ట్రపతి పదవి పదవిని అలంకరించాడు. రాధాకృష్ణ సేవలకు మెచ్చి భారత ప్రభుత్వం 1969లో దేశ అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" బిరుదును ప్రదానం చేసింది.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్య విలువ తెలుసుకున్న విద్యావేత్త. విద్య వల్ల మానవుడు సంపూర్ణ అభివృద్ధి చెందగలడు అని భావించి విద్యకు ఎనలేని ప్రాధాన్యత కల్పించాడు. పాఠ్య ప్రణాళికల్లో సులభతరమైన విషయాలను జోడించి అందరూ విద్యనభ్యసించడానికి దోహదపడ్డాడు. ఈయన ఒక ఆచార్యునిగా, రాయబారిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఎదిగారు. విద్యను ఎవరూ దొంగలించలేరు. విద్య జ్ఞానాన్ని ఇవ్వడమే కాకుండా జీవనోపాధిని కూడా కల్గిస్తుంది. ఒక దీపంతో అనేక దీపాలు వెలిగించవచ్చు. కానీ ఆ మొదటి దీపం కాంతిహీనం కాదు. అలాగే చదువు ఎంతమందికి పంచినా ఆ చదువు తరగదు ఇంకా పెరుగుతుంది. రాధాకృష్ణ తన ప్రసంగాలలో పేద విద్యార్థులు ఏ ఇబ్బంది లేకుండా విద్యనభ్యసించాలనే లక్ష్యంతో అనేక వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాడు. 'గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి' అన్న గాంధీ మాటల్ని నిజం చేసే విధంగా గ్రామ సేవకు వినియోగించే లాగా ప్రణాళికల్ని ఏర్పాటు చేశారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

ఇది ప్రస్తుతం జాతీయ సేవా పథకంగా పేరు గాంచినది. ప్రాథమిక విద్యను సులభంగా అందరికీ అందుబాటులో ఉండాలని ఆటల ద్వారా పాటల ద్వారా విద్యార్థులు అభ్యసించే విధంగా చర్యలు తీసుకొన్నాడు. వ్యాయామం, యోగ సాధన, సంగీతం, చిత్రలేఖనం మొదలైన ప్రక్రియల ద్వారా బోధించే విద్య మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ రకమైన విద్యాబోధనకు రాధాకృష్ణ తగిన ప్రణాళికల్ని రూపొందించి, ఆచరణలో ఉంచాడు. విద్యా వ్యాప్తికై అహర్నిశలు కృషి చేశాడు. అందువల్లనే రాధాకృష్ణ జన్మదినమైన సెప్టెంబర్ 5వ తేదిన 'ఉపాధ్యాయ దినోత్సవం'గా కొనియాడుతున్నారు. రాధాకృష్ణ పేరుతో మన ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేస్తున్నది. ఉత్తమ ఉపాధ్యాయులకు పతకం, ప్రశంసా పత్రం బహూకరిస్తుంది.

నెహ్రూ రాధాకృష్ణగారిని "నవనాగరికత నాయకుడని" అభివర్ణించడం జరిగింది. రాజకీయ నాయకులు ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నాడు. భాష, జాతి, కులం, మతం ప్రాంతం మొదలైన విభిన్న తత్వాల్ని వదిలి అందరం సమానం అన్న రాజ్యాంగ నిబంధనను పాటించాలి. జీవితం అంటే ఆదర్శానికి నిదర్శనంగా ఉండాలి. మంచి శీలం కలిగి సత్యధర్మాలను పాటించాలి అని తెలిపాడు.

ప్రపంచంలోని పలు విశ్వవిద్యాలయాలు వారిని గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. సుగుణ సంపన్నుడు మానవతామూర్తి తెలుగు కీర్తి దశదిశలా వ్యాపింప చేసిన మహనీయుడు రాధాకృష్ణ. మహామేథావిగా, గొప్ప వ్యక్తిగా, గొప్ప గ్రంథకర్తగా, తత్వవేత్తగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరు చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖింపబడింది. రాధాకృష్ణ అందుకే ప్రజల హృదయాల్లో అమరుడు, చిరస్మరణీయుడైనాడు. ఇతడి జీవిత చరిత్ర ఎందరికో స్ఫూర్తిదాయకం.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. గ్రంథాలు = పుస్తకాలు
2. పండితుడు = చదువరి
3. గౌరవం = ప్రేమ
4. జ్యోతి = వెలుగు
5. మేథావి = ప్రజ్ఞావంతుడు (ప్రతిభావంతుడు)
6. బుద్ధి = మతి
7. కులం = వంశం
8. పుట = పేజీ



www.Trb Tnpsc.com

### II. ప్రకృతి – వికృతి

1. సత్యం – సత్తెం
2. పుస్తకం – పొత్తం
3. కులం – కొలం
4. ఉపాధ్యాయుడు – ఒజ్జ

### III. కలిపి రాయండి

1. విద్య + ఆలయం –
2. జీవన + ఉపాధి –
3. సువర్ణ + అక్షరాలు –
4. దిన + ఉత్సవం –

### IV. ప్రశ్నలు

1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఎప్పుడు ఎక్కడ జన్మించారు? అతని తల్లిదండ్రులెవరు?
2. రాధాకృష్ణ విద్యాభ్యాసం గురించి రాయండి.
3. మైసూరు నుండి కలకత్తాకి రాధాకృష్ణ వెళ్ళేటపుడు విద్యార్థులు చూపిన భక్తి శ్రద్ధలను గూర్చి రాయండి.
4. ప్రధానమంత్రి నెహ్రూగారు రాధాకృష్ణకి ఇచ్చిన బాధ్యత లేవి?
5. రాధాకృష్ణ అలంకరించిన పదవులు ఏవి?

### V. విద్యార్థులకు సూచన

1. ఏకలవ్యుడు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు తమ గురువులను ఎలా గౌరవించారో తెలుసుకోండి.

### VI. ఉపాధ్యాయులకు సూచనలు

1. ప్రాచీనకాలంలో గురువుల ఆశ్రమాలలో విద్యార్థులు ఎలా చదువుకొనేవారో తెలియజేయండి.

## ప్రణాళికా పని

1. దేశం కోసం తన జీవితాన్ని త్యాగంచేసిన మహనీయుల చిత్రాలను సేకరించి అల్బమ్ తయారుచేయండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com


www.Padasalai.Net

www.Padasalai.Net

ఉపవాచకం

విభాగం 5

## 5.3 కాంచీపురం



భారతదేశం పుణ్యక్షేత్రాలకు నిలయం. క్షేత్రమనగా భూమి. పుణ్యక్షేత్రమనగా పవిత్రమైన భూమి అని అర్థం. ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం కాంచీపురం. తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లాలో కాంచీపురం కలదు. ఇది జిల్లా కేంద్రం. దీనికి మొదట కనకపురమని పేరు. రాను రాను అది కాంచనపురం, కాంచీపురం, కంచి, కంజిపురం అను పేర్లతో పిలువబడుతున్నది. కాంచీ అనగా మొలనూలు అని అర్థం. భారతదేశానికి ఈ పట్టణం నాభిస్థానం. శ్రీరామచంద్రుడు, అగస్త్య మహర్షి ఈ క్షేత్రాన్ని దర్శించారు. కంచికి చారిత్రక ఇతిహాసం కలదు. బ్రహ్మదేవుడు విష్ణువును గురించి యజ్ఞం చేసిన స్థలమిది. ఆ విష్ణువు బ్రహ్మదేవుని కోరికననుసరించి ప్రత్యక్షమై ఇచట కొలువైయున్నాడు. విష్ణువును సేవించు వారి సదుపాయానికై బ్రహ్మ విశ్వకర్మను రావించి ఒక అందమైన పట్టణాన్ని నిర్మించమని ఆజ్ఞాపించాడు. విశ్వకర్మ నిర్మించిన పట్టణమే కాంచీపురం. నేడు వ్యావహారికంలో ఈ పట్టణాన్ని కంచిగా పిలుస్తున్నారు.



www.Trb Tnpsc.com

ఈశ్వరుడు ఏకాంబరనాథుడు అను పేరుతో ఇచట కొలువైయున్నాడు. పంచలింగాలలో ఒకటైన పృథ్వీలింగం ఇచట గలదు. ఇది చోళ దేశాధిపతులకు ముఖ్య పట్టణం. చోళ ధర్మపాలుడు కంచిలో జన్మించాడు. ఇచట అనేక దేవాలయాలు వెలిశాయి. 9వ శతాబ్దంలో శ్రీ తిరుమంగాళ్వారు ఈ క్షేత్రాన్ని దర్శించాడు. శ్రీ శంకరాచార్యులు రామానుజాచార్యులు దిగ్విజయ యాత్రలో ఈ క్షేత్రాన్ని దర్శించి పీఠాలను ఏర్పరుచుకొన్నారు.

ఇది బుద్ధుని కాలంనాటికే ప్రాచుర్యం పొందింది. అశోక చక్రవర్తి అనేక స్థూపాలను స్థాపించాడు. చైనా యాత్రికుడైన "హుయాన్‌త్సాంగ్" 8వ శతాబ్దంలో ఈ క్షేత్రాన్ని దర్శించి దాని ఔన్నత్యాన్ని తెలిపాడు. ఈ పట్టణం దక్షిణ దేశానికి ముఖ్యమైన పట్టణంగా పేరుపొందింది. ఇక్కడ 108 శివక్షేత్రాలు ఉన్నాయి.

ఏకాంబరనాథుడున్న ప్రదేశాన్ని పెద్ద కంచి లేక శివకంచి అంటారు. విష్ణువు వెలసిన ప్రదేశం చిన్నకంచి అని పిలువబడుతుంది. ఈ పట్టణానికి రైలు మార్గం గలదు. ఇక్కడ బసచేయుటకు అనేక వసతులున్నాయి.

శ్రీశంకరాచార్యులు కాంచి కామకోటి పీఠాన్ని స్థాపించారు. వీరి తరువాత ఈ పీఠాన్ని అధిరోహించినవారు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాములు. నేడు వీరిని పెద్దస్వాములు అని పిలుస్తారు.

వీరు 1894 మే 20న దక్షిణాదిలోఉన్న విళుపురంలో జన్మించారు. వీరికి తల్లిదండ్రులు మొదట పెట్టిన పేరు స్వామినాథ. తన 13వ యేటనే సన్యాస దీక్షను తీసుకొని చంద్రశేఖరేంద్ర సరస్వతిగా పీఠాధిపతులయ్యారు. వీరు స్థాపించిన శంకర మఠం కంచికి మధ్యలో ఉంది. శ్రీ స్వామివారు దీనజనోద్ధరణకై పెక్కు సంస్థలను స్థాపించి సంస్కృత భాషా ప్రచారానికి వేదోద్ధరణకు కృషి చేశారు. ప్రజలు వీరిని సాక్షాత్భాగవత్ స్వరూపులని వేనోళ్ళ కొనియాడారు. వీరి వద్దనే జయేంద్ర సరస్వతులు, విజయేంద్ర సరస్వతులు శిష్యరికం చేశారు. వీరే ప్రస్తుతం శంకరమఠాధిపతులుగా జగద్విఖ్యాతిని పొందుతున్నారు.

కాంచీపురంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు అనేకాలున్నాయి. ఏకాంబరేశ్వర దేవాలయం, కామాక్షి అమ్మవారి దేవాలయం, కుమారస్వామి దేవాలయం, వామనస్వామి దేవాలయం, కచ్ఛపేశ్వరస్వామి దేవాలయం, వరదరాజస్వామి దేవాలయం మొదలైనవి ప్రసిద్ధి చెందినవి. ఇవికాక కాంచీపురంలో చిత్రవిచిత్రమైన విశేషాలను చూడవచ్చును. అవి నూరు స్తంభాల మండపం, సర్వతీర్థం, ఆమ్రవృక్షం, బంగారు బల్లి, వెండి బల్లి మొదలైనవి గలవు. అర్థశాస్త్రం ఇచ్చటనే జన్మించెను. సంగీత నిధియైన త్యాగరాజస్వామి ఈ క్షేత్రంపై అనేక కీర్తనలను రచించి గానం చేశాడు.

కాంచీపురం పట్టు చీరలకు, ఇత్తడి సామానులకు ప్రసిద్ధి చెందింది. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో ఇచ్చట దేవాలయాలలో ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలకు ప్రజలు తండోపతండాలుగా వస్తారు. కాంచీపురం వేదధర్మ ప్రచారానికి కేంద్రస్థానం. పురాణాలలో ఈ కాంచీపురాన్ని గూర్చి బహు విధాల ప్రస్తుతించబడింది. ఇక్కడి బ్రహ్మశాల దివ్యక్షేత్రమని వర్ణించబడింది. అందువలన "నగరేషు కాంచీ" అని ప్రఖ్యాతి చెందింది అనగా నగరాలలో కాంచీపురం శ్రేష్ఠమైనది అని అర్థం.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## అభ్యాస వేదిక

ప్రశ్నలు

1. కాంచీపురానికి ఉన్న ఇతర పేర్లను తెలపండి.
2. కాంచీపురానికి గల ఇతిహాస కథను రాయండి.
3. కాంచీపురాన్ని దర్శించి ప్రశంసించిన వారెవరు?
4. కామకోటి పీఠాధిపతులు ఎవరు? వారు చేసిన సేవ యెట్టిది?
5. కాంచీపురంలో చూడదగిన విశేషాలేవి?
6. 'నగరేషు కాంచీ' అని ఎట్లు ప్రఖ్యాతి చెందినది?

> సూక్తి:
> నీతి మాటలు వినడం ఎంతో ముఖ్యం వాటి ఆచరణ అంతకంటె ముఖ్యం



www.Trb Tnpsc.com

విభాగం 5

వ్యాకరణం

## 5.4 పారిభాషిక పదాలు

1. ద్విత్వం : ఒకే విధమైన రెండు హల్లుల కలయికను "ద్విత్వం" అంటారు. దీనినే ద్విరుక్తం అని కూడా అంటారు.

ఉదా॥ అక్క, చొక్కా అత్త, అవ్వ

2. సంయుక్తం: రెండు వేర్వేరు హల్లుల కలయికను 'సంయుక్తం" అని అంటారు.

ఉదా॥ సవ్య, పద్య, సూర్యుడు, రుద్రుడు.

3. ఔపవిభక్తికాలు: " ఇ, టి, తి" అనేవి ఔపవిభక్తికాలు. ఇవి విభక్తులకు ముందు చేరుతాయి/వస్తాయి.

ఉదా॥ ఇ – కాలు – కాలిని
టి – ఏరు – ఏటియందు
తి – గోయి – గోతిని

4. ఆమ్రేడితం: ద్విరుక్తం యొక్క పరరూపం ఆమ్రేడితం. ఒక పదం రెండు సార్లు పలికినపుడు , రెండవ సారి పలికినటువంటి పదాన్ని "ఆమ్రేడితం" అని అంటారు.

ఉదా॥ చివర+చివర=చిట్టచివర
రెండవసారి పలుకబడిన 'చివర' అనే పదాన్ని "ఆమ్రేడితం" అని అంటారు.
అడిగి+అడిగి=అడిగడిగి

ప్రణాళికా పని

మీరు చదివిన పాఠంలోని ద్విత్వాక్షర, సంయుక్తాక్షర పదాలను కింది పట్టికలో రాయండి.

| క్ర.సం | ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|---|
| 1. | కట్ట | ప్రజలు |
| 2. | | |
| 3. | | |
| 4. | | |
| 5. | | |
| 6. | | |



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

కింది నామవాచకాలకు ఇచ్చిన ఉపవిభక్తులు చేర్చి, ఔపవిభక్తికాలుగా మార్చి వాక్యాలు రాయండి. www.Padasalai.Net

ఉదా॥ చేయి+తి=చేతి - అతనికి చేతి నిండా పని ఉంది.

1. గోరు+టి=
2. రోలు+టి=

కింది ఆమ్రేడిత పదాలను విడదీసి గుర్తించండి.

1. అయ్యయ్యో = -------- + --------
2. పట్టపగలు = -------- + --------
3. కొట్టకొన = -------- + --------
4. ఆహాహా = -------- + --------
5. కట్టకడ = -------- + --------



www.Trb Tnpsc.com

# విభాగం 6

పద్యభాగం

## 6.1 కోయిల

దువ్వూరి రామిరెడ్డి

**అభ్యసన లక్ష్యాలు:**

- కోయిల పాట ప్రత్యేకతను తెలుసుకోవడం.
- దువ్వూరి రామిరెడ్డి పద్యాల మాధుర్యాన్ని తెలుసుకోవడం.

**కవి పరిచయం:**



కవి : దువ్వూరి రామిరెడ్డి
కాలం : 1895 - 1947
రచనలు : రసిక జనానందం, బాణవిలాసం, జలదాంగణ, కడపటి వీడ్కోలు, కవి రవి, పానశాల, నక్షత్రమాల.
బిరుదులు : 'కవికోకిల', కళావిమర్శక.
గ్రంథం : ప్రస్తుత పాఠ్యభాగం 'నక్షత్రమాల' నుండి గ్రహించబడింది.

1. పైరుకోతల కష్టించి పల్లె చెలులు
కొంత విశ్రాంతి కొన్నారు, కోయిలా, ర
సార్ద్రకంఠంబు నెత్తి గానామృతంబు
చల్లుమా వారి మనములు చల్లవడగ

2. చిత్తరంజక రాగనిశ్రేణి వైచి
దివ్యగానంబు భూమికి దింపరావె!
తంత్రు లెడలిన వల్లకీదండ మటుల
కూజిత విహీనమై తోచు గున్నమావి

3. నీవు లేకున్న గగనవనీ నికుంజ
తలములును పాడుపడిన విధాన తోచు
నేడ కేగితో కోయిల యెమ్మెలాడి?
పాడరావమ్మ, యొకమాఱు ప్రణయగీతి

**ఆలోచించండి - చెప్పండి?**

1. పక్షుల్లో పాలను మాత్రం తాగి నీళ్ళను వదిలి పెట్టే పక్షి ఏది?
2. వెన్నెలను త్రాగుతుంది అని చెప్పబడే పక్షి ఏది?
3. సాధారణంగా పక్షులు ముందుకు ఎగురుతాయి. కాని ఒక పక్షి మాత్రం వెనక్కు కూడా ఎగురుతుంది. ఆ పక్షి పేరేంటి?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Trb Tnpsc.com



4. తేనెలూరెడి నీ పల్కు తియ్యదనము
కోరి విరహుల పోలిక కుందువారు
కవి వతంసులు: వాసంతకాల లాంఛ
నంబవయి రావె కోయిలా, సంబరముగ

భావాలు: "

1. వరికోతలు, మిగిలిన వ్యవసాయ పనుల్లో బాగా కష్టపడి అలసిపోయిన మా పల్లెపడుచులు కొంత విశ్రాంతి తీసుకొంటున్నారు. ఓ కోయిలా! నీ మధురమైన కంఠంతో, తియ్యనైన పాటలతో వారి మనసుల అలసట తీరే విధంగా నీ గానామృతాన్ని వినిపించు.
2. ఓ కోయిలా! మనసును రంజింపజేసే, నీ తియ్యని రాగాల వరుసతో దివ్యమైన గానాన్ని భూలోకానికి తీసుకురా!, తియ్యనైన నీ కుహుం... కుహుం.... రాగాలు లేక తీగలు తెగిన వీణలాగా బోసి పోయినట్టుంది ఈ గున్నమామిడి చెట్టు!
3. ఓ కోయిలా! నీవే కనుక లేకపోతే, సుందరమైన ఈ భూమి, ఆకాశం, పొదరిళ్ళతో నిండిన వనాలు అన్నీ పాడుపడినట్లు (నశించినట్లు) కనిపిస్తాయి. ఎక్కడికి వెళ్ళావో ఓ కోయిలా! పాడరావమ్మా! ఒకసారి నీ ప్రణయగీతం.
4. ఓ కోయిలమ్మా!... తేనెలూరె నీ పాటల తియ్యదనాన్ని కోరి విరహవేదనతో వసంత ఋతువు వచ్చేసింది. ఇక నువ్వు ఆనందంగా బయలుదేరి రావే ఓ కోయిలా!



## అభ్యాస వేదిక

### I. అర్థాలు:

1. చిత్తం = మనసు
2. శ్రేణి = వరుస
3. తంత్రులు = తీగలు
4. వల్లకి = వీణ
5. గగనం = ఆకాశం
6. అవని = భూమి
7. నికుంజం = పొదరిళ్ళు

### II. వ్యతిరేక పదాలు:

1. అమృతం × విషం
2. భూమి × ఆకాశం
3. కష్టం × సుఖం
4. విశ్రాంతి × అవిశ్రాంతి

### III. ప్రకృతి - వికృతి

1. తంత్రి - తంతి
2. కవి - కయి
3. పల్లీ - పల్లె

### IV. కింది వానికి సొంతవాక్యాలు రాయుండి:

1. విశ్రాంతి -
2. కోయిల -
3. పాడుపడిన -
4. పైరుకోతలు -



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

**V. కింది పదాలను విడదీసి రాయండి:**

1. గానామృతం –
2. తేనెలూరెడు –
3. రసార్ద్రకంఠంబు –

**VI. ప్రశ్నలు**

1. కవి ఎవరి అలసట తీరే విధంగా కోయిలను పాట పాడమన్నారు?
2. కోయిల లేనందున గున్నమామిడి చెట్టు ఎలా ఉంది?
3. కోయిల లేకపోతే భూమి, ఆకాశం ఎలా కనిపిస్తాయి?
4. కోయిలమ్మ పాటల కోసం పరితపించేదెవరు?

**VII. విద్యార్థులకు సూచనలు:**

1. వసంత ఋతువులో కోయిల తియ్యనైన స్వరాలను వినండి.
2. కవులు కోయిల గురించి రాసిన పద్యాలు సేకరించండి.

**VIII. ఉపాధ్యాయులకు సూచనలు:**

1. పక్షులలో కోయిల ప్రత్యేకతను తెలపండి.
2. ముఖ్యమైన పద్యాలను కంఠస్థం చేయండి.

**ప్రణాళికా పని**

1. పక్షులు వాటి ప్రత్యేకతలు చార్టు ద్వారా తెలియజేయండి.
2. వసంత ఋతువులో ప్రకృతి ఎలా ఉంటుందో మీ సొంత మాటల్లో రాయండి.

**సూక్తి:**

నిండు మనసుతో సమాజసేవ చేసేవారికి గౌరవ ప్రతిష్ఠలు దాసోహమంటాయి.

– మున్షీ ప్రేమ్‌చంద్.



www.Trb Tnpsc.com

విభాగం 6

గద్యభాగం


# 6.2 కొండపల్లి బొమ్మలు

– హెచ్.వి.రామగోపాల్ గారు

**అభ్యసన లక్ష్యాలు:**

- కొండపల్లి బొమ్మల ప్రాధాన్యాన్ని తెలుసుకోవడం.
- తెలుగువారి హస్తకళలను తెలుసుకోవడం.

హెచ్.వి.రామగోపాల్ గారు చెన్నై ఎగ్మూరులో గల "గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్" కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారు. వీరు 20వ శతాబ్దానికి చెందినవారు. ప్రస్తుత పాఠ్యభాగం 'విజ్ఞాన సర్వస్వం' నాల్గవ సంపుటి నుండి గ్రహించబడినది.



కొండపల్లి చరిత్రలో ప్రసిద్ధమైన గ్రామం. ఇది విజయవాడకు 9 మైళ్ళ దూరంలో ఉంది. ఇది కొండల మధ్య నుండి రమణీయమైన ప్రకృతి దృశ్యాలతో అలరారుతున్నది. కొండపల్లి రంగు రంగుల కొయ్య బొమ్మలకు పేరుపొందింది.

7



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com



ఈ గ్రామానికి పూర్వం రాజపుత్ర స్థానం నుండి రమారమి రెండువందల క్షత్రియ కుటుంబాలు వలస వచ్చాయని చెప్తారు. వారి సంతతి వారే ఇక్కడ రంగురంగుల కొయ్య బొమ్మలను తయారుచేయడంలో నిపుణులై తరతరాలుగా ఈ పరిశ్రమను కుటుంబ వృత్తిగ స్వీకరించి దానిని అభివృద్ధిపరుస్తూ వచ్చారు. కానీ ఈ బొమ్మలపై ఆదరాభిమానాలతో వీటిని ఉత్సాహంతో కొని తమ ఇండ్లలో అలంకరించుకొని, ఆదరించే కళాభిమానులు క్రమక్రమంగా తగ్గిపోవుట వలన ఈ పరిశ్రమలో పనిచేసే వ్యక్తులకు తగిన పోషణలేక సుమారు 15 కుటుంబాల వారు మాత్రమే ఆ వృత్తినిప్పటికి అవలంభిస్తున్నారు. ఆయా కుటుంబాలలోని స్త్రీలు, పురుషులు, పిల్లలు కూడా ఈ పనిలో ఆరితేరినవారు. వారందరు ఈ పరిశ్రమలలో పాల్గొంటారు.

### బొమ్మలను తయారు చేసే పద్ధతి:

ఈ బొమ్మలను తయారుచేసే విధానాన్ని తిలకించడానికి చాలా ముచ్చటగా ఉంటుంది. చిన్నవారికి శిక్షణ ఇవ్వడానికి ఈ పనులలో నిపుణులైనవారు ఈ గ్రామంలో ఉన్నారు. చిన్ననాటి నుండి ఈ పనులు చేస్తున్న 60, 70 ఏండ్ల వృద్ధుల సమక్షంలో, వారి పర్యవేక్షణ కింద ఈ బొమ్మలు తయారవుతున్నాయి. వారు తయారు చేయాలనుకొన్న విగ్రహాల నమూనాలను పూర్వపు పాత పుస్తకాలలో రాసి ఉంటాయి. ఈ చిత్రాలలోని రూపభాగాలు, వాటి అలంకరణలు గుర్తుంచుకొని కాళ్ళు, మొండెం, చేతులు, తల విడిగా, వీటితో చేర్చవలసిన ఇతర వస్తువుల భాగాలు తయారుచేయడానికి వారు తమ వద్ద పనిచేసే పనివాండ్రకు కాగితం మీద వాటి బొమ్మలను గీసి ఇస్తారు.

కొండపల్లి లోయలో ఒక విధమైన తేలికైన తెలుపు, పసుపు కలిపిన గోపి రంగు కర్ర విస్తారంగా దొరుకుతుంది. ఈ కర్ర పేరు తెల్లపొణికి. ఆ కర్రలను తెచ్చి కావలసిన ప్రమాణానికి నరికి "బావుదారు" అనే పనిముట్టుతో చెక్కి దానిని ఏ విగ్రహాన్ని రూపొందించాలనుకొంటారో ఆ విగ్రహ భాగాలకు అనువుగా తయారుచేసి నిప్పు సెగ మాత్రం తగిలేటట్లు కుంపట్లపై అమరుస్తారు. ఇందువలన కర్రలో ఉండే తేమపోయి అటు పైన అది వంగకుండా దానికి ఒక నిర్ణీత రూపం ఏర్పడి, బిరుసుదనం ఏర్పడుతుంది. ఒక్కొక్క బొమ్మలోని విడి విభాగాలను తయారుచేసే పనిలో ఆరితేరినవారిని, అట్టి నిపుణులను ఆ పనిలో పర్యవేక్షకుడు నియమిస్తాడు. ఈ విధంగా ఒక బొమ్మలోని విడిభాగాలన్ని తయారైన పిమ్మట పర్యవేక్షకుడు వాటిని కూరుస్తాడు. ఇలా కూర్చడానికి బాగుగా ఉడికించిన చింతగింజల గుజ్జును దానితో కొంత కొయ్యగుజ్జు, జిగురు కలిపి ఉపయోగిస్తారు. దానితో ఆ విభాగాలు ఒకదానితోనొకటి గట్టిగా బిగుసుకొనిపోతాయి. తరువాత తెల్లరంగు ఒక పూతపూసి అది ఆరిన తరువాత ఆయా భాగాలకు అవసరమైన రంగులు వేసి అలంకరణలు చేస్తారు. రంగులు వేయడానికి 'టెంపెరా' రంగులను ఉపయోగిస్తారు. సిధూరం, మైలుతుత్తం మొదలైన రంగులను కూడా వాడుతారు. కొన్ని టెంపరా రంగుల పై వార్నీసును పూస్తారు. అలా పూస్తే వర్ణపు పైభాగం నిగనిగలాడుతుంది; అట్టి బొమ్మలపై నీళ్ళు పడినా రంగు కరిగిపోదు. తయారైన బొమ్మల్లో రేఖల సొంపులు దిద్దడాన్ని ఆరితేరిన మరొక వ్యక్తి చేస్తాడు.







### కొండపల్లిబొమ్మల ప్రసిద్ధి:

ఈ బొమ్మలు భారతదేశమంతటా ప్రసిద్ధి చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో విరివిగా కొనగలిగిన ఉత్సాహవంతులైన ధనికుల ఇండ్లలో ఇవి కనిపిస్తాయి. కొండపల్లి బొమ్మలన్నింటిలో 'దశావతారాలు' ప్రశస్తి గాంచాయి. వీటిలో ఎక్కువ పనితనం కనిపిస్తుంది. దశావతార వర్ణాలకు తగినట్లు ఒక్కొక్క అవతార రూపాన్ని లావణ్యంతో రూపొందించడం గమనించదగింది. ఇవిగాక మావటీనితో ఉన్న ఏనుగు అనేక పరిమాణాలలో బాగుగా అలంకృతమైనది. అద్దాల బీరువాలోగాని, రచ్చసావడిలోగాని, అతిథి అభ్యాగతులు సమావేశమగు గదిలోని కొంత ఎత్తైన బల్ల మీద కొన్ని ఉంచినచో చూడడానికి ముచ్చటగొల్పుతుంది. ఒంటిలు, రెండెడ్ల బండ్లు, చాకలి, మంగలి మొదలైన పనివారి వ్యక్తి చిత్ర సంచయం వివిధ జాతుల వారి కుటుంబపు బొమ్మలు, గొండ్లవారు తాటి చెట్టెక్కి కల్లు గీయుట, కింద పోలీసుల మధ్య నిషేధపు చర్యలు, గుర్రం, లేగ దూడతో ఉన్న ఆవు, గొల్లవాడు పాలుపితుకడం వంటి మరపురాని సుందరాలైన బొమ్మలెన్నో చిన్నవి పెద్దవి వేరు వేరు పరిమాణాలలో ఈ దారుచిత్ర సంచయంలో ఉన్నాయి.

**ఆలోచించండి - చెప్పండి?**

1. కొండపల్లి బొమ్మల్లాంటి మరే బొమ్మలు ఆంధ్రదేశంలో తయారవుతున్నాయి?

అరంగుళం ప్రమాణం గలవి. అంత కన్నా చిన్నవైన మనుష్యుల బొమ్మలు కొయ్యతో తయారుచేసి వర్ణాలు పూసి బొమ్మల కొలువులో వినోదానికి, వేడుకలకు ఇంటిలో ప్రదర్శనాయోగ్య స్థలంలో ఉంచడానికి, విదేశ వాసులకు, స్నేహితులకు కొని బహుమానంగా పంపడానికి రూపొందించి ప్రజా బాహుళ్యానికి అమ్ముతున్నారు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

### ప్రోత్సాహం:

నామమాత్ర విశిష్టమై కొన ఊపిరితో ఉన్న ఈ బొమ్మల పరిశ్రమకు భారతదేశ స్వాతంత్ర్యం తరువాత కొంత ప్రోత్సాహం లభించి, పునరుజ్జీవం కలగసాగింది. చేతిపనులను, లఘుపరిశ్రమలను, కులవృత్తులను పునరుద్ధరించడానికి ఆర్థికంగా సహాయపడటానికి జాతీయ ప్రణాళికల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తున్నాయి. ఈ పరిశ్రమాభివృద్ధికి ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంత ధన సహాయాన్ని చేస్తున్నాయి.

### పరిశ్రమ భవిష్యత్తు:

ప్రస్తుతం ఈ బొమ్మల విక్రయాలకు ఎక్కువ అవకాశాలున్నాయి. ఈ బొమ్మలను చూచి ఆనందించి కొనుగోలు చేసి వీటిని ఖండాంతరాలకు కొనిపోతున్న విదేశీయులున్నారు. కొండపల్లిలో ఒక కొనుగోలు సహకార సంఘాన్ని, ఈ పరిశ్రమలో తర్ఫీదునివ్వడానికి ఒక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సర్కారు వారు ఇచ్చే వేతనంతో ఇతర జిల్లాల నుండి విద్యార్థులు వచ్చి ఈ విద్యను పురుషులు, స్త్రీలనే భేదంలేక నేర్చుకొంటున్నారు. ఈ పరిశ్రమకు కళారూపమైన విశిష్టత చేకూరే భవిష్యత్తు కలదు. ఈ కొండపల్లి బొమ్మల తయారీ ఆంధ్రదేశానికే కాక భారతదేశానికి కూడా ఖండాంతరాలలో కీర్తిని చేకూరుస్తుందనడంలో అతిశయోక్తిలేదు.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. అలరారు = ప్రకాశించు
2. వృత్తి = పని
3. నిపుణులు = నేర్పరులు
4. తిలకించుట = చూచుట
5. అనువు = అనుకూలం
6. విక్రయం = అమ్మకం
7. సుందరం = అందం
8. నిపుణులు = నైపుణ్యం కలవారు
9. దశావతారాలు = పది అవతారాలు (మహావిష్ణువు అవతారాలు)
10. వర్ణాలు = రంగులు

### II. ప్రకృతి - వికృతి

1. బ్రహ్మ - బొమ్మ
2. సంతానం - సంతు



www.Trb Tnpsc.com

3. వర్ణం - వన్నె
4. దేవ - దేవర
5. చిత్రం - చిత్తరువు

### III. వ్యతిరేక పదాలు

1. పురుషులు × స్త్రీలు
2. చిన్నవి × పెద్దవి
3. పాత × కొత్త
4. తెలుపు × నలుపు
5. ఎత్తైన × లోతైన

### IV. విడదీసి రాయండి

1. ఆదరాభిమానం =
2. దశావతారాలు =
3. విద్యార్థులు =
4. సంపాదనానంతరం =

### V. జతపరచండి

1. కర్ర పేరు - విజయవాడ
2. కొండపల్లి - పనిముట్లు
3. బాపుదారు - తెల్లపొణికి
4. దశావతారాలు - 10 అవతారాలు

### VI. ప్రశ్నలు

1. కొండపల్లి గ్రామ ప్రాముఖ్యత ఎట్టిది?
2. కొండపల్లి బొమ్మలను తయారు చేసే విధానాన్ని, దాని ప్రసిద్ధిని వివరించండి?
3. కొండపల్లి బొమ్మల పరిశ్రమకు ప్రభుత్వమిచ్చే ప్రోత్సాహాన్ని, దాని భవిష్యత్తును వివరించండి.
4. ఈ బొమ్మలు ప్రపంచమంతటా ఎలా ప్రసిద్ధికెక్కాయి?

### VII. విద్యార్థులకు సూచనలు:

1. కొయ్యలతో తయారయ్యే మరికొన్ని వస్తువులను గురించి తెలుసుకోండి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## VIII. ఉపాధ్యాయులకు సూచనలు:

1. కొండపల్లి బొమ్మల్లాంటి తంజావూరు బొమ్మలు, నిర్మల్ బొమ్మలను గూర్చి విద్యార్థులకు చెప్పండి.

### ప్రణాళిక పని

కింది పట్టికలోని ప్రకృతి వికృతి పదాలను గుర్తించి వేరు చేసి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| గా | త్తి | ఆ | హా | రం |
| ర | రి | బ | ర | వం |
| వం | తి | ద్య | ర | రం |
| త్రి | రా | గా | వి | గి |
| భ | క్తి | ద్దె | మ | ఓ |

ప్రకృతి - వికృతి

ఉదా॥ 1. విద్య - విద్దె

2. -

3. -

4. -



www.Trb Tnpsc.com

ఉపవాచకం

విభాగం 6

## 6.3 బువ్వ



"అమ్మా! ఈరోజు నేను బువ్వ తిన"నని అన్నాను. అమ్మ నవ్వి, ఏమీ మాట్లాడలేదు. మళ్ళా తిరిగి చెప్పాను. "ఎందుకురా?" అన్నది అమ్మ. "ఇవాళ శనివారం కదా! నువ్వు ఒక్కపొద్దు ఉంటావు కదా! రోజంతా తినకుండా ఉంటావు. మరి నేను గూడా ఒక్కపొద్దు ఉంటానని చెప్పాను కదా! అని అన్నాను. వద్దు నాన్నా....... ఎదిగే వయసు పిల్లవాడివి, బువ్వ బాగా తింటేనే బలం వస్తుంది" అన్నది అమ్మ. "ఊహూ ... నేను తిననని మారాం చేశాను. సరే! అనుకుంటూ అమ్మ నవ్వింది.

బువ్వ తిననని చెప్పి గంట దాటిందో లేదో కడుపులో ఆకలి మొదలైంది. నా లోపల పంతం ఎక్కువైంది ఇంకో గంట ఎలానో ఓర్చుకున్నాను. కానీ నా వల్ల కాలేదు. ఆకలితో ఎంతోమంది దీనంగా చూసే దృశ్యాలను, టీవీలోనూ పత్రికలలోనూ చూసినది గుర్తుకు వచ్చింది. ఆకలి బాధ ఎలా ఉంటుందో అప్పుడు తెలిసింది నాకు.

అమ్మకు తెలియకుండా బువ్వ తినాలని వంటగదిలోకి వెళ్ళాను. గిన్నెలో బువ్వలేదు. ఏమి చేయాలో తోచలేదు. ఆకలి బాధతో కడుపుని పట్టుకుని వెనుకకు తిరిగి వచ్చాను. వెనుకనే అమ్మ వచ్చింది. ఆమె చేతిలో కంచం ఉన్నది ఆ కంచంలో వేడివేడి బువ్వ. గబగబ అమ్మ దగ్గరికి వెళ్ళాను, అమ్మ మెల్లగా నవ్వుకుంటూ బువ్వను ముద్దలు చేసి తినిపించడం మొదలుపెట్టింది. "అమ్మో! ఆకలిని ఓర్చుకోవడం చాలా కష్టం. ఇంత ఆకలిని ఎలా ఓర్చుకుంటారో!" అని అడిగాను.

"అందుకే అన్నారు ...... అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ..... అంటే అన్నం దేవునితో సమానం. మరి నువ్వేమో రోజూ అన్నాన్ని విడిచిపెడుతూ, పారేస్తూ ఉన్నావు" అన్నది అమ్మ.

"పారేస్తే ఏమవుతుందమ్మా? బువ్వ ఊరికే దొరుకుతుంది కదా!" అన్నాను అన్నం తింటూనే.

"ఊరికే దొరుకుతుందా? ఎలా? అమ్మ కళ్ళల్లో ఆశ్చర్యం.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net



"ఏముంది! దుకాణానికి పోయి బియ్యం కొనుక్కొని పొయ్యిపైన నీళ్ళల్లో ఉడుకబెట్టి గంజి వంపితే .... అంతే కదా!" అని అన్నాను. అంతే కదా మరి!

"మరి దుకాణాలలోకి బియ్యం ఎలా వస్తాయో తెలుసా?" అని అడిగింది అమ్మ.

తెలియదన్నట్లు తలూపాను. నా అమాయకత్వపు ముఖాన్ని చూసి అమ్మ నవ్వింది. నాకు అన్నం పెడుతూనే చెప్పడం మొదలు పెట్టింది.

"పల్లెల్లో పొలాలు, అందులో ఆకుపచ్చని వరి పైరు చూశావు కదా! ఆ వరి పైరు ద్వారా వడ్లు వస్తాయి. వడ్లను మర పట్టిస్తే బియ్యం వస్తాయి" అన్నది అమ్మ.

"మరి వడ్లను ఎలా పండిస్తారు? వివరంగా చెప్పు" అని అడిగాను.

"ముందు పొలంలో నీరు నిలువ ఉండటానికి పొలం చుట్టూ గట్లు కడతారు. ఆ గట్ల మధ్య పొలంలో ఒకసారి నాగలితో దున్నుతారు. అలా చేస్తే పాత మొక్కలన్నీ పోతాయి. ఆ పొలంలోనే ఒక మూలకు పొలాన్ని చదును చేసి తడి పెట్టి మెత్తగా చేస్తారు. తరువాత మొలకలొచ్చిన వరి విత్తనాలను ఆ పొలంలో చల్లుతారు. అవి నీటితడికి మొలకలు పెరుగుతాయి. అప్పుడు ఆ మడి పచ్చని తివాచీలాగా కనిపిస్తుంది. దీన్నే 'నారుమడి' అంటారు.

అమ్మ అలా చెపుతుంటే నా కళ్ళముందు పచ్చని తివాచీ లాంటి పొలం కనిపించింది. నేను కొన్ని సార్లు బస్సులో వెళుతున్నప్పుడు మరికొన్నిసార్లు టీవీలలో, సినిమాలలో కూడా ఈ విధంగా పచ్చగా ఉన్న పొలాలను చూశాను. అమ్మ చెబుతుంటే ఎంతో బాగుంది.

"నారుమడిలో మొక్కలు జానెడు పెరగగానే పొలాన్ని దుక్కిదున్ని సిద్ధం చేస్తారు. ముందు నాగలితో లోతైన పొదులుగా దున్నుతారు. నీళ్ళు పెట్టి మళ్ళీ ఒకసారి పొలాన్ని చదును చేస్తారు. అప్పుడు నారుమడి వలన మొలిచిన మొక్కలుంటాయి కదా! వాటిని మూడేసి, నాలుగేసి మొక్కలను ఒకచోట నాటుతారు. అలా కొంచెం కొంచెం దూరాన వాటిని నాటుకుంటూ పొలమంతా మొక్కల్ని నాటుతారు. దీనినే "నాట్లు వేయడం" అని అంటారు. అమ్మ అలా వర్ణించి చెబుతుంటే ఆ దృశ్యాలు నా కళ్ళ ముందు మెదులుతున్నట్లే అనిపించసాగాయి.



www.Trb Tnpsc.com

మొక్కలు కొంచెం పెరిగిన తరువాత వాటి మధ్య కొన్ని పిచ్చి మొక్కలు మొలుస్తాయి. వాటిని "కలుపు మొక్కలు" అంటారు. వాటిని వెంటనే తీసేయాలి. లేకుంటే భూమి లోపల ఉన్న సారాన్ని అంతా పీల్చుకొని, వరి మొక్కలను పెరగకుండా చేస్తాయి. దీన్నే "కలుపు తీయడం" అంటారు. ఆ తర్వాత వరి మొక్కలు పెరిగి గట్టిపడతాయి. గట్టిపడ్డ వరిపంటను చూసిన తర్వాత వరి మడులలో నుంచి నీళ్ళు తగ్గిస్తారు. అలా పంట తయారైన తర్వాత కోతలు కోసి, ఆరనిచ్చి కుప్పలు వేస్తారు". అమ్మ ఒక్కొక్క మాట చెబుతున్న కొద్దీ తింటున్న అన్నం ఇంకా తియ్యగ, కమ్మగ మారిపోయినట్లు అనిపించింది.

"కుప్పగ చేసిన వరిని కట్టలు కట్టి, బండమీద కొట్టి, గింజల్ని రాలగొడతారు. దీన్నే మెదగొట్టడం లేదా వంజగొట్టుడు అని అంటారు. అలా గింజల్ని రాలగొట్టిన తర్వాత ఇంకా కొన్ని గింజలు వరి కట్టల్లో మిగిలి ఉంటాయి. వీటిని గుండ్రంగ పేర్చి ఎడ్లతోగాని, ట్రాక్టర్‌తో గాని తొక్కిస్తారు. దీనిని 'బంతి కట్టుడు' అని అంటారు. తరువాత చాటలతో చెరిగి వడ్లను తూర్పారబడుతారు. ఇలా చేస్తే దుమ్ము, ధూళి పొల్లుపోయి గింజలు మిగులుతాయి. వడ్ల గింజల్ని బస్తాలలో నింపుకొని ఎడ్లబండి మీద ఇంటికి తీసుకుపోతారు. కొన్ని రోజుల తరువాత బియ్యపు మిల్లుకు తీసుకుపోయి వడ్లను మర పట్టిస్తే ఇదిగో ఈ బియ్యం వస్తాయి" అన్నది అమ్మ.

తినటం పూర్తయింది. అమ్మ చెప్పటం కూడా పూర్తయ్యింది. నేను తింటుంటే కిందపడ్డ మెతుకులు కనిపించాయి. అవి ఎంతో విలువైనవిగా అనిపించసాగాయి.

"అమ్మా! ఇదంతా పండించడానికి సుమారు ఎంతకాలం పడుతుంది? అని అడిగాను. "దాదాపు నాలుగు నెలలు పడుతుందని అమ్మ అన్నది. ఈ నాలుగు నెలల్లో వానలు పడాలి, విత్తనాలు మొలకెత్తాలి, ఎరువులు వేయాలి, పురుగులు పట్టకుండా మందులు చల్లాలి! మధ్యలో రాళ్ళ వానలు పడకుండా ఉండాలి. ఇలాంటి ఎన్నో కష్టాలు పడితేగాని రైతు చేతికి పంటరాదు. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమైతే, రైతుమనకు అన్నం పెట్టే దేవుడు" అన్నది అమ్మ.

అమ్మ చెప్పే మాటలతో నాకు మొదటిసారి బువ్వ విలువ, రైతు విలువ తెలిసినట్లనిపించింది. తినే ఆహారాన్ని వృథా చేసుకోకూడదని నిశ్చయించుకున్నాను.

## అభ్యాస వేదిక

ప్రశ్నలు

1. ప్రతి మనిషి జీవించడానికి అవసరం ఏది?
2. పిల్లవాడు ఎందుకు అన్నం తినలేదు?
3. వరిని ఎలా పండిస్తారో వివరించండి.
4. అన్నం విలువను పిల్లవాడు ఎలా తెలుసుకున్నాడు?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net



# విభాగం 6

## 6.4 క్రియలు

పనిని తెలిపేది 'క్రియ'. క్రియలు రెండు రకాలు:

1. **సమాపక క్రియ:** వాక్యంలో అర్థాన్ని పూర్తి చేసేది సమాపక క్రియ.

   ఉదా॥ నేను స్నేహితులతో ఆడుకున్నాను. "ఆడుకున్నాను" అనేది సమాపక క్రియ. ఇది వాక్యంలో అర్థాన్ని పూర్తి చేస్తుంది.

2. **అసమాపక క్రియ:** వాక్యంలో అర్థాన్ని పూర్తి చేయనిది అసమాపక క్రియ.

   ఉదా॥ నేను స్నేహితులతో ఆడుకుని------ . "ఆడుకుని" అనేది అసమాపక క్రియ. ఇది వాక్యంలో అర్థాన్ని పూర్తి చేయలేదు.

**అ) కింది సమాపక క్రియలను, అసమాపక క్రియలుగా మార్చి రాయండి.**

1. ఆలోచించాడు –
2. ఎగిరింది –
3. పాడారు –
4. చదివింది –
5. మాట్లాడాను –

**ఆ) కింది అసమాపక క్రియలను, సమాపక క్రియలుగా మార్చి రాయండి.**

1. రచించి –
2. చెప్పి –
3. చేసి –
4. పెట్టి –
5. వెళ్ళి –



www.Trb Tnpsc.com



# విభాగం 7

## 7.1 మనదేశం

దాశరథి కృష్ణమాచార్యులు

**అభ్యసన లక్ష్యాలు**

- భారతదేశం గొప్పతనాన్ని తెలుసుకోవడం
- దేశభక్తిని పెంపొందించుకోవడం

**కవి పరిచయం:**



కవి : దాశరథి కృష్ణమాచార్యులు

కాలం : 1925 – 1987

రచనలు : అగ్నిధార, రుద్రవీణ, మార్పు నా తీర్పు, తిమిరంతో సమరం, కవితాపుష్పకం.

అవార్డులు : 1977లో ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా నియమింపబడ్డారు. 'తిమిరంతో సమరం' రచనకు 'కేంద్ర సాహిత్య అకాడమీ' అవార్డును పొందారు.

విశాల భారతదేశం మనది,
హిమాలయాలకు నిలయమిది,
ఇలాంటి దేశంలో ప్రజలంతా
విశాల హృదయంతో మెలగాలి ॥విశాల॥
మతాలు వేరయితేనేమి
భాషలు వేరయితేనేమి
భారతీయులం అందరం
భారతదేశం సుందరం ॥విశాల॥



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net



## మీకు తెలుసా?

మన భారతదేశంలో అనేక మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికి మనమందరిని ఒకటి చేసేది మన దేశం. మనమందరం భారతీయులం అనే భావనతో ఐక్యమత్యంతో జీవిస్తున్నాం. దీనినే "భిన్నత్వంలో ఏకత్వం" అని అంటారు.



www.Trb Tnpsc.com

ద్వేషం, రోషం తొలగాలి.
ప్రేమ, స్నేహం వెలగాలి.
బుద్ధ, గాంధీల బోధనలే
తొలగించును మన వేదనలే ॥విశాల॥

ప్రేమ పతాకం చేబూని
ఐక్యపథంపై పయనిద్దాం
త్యాగశక్తి మన మహాయుధంగా
దేశ శత్రువుల నెదిరిద్దాం. ॥విశాల॥

కూలీ, రైతూ, మేధావీ
చేయీ, చేయీ కలపాలీ
పల్లె, పట్నం ఏకంగా
ప్రగతి పథంపై కదలాలి. ॥విశాల॥

అనారోగ్యమూ, అవిద్యనూ
అసమానతను తొలగించాలి
ప్రజాస్వామ్యమును కాపాడాలి
సామ్యవాదమును సాధించాలి. ॥విశాల॥

## ఆలోచించండి - చెప్పండి?

1. స్వరాజ్యం నా జన్మ హక్కు అన్న దేశభక్తుడెవరు?

**భావం :**

సువిశాలమైన భారతదేశం మనది. మానస సరోవరం, కైలాస పర్వతం వంటి పవిత్ర స్థలాలు గల హిమాలయ పర్వతం మనదేశానికి ఉత్తర సరిహద్దుగా మహోన్నతంగా నిలబడి ఉంది. సంస్కృతీ, సంప్రదాయాలకు పుట్టినిల్లయిన మనదేశంలోని ప్రజలంతా విశాల హృదయంతో కలసి మెలసి జీవించాలి.

మన మతాలు వేరయినా, మన భాషలు వేరయినా, మనమంతా భారతీయులం; మనమందరం అన్నదమ్ములు లాగా ఉన్నప్పుడే మన భారతదేశం సుందరమైన దేశం అవుతుంది.

మనదేశంలో ప్రజల మధ్య ద్వేషాలు, రోషాలు ఉండకూడదు. ప్రేమతో, స్నేహంతో కలసి జీవించాలి. ప్రపంచానికి శాంతిని బోధించిన బుద్ధుడు, గాంధీల అహింసా మార్గంలో పయనిస్తే మన బాధలన్నీ తొలగిపోతాయి.

మనమందరం ఒకరిపై ఒకరు ప్రేమానురాగాలతో, ఐక్యమత్యంతో ఉండాలి. మన దేశం కోసం దేన్నైనా త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలి. మన దేశ శత్రువులను ఎదిరించడానికి త్యాగమే మన మహాయుధం. మనమందరం కలసి మన శత్రువులను ఎదిరిద్దాం.

మన దేశం అభివృద్ధి చెందాలంటే రైతులు, కూలీలు, మేధావులు ఇలా ప్రతి ఒక్కరు వారి వారి పనుల్లో కష్టపడి పనిచేయాలి. పల్లె, పట్నం అనే తేడా లేకుండా అందరు సమానంగా అభివృద్ధి మార్గంలో నడవాలి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

మనదేశంలో తరతరాలుగా వేళ్ళూనుకున్న అనారోగ్యాన్ని, అసమwww.Padasalai.Netానత్వాన్ని, నిరక్షరాస్యతను సమూలంగా తొలగించాలి. మన ప్రజాస్వామ్యాన్ని మనమే కాపాడుకోవాలి. సమానత్వాన్ని సాధించాలి. అప్పుడే భారతదేశం ప్రపంచ దేశాలలో గొప్పదేశంగా, ఉన్నత స్థానంలో నిలువగలదు.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు:

1. పతాకం = జెండా
2. ఐక్యం = కలసి
3. ద్వేషం = పగ
4. హృదయం = మనసు
5. ప్రగతి = అభివృద్ధి
6. బోధనలు = ఉపన్యాసాలు

### II. వ్యతిరేక పదాలు:

1. శత్రువు × మిత్రుడు
2. విద్య × అవిద్య
3. ఆరోగ్యం × అనారోగ్యం
4. ప్రేమ × ద్వేషం
5. సమానం × అసమానం

### III. ప్రకృతి - వికృతి

1. శక్తి - సత్తు
2. హృదయం - డెందం
3. భాష - బాస
4. విద్య - విద్దె

### IV. కింది పదాలను విడదీసి రాయండి:

1. మహాయుద్ధం -
2. రాజేంద్రుడు -
3. రామాలయం -



www.Trb Tnpsc.com

### V. కింది పదాలకు సొంత వాక్యాలు రాయండి:

1. అనారోగ్యం -
2. మేధావి -
3. ప్రజాస్వామ్యం -
4. త్యాగం -

### VI. ప్రశ్నలు

1. మన దేశంలో ప్రజలు ఎలా జీవించాలి?
2. మన దేశం సుందరమైన దేశం ఎప్పుడవుతుంది?
3. ఏ మార్గంలో నడిస్తే మన బాధలన్నీ తొలగిపోతాయి?
4. మన దేశం అభివృద్ధి చెందాలంటే ఏమి చేయాలి?
5. మనదేశం ఎప్పుడు ఉన్నత స్థానంలో నిలుస్తుంది.

### VII. విద్యార్థులకు సూచనలు:

1. దేశభక్తి గేయాలను సేకరించి చదవండి.
2. మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరుల చరిత్రను చదవండి.

### VIII. ఉపాధ్యాయులకు సూచనలు:

1. దేశభక్తిని పెంపొందించే కథలు చెప్పండి.
2. దేశభక్తి గేయాలను రాగయుక్తంగా పాడించండి.

## ప్రణాళికా పని

**కింది సామెతలను పూరించండి**

1. దీపముండగానే ------------------- చక్క బెట్టుకోవాలి
2. కుక్క కాటుకు ------------------------
3. మొక్కై వంగనిది ------------------ వంగునా?
4. --------------------- బయట పల్లకీ మోత
5. చింత చచ్చినా ---------------- చావదు.



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

గద్యభాగం

# విభాగం 7

## 7.2 ప్రకృతి ప్రాణవాయువు

అభ్యసన లక్ష్యాలు:

- చెట్ల ఆవశ్యకతను తెలుసుకోవడం.
- ప్రకృతిని ఎలా పరిరక్షించాలో గుర్తించడం.

విశ్వంలో ఎన్నో పాలపుంతలు, సౌరకుటుంబాలు ఉన్నాయి. దీనికి సంబంధించి శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలు చేస్తూనే ఉన్నారు. సృష్టి రహస్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో మన సౌరకుటుంబంలో జీవకోటి నివసించటానికి అనువుగా ఉన్న ఒకే గ్రహం మన భూమి మాత్రమేనన్న విషయం తెలుసుకొని మనం గర్వపడుతున్నాం. దేవుడు మనకు ఇచ్చిన అందమైన ఈ ప్రకృతిని, ప్రకృతి వనరులను సర్వప్రాణకోటికి సమానంగా అనుభవించే హక్కు ఉన్నది. మానవుడు తన అపారమైన తెలివితేటలతో భూమిపై సృష్టించబడిన ప్రకృతి సంపదను తన అవసరానికి అనుగుణంగా మలచుకుంటూ అభివృద్ధి చెందాడు. "అవసరం" తీరిన తర్వాత మానవునిలో స్వార్థం పెరిగిపోయింది. దీనివలన ప్రస్తుతం భూమి మీద మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలను చిన్న నాటిక ద్వారా తెలుసుకుందాం.

ఒకప్పుడు అందమైన ఈపురుపాలెం గ్రామం చెట్లతో, చెరువులతో పచ్చగా కళకళలాడుతూ ఉండేది. కానీ ఇప్పుడు గ్రామంలోని ప్రజలు ప్రకృతికి దూరమవుతూ ఆధునికతకు దగ్గరవుతూ గ్రామంలోని చెట్లను చాలా వరకు నరికేశారు. ఆ గ్రామం పొలిమేరల్లో చిన్న అడవి ఉంది. ఇప్పుడు అక్కడి చెట్లను కూడా ప్రజలు బ్రతకనివ్వడంలేదు. ఫలితంగా ..... చల్లనిగాలి, పచ్చని చెట్లతో ఉన్న ఊరు రోజురోజుకి కొలిమిలో బొగ్గులా భగభగా మండుతూ ఎండ నిప్పులు కక్కుతోంది. ఈ పరిస్థితి మా ఊరిలో ఎవరికీ పట్టదు. ఈ మధ్య ఆ గ్రామంలో కొత్తగా ఒక జంటకి పెళ్లైంది. ఆ జంట పేరు సుబ్బారావు, తరుణి. వారి కొత్త జీవితంలోకి కొంచం తొంగి చూద్దామా!

**తరుణి:** ఏమండీ....! ఈరోజు చాలా ఉక్కపోతగా ఉంది.

**సుబ్బారావు:** ఈ రోజే కాదు తరుణీ.....! ప్రతి రోజు మా ఊరు ఇలాగే ఉంటుంది.

**తరుణి:** మా ఊరు మాత్రం చాలా చెట్లు ఉండటం వల్లేమో..... ఎప్పుడు చాలా చల్లగా ఉంటుంది.

**సుబ్బారావు:** నా చిన్నప్పుడు మా ఊరు కూడా చాలా బాగుండేది. వర్షాలు కూడా చక్కగా కురిసేవి. చెరువులు, వాగులు నీళ్ళతో ఎంతో అందంగా ఉండేవి. ఈ మధ్య ఏదో ఒక నెపంతో చెట్లని విపరీతంగా నరకడం చేతనేమో వర్షాలు సరిగ్గా కురవడం లేదు. ఎండలు కూడా చాలా ఎక్కువైనాయి.



www.Trb Tnpsc.com

**తరుణి:** అవునండి...... మీరు చెప్పింది నిజమే..... ఎడారిలో చెట్లు పెరగక ఎక్కువ ఎండతో అక్కడి ప్రజలు బాధపడుతుంటే ఇక్కడ మనం చక్కగా పెరిగిన చెట్లను నరికి ఎడారి చేస్తున్నాం. సరి.... రండి భోజనం చేద్దాం .... ఆలస్యం అవుతోంది.

**మీకు తెలుసా**

1. భూమి మీద మొత్తం 3.04 లక్షల కోట్ల చెట్లు ఉన్నాయని అంచనా.
2. వివిధ ప్రయోజనాల కోసం ప్రజలు సంవత్సరానికి సరాసరి 1500 కోట్ల చెట్లను నరికివేస్తున్నారు.

**సుబ్బారావు:** అలాగే .... !

(ఇలా కొన్ని రోజులు గడిచాయి ..... ఒకరోజు రాత్రి ........ హఠాత్తుగా తరుణి కనిపించలేదు. అప్పుడు సుబ్బారావు అంతటా వెతుకుతాడు.)

**సుబ్బారావు:** తరుణీ .... తరుణీ.... ఎక్కడబ్బా .....ఇల్లంతా వెతికాను....... ఎక్కడా కనిపించలేదు .....బయటకు వెళ్ళి వెతుకుతాను..... తరుణీ ఇదేంటి వెతుకుతూ ...... వెతుకుతూ ...... ఊరి పొలిమేరల దాకా వచ్చేశాను. ఎక్కడా కనిపించట్లేదు...... ఎక్కడికి వెళ్ళిందబ్బా ..... నాకు చెప్పకుండా ఎక్కడికి వెళ్ళదే .... ఉండు .... కొంచెం అడవి లోపలికి వెళ్ళి చూస్తాను. తరుణీ... తరుణీ...ఇక్కడికి ఎందుకు వస్తుంది నా భార్య ....... అనవసరంగా వెతుకుతున్నాను .... తిరిగి ఇంటికే వెళ్ళిపోతాను. ఇంట్లోనే ఉందేమో! ... అరే! ఈ చెట్టు ఎంత అందంగా ఉంది .... నా చిన్నప్పటి నుండి ఎప్పుడూ ఈ అడవిలో ఇటువంటి చెట్టుని చూడలేదు. ఆహా....! ఎంత బాగుందో ..... చెట్టు నిండా పువ్వులు ..... పండ్లు ..... ఎంత మంచి వాసన .... నా భార్య కూడా ఇంతే అందంగా ఉంటుంది. అరే ... చెట్ల అందంలో పడి నా భార్యని వెతకడం మరిచాను. అప్పుడే తెల్లవారుతోంది ..... ఇంటికి వెళతాను. (ఇంటికి వెళతాడు సుబ్బారావు అక్కడ ....)

**సుబ్బారావు:** అరె తరుణీ... నువ్వు ఇంట్లోనే ఉన్నావా? రాత్రి నుంచి నీకోసం ఎంతగా వెతుకుతున్నానో తెలుసా! ఎక్కడికి వెళ్లావు?

**తరుణి:** నన్ను క్షమించండి... నాకు సంబంధించిన ఒక రహస్యం నీకు చెప్పలేదు.

**నందిని:** హాయ్ వదినా .....! ఎలా ఉన్నావు .... ఏంటి అన్నయ్యకు మాత్రమే రహస్యాలు చెపుతావా! నాకు చెప్పవా!

**తరుణి:** రా నందినీ! ఊరికే అదేం లేదు ...! చెన్నై నుంచి ఎప్పుడు వచ్చావ్? బాగా చదువుకుంటున్నావా?

**నందిని:** ఓ బాగా చదువుకుంటున్నాను వదినా! నువ్వు ఎలా ఉన్నావ్! మా ఊరు నీకు నచ్చిందా!

**తరుణి:** నచ్చింది.... కానీ మా ఊరు ఉన్నంత పచ్చగా .....చల్లగా లేదు. ఇక్కడి ప్రజలు నీళ్ళు లేక కరెంటు లేక ..... ఎండలకి మాడి పోతుంటే ....చాలా బాధగా ఉంది నందిని!

**నందిని:** అవును వదినా! పల్లెటూరైన ఇక్కడే ఇలా ఉంది. .... ఇంకా మా సిటీలో చూడు అసలు వర్షం అన్న మాటే లేదు. మాకు తాగడానికి నీళ్ళు కూడా డబ్బులు పెట్టి కొనాల్సివస్తుంది. అంతే కాదు .... బయటకు వస్తే ఆకాశాన్నంటే బిల్డింగులే కానీ చెట్లు కనిపించవు. దీనికి తోడు విపరీతమైన కాలుష్యం ... ఎంతైనా మన ఊరే కొంచెం నయమనిపిస్తుంది వదినా!

**సుబ్బారావు:** నువ్వన్నది నిజమే నందిని ......





kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net



**తరుణి:** మనం ప్రతిరోజు కరెంటు వైరింగ్‌కో .... కేబుల్ లైన్లు వేయడానికో, ఇళ్ళ నిర్మాణం కోసమో .... కాగితాల తయారీకనో ...... ఇంకా ఎన్నో అవసరాల కోసం నిర్లక్ష్యంగా కొన్ని కోట్ల చెట్లను నరికేస్తున్నాం.

**నందిని:** అవును వదినా! మా చెన్నైలో చూడు ....ఎక్కడ చూసినా పెద్ద పెద్ద నిర్మాణాల కోసం ఎన్నో చెట్లను నరకాల్సివస్తోంది. 30 సంవత్సరాల క్రితం చెన్నై నగరం చుట్టూ కొన్ని వందల హెక్టార్ల అడవి ప్రాంతం ఉండేదట. ఇప్పుడు చెన్నై మహానగరమైంది. జనాభా ఎక్కువయ్యారు. ప్రస్తుతం చాలా తక్కువ అడవి ప్రాంతమే మిగిలింది. 10 సంవత్సరాల క్రితం వరకు చెన్నైలో వందల సంఖ్యలో చెరువులు ఉండేవట. ఇప్పుడు ఆ చెరువుల సంఖ్య కూడా చాలా తగ్గిపోయింది. ఆ కనిపించని చెరువుల్లో పెద్ద పెద్ద కంపెనీలు, బిల్డింగ్స్, మాల్స్, పలు అంతస్తుల ఇళ్ళ సముదాయాలను నిర్మిస్తున్నారు. ఈ కారణాల వలన భారీ వర్షాలు కురిసినప్పుడు నీళ్ళు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయి.

**సుబ్బారావు:** కాదు .... కాదు ... నీళ్ళు ఇళ్లలోకి ప్రవేశించడం కాదు. నీళ్ళు ఉండే చెరువుల్లో ఇల్లు కట్టుకున్నందువలనే ఇళ్లలోకి నీళ్ళు వచ్చాయి.

**తరుణి:** చూశావా నందినీ! ఇన్ని నష్టాలు జరిగినా మనలో మార్పు రావడంలేదు. చెట్లు మనకు ప్రాణం లాంటివి. అవి ఎంత మేలు చేస్తాయో తెలిస్తే మనం ఎప్పటికీ అలా చెయ్యం.

**నందిని:** వదినా! నువ్వు చెట్ల గురించి చెబుతుంటే వినాలని ఉంది. ఇంకా మరిన్ని విషయాలు చెప్పవా!

**తరుణి:** అలాగే నందినీ! చుట్టూ పచ్చదనం ఉంటే మనసుకు ప్రశాంతతను ఇవ్వడంతో పాటు సకారాత్మక ఆలోచనలు కలిగిస్తాయి. అసలు చెట్లు భూమి కోతను అడ్డుకొని సారవంతం చేస్తాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 3,37,848 జాతుల చెట్లు ఉన్నాయట. మన దేశంలో మాత్రం 29,859 జాతుల చెట్లు ఉన్నాయని అంచనా!

**సుబ్బారావు:** అలాగా! చాలా ఆశ్చర్యంగా ఉంది కదూ! భూమిమీద ఇన్ని రకాల చెట్లా?

**నందిని:** వదినా! చెట్లు వాతావరణంలోని కాలుష్యం పీల్చుకుంటాయని అంటారు ...అది నిజమేనా!

**తరుణి:** నిజమే నందిని. ఒక చెట్టు రోజుకి 21.77 కిలోల ప్రాణ వాయువును ఉత్పత్తి చేస్తుంది. 40 యేళ్ళ వయసున్న చెట్టు ఒక టన్నుకు పైగా కార్బన్‌డయాక్సైడ్‌ను గ్రహించి జీవరాశులకు అవసరమైన ఆక్సిజన్ ను అందిస్తుంది. ఒక పెద్ద చెట్టు ఒక రోజుకు నలుగురు వ్యక్తులకు సరిపోయే ఆక్సిజన్‌ను అందించగలదు.

**సుబ్బారావు:** వింటుంటే చాలా ఆశ్చర్యంగా ఉంది. చెట్లు మానవాళి జీవించడానికి ఎంతగా సహకరిస్తున్నాయో!



**తరుణి:** www.Trb Tnpsc.com నిషికి ఏడాదికి అవసరమైన కాగితాలను తయారు చేయాలంటే 18 అంగుళాల వ్యాసమున్న 100 అడుగుల కలప చెట్టు అవసరమవుతుంది. అంటే మనం ఏటా ఎన్ని కోట్ల చెట్లను నరికేస్తున్నామో కదా!

**నందిని:** ఎంత దారుణంగా అడవులను నరికివేస్తున్నాం..?

**తరుణి:** చెట్లు భూమిలో ఉండే నీటిని గ్రహించి, ఆ నీటిని ఆవిరి రూపంలో ఆకుల ద్వారా చుట్టూ ఉండే వాతావరణంలోకి విస్తరింపచేస్తున్నాయి. అందుకే చెట్లు ఉన్న చోట చల్లగా ఉంటుంది. అంతే కాదు 10 ఎయిర్ కండిషనర్లు రోజులో ఎంత చల్లదనాన్ని ఇవ్వగలదో ఒక చెట్టు అంత చల్లదనాన్ని ఇవ్వగలదు. చుట్టూ చెట్లున్న ప్రాంతంలో మన ఇల్లు ఉంటే ఎయిర్ కండిషనర్ అవసరం 30% తగ్గిపోతుంది. ఇంకో విషయం చెప్పనా! మనం ఇల్లు కట్టుకున్నప్పుడు ఒక మొక్క నాటితే ఐదేళ్ళలో దానివల్ల వచ్చే చల్లదనం కారణంగా మన కరెంట్ బిల్లు 3% తగ్గుతుంది. వేపచెట్టయితే చల్లదనం ఇవ్వడంతో పాటు వాతావరణంలోని కాలుష్యాన్ని ఎక్కువగా తనలోకి తీసుకుంటుంది.

**నందిని:** అబ్బ! ఎన్ని మంచి విషయాలను చెప్పావు వదినా! మన ఊర్లో కూడా మళ్ళీ పచ్చదనం వచ్చేలా మొక్కలను పెంచాలి.

**సుబ్బారావు:** అవును నందినీ! నువ్వు చెప్పింది కరెక్టే! మాటల్లో పడి పొద్దుపోయింది తెలియలేదు. పద భోంచేద్దాం (మళ్ళీ రాత్రయింది ..... ఇంట్లో తన భార్య కనిపించక సుబ్బారావు ఇల్లంతా వెతకడం ప్రారంభించాడు.)

**సుబ్బారావు:** తరుణీ ....తరుణీ... ఎక్కడ కనిపించడం లేదు. బయట వెతుకుతాను. తరుణీ! ఎక్కడబ్బా! మళ్ళీ వెతుకుతూ .... వెతుకుతూ .... ఊరి పొలిమేరల దాకా వచ్చేశాను. తరుణీ ఎక్కడా కనిపించడం లేదు. మళ్ళీ అడవిలో ఆ చెట్టు ..... పువ్వుల వాసన నన్ను ఎంతగానో ఆకర్షిస్తోంది. ఆ చెట్టు దగ్గరికి వెళ్ళి చూస్తాను. ఆహా! ఏమి అందం అడవిలో ఉన్న అన్ని చెట్లలోకి ఈ చెట్టు మాత్రం పువ్వులతో, పండ్లతో ఎంతో అందంగా ఉంది. మా ఊరంతా ఇలాంటి అందమైన వృక్షాలు పెరిగితే ఎంత బాగుంటుంది ...! అరే మర్చిపోయాను ఇంటికి వెళ్ళాలి ... నా భార్య ఇంటికి వచ్చేసిందేమో!

(సుబ్బారావు ఇంటికి వచ్చేటప్పటికి తెల్లవారుతుంది. ఇంట్లో చూస్తే అతని భార్య తరుణి కనిపిస్తుంది.)

**సుబ్బారావు:** అరె ..... తరుణీ ....! నువ్వు ఇక్కడే ఉన్నావా! నీ కోసం ఈ రోజు కూడా ఊరంతా వెదికాను. చివరికి అడవి దాకా వెళ్ళిపోయాను. అక్కడ ఒక అందమైన చెట్టు చూశాను. పువ్వులు, కాయలతో నిండిన ఆ చెట్టు అందం చూసినప్పుడు నువ్వే గుర్తొచ్చావు. ఆ చెట్టుని వదిలి రాబుద్ధి కాలేదు. అయినా నువ్వు గత రెండు రోజులుగా కనిపించడం లేదు? ఎక్కడికి వెళ్లావ్?

**తరుణి:** మీకు ఒక విషయం చెప్పాలి... నాకు సంబంధించిన ఒక రహస్యం చెపుతాను.

**సుబ్బారావు:** రహస్యమా ... !అదేమిటి ... తరుణీ!

**తరుణి:** నేను ఒక రోజు అడవిలో నడిచి వెళుతున్నప్పుడు ఒక మునీశ్వరుని దర్శనమైంది. ప్రకృతి పట్ల నాకు గల గౌరవం, ప్రేమ, అభిమానాన్ని గుర్తించి నాకొక వరం ఇచ్చాడు. నేను ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు చెట్టునయ్యే వరాన్ని నాకు ఇచ్చాడు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Trb Tnpsc.com

మన ప్రజలు ప్రకృతి పట్ల చూపిన నిర్లక్ష్యం నన్ను ఎక్కువ బాధిస్తుంది. ఇప్పటికే భూమిలోని జీవరాశులకు అపారమైన నష్టం వాటిల్లుతోంది. ఋతువులు గతి తప్పుతున్నాయి. అకాల వర్షాలు, చుక్క నీరు లేకుండా కరువు కాటకాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు ఒకవైపైతే ..... విపరీతమైన ఎండలకు మలమల మాడిపోతున్న ప్రజలు. ఇవన్నీ చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది. ప్రతి ఒక్కరూ "నాకేంటి .... ?" అంటూ చేతులు దులుపుకుపోతున్నారు. ప్రతి ఇంట్లో ఒక చెట్టు పెంచినా కాలుష్యం కరిగిపోతుంది. భూమండలం పచ్చగా ఉంటుంది. వాతావరణం చల్లబడుతుంది.



మీ గ్రామానికి నా వంతు సాయం చెయ్యాలనుకున్నాను. అందుకే ఆ మునీశ్వరుడు ఇచ్చిన వరాన్ని ఉపయోగించుకోవాలని రాత్రిపూట చెట్టుగా మారి ఊరిలో పెరుగుతున్న కాలుష్యాన్ని కొంచెమయినా తగ్గించి ప్రాణవాయువుని ప్రజలకు అందించాలని అనుకున్నాను. మీతో ఈ విషయం ఇన్నాళ్ళు చెప్పనందుకు నన్ను క్షమించండి.

**సుబ్బారావు:** నీలా ప్రతి ఒక్కరు ఈ ప్రకృతి గురించి ఆలోచిస్తే ఎంత బాగుంటుందో! నిన్ను చూస్తే నాకు చాలా గర్వంగా ఉంది .... తరుణీ!

**నందిని:** అవును అన్నయ్యా! వదిన చేస్తున్న పని ఎంతో ఉన్నతమైనది.

**తరుణి:** నందినీ..... నువ్వు!

**నందిని:** క్షమించు వదినా! నువ్వు చెప్పిన విషయాలన్నింటినీ నేను తలుపు చాటు నుండి విన్నాను. నువ్వు చెప్పింది కరెక్టే ...! మన ఊరు, మన నేల ... అన్న భావన మనందరిలో ఉండాలి. మనందరికీ చెట్లు ఎంత ముఖ్యమో నేను నా స్నేహితులందరికీ చెబుతాను. మేమందరం ఒక చెట్టును పెంచుతామని నీకు ప్రమాణం చేస్తున్నాను వదినా!

**సుబ్బారావు:** చాలా సంతోషంగా ఉంది నందినీ! మన ఇద్దరిలో ఇంత మార్పును తీసుకువచ్చింది మీ వదినే! వృక్షసంపదను మన తర్వాతి తరాలకు అందజేయాల్సిన బాధ్యత మనకున్నది. చెట్లు అడవులు ఉంటేనే భూమిపై మానవుని మనుగడ సాధ్యమవుతుంది. "వృక్షో రక్షతి రక్షితః" అన్నారు పెద్దలు. ఈరోజు నుంచి నేను కూడా ఒక మొక్కను పెంచుతాను తరుణీ!

**తరుణి:** చాలా సంతోషమండీ!



## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. స్వార్థం = స్వప్రయోజనం
2. ఎడారి = చెట్లు చేమలు లేని విశాలమైన నిర్జల భూమి
3. ఆక్సిజన్ = ప్రాణవాయువు
4. కొలిమి = కమ్మరి వాడు నిప్పునుంచు పల్లం.

### II. ప్రకృతి - వికృతి

1. అటవి - అడవి
2. భూమి - బూమి
3. ఆశ్చర్యం - అచ్చెరువు
4. ప్రాణం - పానం

### III కలిపి రాయండి

1. ఆలస్యము + అవుతుంది =
2. అవసరము + అవుతోంది =
3. దర్శనము + అయింది =
4. మేము + అందరం =

### IV. జతపరచండి

1. ఒక చెట్టు - చల్లదనం
2. కాగితాలు - 23000
3. వేప చెట్టు - 21.77 కిలోల ప్రాణవాయువు
4. చెట్ల జాతులు - వంద అడుగుల కలప చెట్టు

### V. ప్రశ్నలు

1. ఎందుకు ఎండలు ఎక్కువ అవుతున్నాయి?
2. చెట్లను ఎందుకు నరుకుతున్నారు?
3. వర్షాలప్పుడు నీళ్ళు ఎందుకు ఇళ్ళల్లోకి ప్రవేశిస్తున్నాయి?
4. ఒక చెట్టు ఎంత ప్రాణవాయువును అందిస్తుంది?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

5. కాగితాల తయారీకి ఎంత కలప అవసరం అవుతుంది?

6. చెట్లు ఉన్న చోట ఎందుకు చల్లగా ఉంటుంది?

## VI. విద్యార్థులకు సూచన

1. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలి.

## VII. ఉపాధ్యాయులకు సూచన

1. భారతదేశ పటంలో అడవులు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి విద్యార్థులకు వివరించండి.

## ప్రణాళికా పని

### క్రింది విషయాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 900 మిలియన్ చెట్లను ప్రతిరోజు 2,98,00,000 చెట్లను 20 మిలియన్ ఎకరాల అడవిని ప్రతిరోజు నరుకుతున్నారు. అందులో 30% చెట్లు కాగితం తయారీకి ఉపయోగిస్తున్నారు. మన దేశంలో నానాటికీ పెరిగిపోతున్న అడవులను అభివృద్ధి చేయడానికి గ్రీన్ ఇండియా మిషన్, నేషనల్ అగ్రో ఫారెస్ట్రీ పాలసీ NAP, NAP ప్లస్ పాలసీ, జాయింట్ ఫారెస్ట్ మేనేజ్మెంట్ ( NAP ), నేషనల్ ఎఫారెస్టేషన్ ప్రోగ్రాం మొదలైన సంస్థలు కృషి చేస్తున్నాయి. దాదాపు 1,40,000 చదరపు కిలోమీటర్లు జాతీయ రహదారులకు ఇరువైపులా చెట్లు పెంచుతున్నారు. మన దేశంలో ప్రస్తుతం ఐదు రాష్ట్రాలు చెట్లను పరిరక్షించడంతో పాటు అభివృద్ధి చేశాయి. ఆంధ్రప్రదేశ్ (2,141చ.కి.మీ) కర్ణాటక (1,011చ.కి.మీ), కేరళ(1,043చ.కి.మీ), ఒడిస్సా (885చ.కి.మీ)తెలంగాణ (565చ.కి.మీ)

ఈశాన్య రాష్ట్రాలలో 70% అటవీ ప్రాంతం ఉన్నా ఈ మధ్యకాలంలో కొంత మేరకు తగ్గింది. మిజోరాం(531చ.కి.మీ) నాగాలాండ్(450చ.కి.మీ) అరుణాచలప్రదేశ్ (190చ.కి.మీ) త్రిపుర(164చ.కి.మీ) మేఘాలయ (116చ.కి.మీ) ముఖ్యంగా వ్యవసాయం ఇతర అభివృద్ధి పనులు, వ్యాపారం కోసం అడవులను నరికి వేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు కూడా అడవులు నశించిపోవడానికి ఒక కారణం.

### ప్రశ్నలు

1. ప్రపంచవ్యాప్తంగా అడవులు ఎలా నశించిపోతున్నాయి?

2. మనదేశంలో అడవుల పరిరక్షణకు కృషిచేస్తున్న సంస్థలేవి?

3. జాతీయ రహదారులకు ఇరువైపులా ఎన్ని చెట్లను పెంచారు?

4. మనదేశంలో అడవుల అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలేవి?

5. అడవులు నశించడానికి గల కారణాలు ఏవి?




www.Trb Tnpsc.com

ఉపవాచకం

# విభాగం 7

## 7.3 తృప్తికి మించిన ఐశ్వర్యం ఏముంది?



చాలా కాలం కిందట గ్రీకు దేశంలో మిడాస్ అనే రాజు ఉండేవాడు. అతడు గొప్ప ధనవంతుడు. అతని రాజ భవనంలో ఒక పెద్ద గది నిండా బంగారం ఉండేది. కాని అతనికి తృప్తి ఉండేది కాదు. సంతోషం ఉండేది కాదు. ఇంకా బంగారం కూడబెట్టాలనే ఆశ, ప్రతి రాత్రీ బంగారం దాచిన గదిలోకి పోయి, బంగారమంతా చూసుకుంటూ మురిసిపోయేవాడు.

అతడొక రోజు రాత్రి, రోజులాగానే గదిలో బంగారాన్ని చూస్తూ "నా దగ్గర ఇంకా ఎక్కువ బంగారం ఉంటే ఎంత బాగుండేది! ఇంకో గదిని కూడా ఆ బంగారంతో నింపేవాడిని కదా! అని మనసులో అనుకున్నాడు. హఠాత్తుగా అతని ముందు ఒక దేవత ప్రత్యక్షమై 'మిడాస్ నీకేం కావాలి?' అని అడిగింది. వెంటనే అతడు 'నేను తాకిన ప్రతిదీ బంగారం కావాలి' అన్నాడు. ఇప్పటికే నీ దగ్గర కావలసినంత బంగారం ఉంది. ఇంకా ఏం చేసుకుంటావ్! అని దేవత ప్రశ్నించింది. ఈ బంగారం ఏం సరిపోతుంది? కూర్చుని తింటే కొన్ని రోజుల్లోనే కరిగిపోతుంది. అందువల్ల మరింత బంగారం కోసం తాను తాకిందల్లా బంగారంగా మారాలని ఆ దేవతను వరం కోరాడు. సరే 'నీ కోరిక నెరవేరుతుంది. రేపు ఉదయం నుండి నీవు తాకిన ప్రతి వస్తువు పసిడిగా మారుతుంది' అని దేవత అంతర్ధానమైంది.

మిడాస్ ఎంతో సంతోషించాడు. ఏయే వస్తువులను తాకి వాటిని బంగారంగా మార్చాలో ఆలోచిస్తూ ఆ రాత్రి గడిపాడు. మరునాడు వేకువనే నిద్రలేచి ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురుచూస్తూ కూర్చున్నాడు. తెల్లవారగానే తన పడకను మొదట తాకాడు. వెంటనే అది బంగారంగా మారిపోయింది. గదిలోని అనేక వస్తువులను తాకాడు. తాకిన ప్రతి వస్తువు బంగారంగా మారిపోయింది. అతడు ఆశ్చర్యపోయాడు.

మిడాస్ ఆనందంతో ఉద్యానవనంలోకి వెళ్ళాడు. తోటంతా అందమైన పుష్పాలతో కళకళలాడుతూ ఉంది. దేవత తనకిచ్చిన వరాన్ని మరిచిపోయి వాటిని తాకాడు. వెంటనే అవి పసిడి పువ్వులుగా మారిపోయాయి. 'సహజమైన పువ్వుల కంటే బంగారు పువ్వులు ఎంత అందంగా ఉన్నాయి' అని అనుకొన్నాడు. అతనికి ఆకలి



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

వేసింది. భోజనాల గదిలోకి వెళ్ళాడు. సేవకులు రకరకాల ఆహార పదార్థాలు, పానీయాలు తెచ్చి పెట్టారు. అతడు చేతిలోకి తీసుకొన్న ప్రతి పదార్థం బంగారంగా మారింది. పానీయాలు బంగారు ద్రవాలు గా మారిపోయాయి. అతనికి బాధ కలిగింది. అంతలో ముద్దుల కూతురు పరిగెత్తుతూ వచ్చి అతని ఒడిలో కూర్చుంటుంది. పాపం.... వెంటనే ఆ పాప కూడా బంగారు బొమ్మ అయిపోయింది. ఈసారి అతని ఆశ్చర్యానికి దుఃఖం తోడైంది. తినడానికి తిండి లేదు. తాగడానికి నీరు లేదు, తన ప్రియమైన కూతురు బంగారమైపోయింది. ఏది తాకినా బంగారమవుతోంది. చాలా దుఃఖించాడు, భయపడ్డాడు. "ఓ దేవతా! నన్ను క్షమించు! ఈ వరాన్ని వెనక్కు తీసుకొని నన్ను ఈ బాధనుండి విముక్తున్ని చెయ్యి" అని వేడుకుని చెంపలు వేసుకొన్నాడు. దేవత చిరునవ్వుతో ప్రత్యక్షమై 'ఇంకా ఏం కావాలి మిడాస్' అని అడిగింది.

అప్పుడు ఆ దేవత పాదాల ముందు సాష్టాంగపడ్డాడు. "ఓ దేవతా! నన్ను క్షమించు, నా దురాశకు తగిన శిక్ష వేశావు, బుద్ధి వచ్చింది. నీవిచ్చిన వరాన్ని ఉపసంహరించు. నా కూతుర్ని ఇతర వస్తువుల్నీ మామూలుగా ఉండేటట్లు చెయ్యి తల్లీ!" అని వేడుకున్నాడు. దేవత జాలిపడి "తథాస్తు" అంది. ఆనందంతో పాపను తాకాడు. వెంటనే మామూలు పాప రూపమొచ్చింది. ఆ తర్వాత తొందర తొందరగా ఆహార పానీయాలను ముట్టుకున్నాడు. అవి యథారీతిగా మారిపోయాయి. గబగబా భోజనం చేశాడు. నీళ్ళు తాగాడు. ఆనందంతో వెళ్ళి పడకపై నడుం వాల్చాడు, పడక కూడా మామూలుదైపోయింది.

హాయిగా పడకపై కూర్చొని 'దురాశ ఎంత చెడ్డది' అనుకున్నాడు. తృప్తిగా ఉండటమే మంచిదనుకున్నాడు. తోటలోకి వెళ్ళాడు. ప్రతి పువ్వును తాకి వాటిని మామూలు పువ్వులుగా మార్చాడు. దేవత సంతోషించింది.

"బాలలూ! దురాశ దుఃఖానికి హేతువు కదా"

## అభ్యాస వేదిక

ప్రశ్నలు

1. 'మిడాస్' ఏ దేశానికి రాజు?
2. మిడాస్ ఎలా మురిసిపోయేవాడు?
3. దేవత మిడాస్‌కు ఇచ్చిన వరం ఏమిటి?
4. మిడాస్ తాకగానే ఏవేవి బంగారంగా మారాయి?
5. మిడాస్ చివరకు ఏమి అనుకొన్నాడు?

సూక్తి

రైతులు విద్యావంతులైతేనే వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది

- జ్యోతిరావు పూలె.



www.Trb Tnpsc.com

విభాగం 7

వ్యాకరణం

## 7.4 క్రియలు

1. సకర్మక క్రియ 2. అకర్మక క్రియ

1. సకర్మక క్రియ : కర్మను కోరు క్రియ (కర్మ కలిగిన క్రియ)

ఉదా॥ అరుణ పాట పాడెను.

కర్త కర్మ క్రియ

2. అకర్మక క్రియ : కర్మను కోరని క్రియ (కర్మ లేని క్రియ)

ఉదా॥ అరుణ పాడెను.

కర్త క్రియ

పై వాక్యంలో క్రియ "పాట" అనే "కర్మ" లేకుండానే వాక్యార్థాన్ని పూర్తి చేసింది. కాబట్టి ఇది కర్మలేని క్రియ.

ప్రణాళికా పని

కింది సకర్మక వాక్యాలను అకర్మక వాక్యాలుగా మార్చి రాయండి.

1. నేను బడికి చదవడానికి వెళతాను.

జ) ----------------------

2. కాకి పైకి ఎగిరింది.

జ) -------------------

3) వేటగాడు పులిని వేటాడాడు.

జ) -----------------

4) గుడిలో దేవుడిని వేడుకోవడానికి వెళ్ళాను.

జ) ----------



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

**కింద ఇచ్చిన పదాల సహాయంతో అకర్మక వాక్యాలను సకర్మక వాక్యాలు[illegible]** www.Padasalai.Net

1. నాకు కలలు వస్తాయి. (నిద్రలో)

   జ) -------------------------

2) నది ప్రవహిస్తూ ఉంటుంది. (నీరు)

   జ) -----------------------

3) సూర్యుడితో చీకటి తొలగిపోయింది. (ఉదయంతో)

   జ) ------------------------

4) మంచుతో నీరు గడ్డకట్టింది. (కురవడంతో)

   జ) ---------------------------



www.Trb Tnpsc.com

# విభాగం 8

పద్యభాగం

## 8.1 సంక్రాంతి

రాయప్రోలు సుబ్బారావు

**అభ్యసన లక్ష్యాలు:**

- తెలుగు పండగల గురించి తెలుసుకోవడం
- రాయప్రోలు వారి కవితా శైలిని తెలుసుకోవడం

**కవి పరిచయం:**



కవి : రాయప్రోలు సుబ్బారావు

కాలం : 20వ శతాబ్దం

రచనలు : తృణకంకణం, కష్టకమల, స్నేహలత, మాధురీ దర్శనం, వనమాల పియూషలహరి.

శైలి : వీరి శైలి సరళమైన పదాలతో సున్నితమైన భావాలతో మధురంగా ఉంటుంది.

**పాఠ్యభాగ నేపథ్యం:**

సంక్రాంతి తెలుగు వారి పండుగ. సంక్రాంతి సమయంలో పల్లె ప్రజలు ఎంత ఆనందంగా ఉంటారో, ప్రకృతి ఎంత రమణీయంగా ఉంటుందో రాయప్రోలు సుబ్బారావు గారు ఈ పాఠంలో వర్ణించారు. ప్రస్తుత పాఠ్యభాగం "పియూష లహరి" అనే సంపుటి నుండి గ్రహించబడింది.

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చ సంక్రాంతి
తేనెవాకలు పాఱు తెనుగు వాడలకు
అందాలు పొంగేటి ఆంధ్ర భూములకు
　　　　వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
　　　　వచ్చింది వచ్చింది లచ్చ సంక్రాంతి



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net



పంటరాసులపైన పవళించి లేచి
తేట తటాకాల తీర్థమ్ము లాడి

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చ సంక్రాంతి

వన్నె ముగ్గుల పెట్టి వాకిళ్ళముందు
పూదేనెతో చారు పోతాము రారె
వెల్ల జాదుల వెల్లువీధి వేదికలు
గంపలతో పండ్లు నింపేమురారె.

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చ సంక్రాంతి

అరటి స్తంభాలతో అందగాంతాము
బంతి పూదండలన్ భాగించుదాము
తామరాకులతోడ మెలికలేతాము.

**ఆలోచించండి? – చెప్పండి?**

1. సంక్రాంతి పండుగను తమిళనాడులో ఏ పేరుతో జరుపుకుంటారు.



www.Trb Tnpsc.com



వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చ సంక్రాంతి

చందనం బపరంజి బిందెలన్ నింపి
పసుపు కుంకుమాలకు పళ్ళాల బోసి
పొన్నాకు విస్తళ్ళ భోగంబు పెట్టి
ఆరడింపు మటంచు ఆమంత్రింతాము.

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చ సంక్రాంతి

కళ్యాణ కంఠి ఈ కన్నె సంక్రాంతి
భోగాల బాల ఈ భోగి సంక్రాంతి
వేడకల్ విప్పార తోడి తెత్తాము.

రావేమె రావేమె రాగాల కొమ్మ!
రావేమె రావేమె రతనాల బొమ్మ!



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

భావాలు:

www.Padasalai.Net

పచ్చని (పైరులనే) చీరనలంకరించుకుని శోభాయమానంగా సంక్రాంతి లక్ష్మి వచ్చింది. తేనెలొలికే తెలుగు పల్లె సీమలకు, సస్యశ్యామలంగా ప్రకృతి అందాలతో అలరారుతున్న ఆంధ్రదేశంలోకి ప్రవేశించింది.

రైతులు శ్రమించి పుష్కలంగా పండించిన ధాన్యపు రాశులపై పవళించి, చల్లని నీటితో నిండిన చెరువుల్లో స్నానం చేసి వచ్చింది సంక్రాంతి కన్య.

రంగుల రంగుల ముగ్గులతో వాకిళ్ళను అలంకరిద్దాం. సువాసనలతో నిండిన పువ్వులను కోసుకొని వద్దాం రండి. తెల్లజాజి పువ్వులతో అలంకరించిన వీధులలోని వేదికలు అందంతో ప్రకాశిస్తున్నాయి. ఆ వేదికలను పండ్ల గంపలతో నింపుదాం రండి.

ఇంటి గుమ్మాలను, వేదికలను అరటి చెట్లతో అందంగా అలంకరిద్దాం. బంతి పువ్వుల దండలను వేదిక చుట్టూ కడుదాం. తామరాకులతో దడులు కడదాం. అవి విడిపోకుండా కలువ కాడలతో మెలికలు వేద్దాం.

బిందెల నిండా చందనంతో నింపి, పసుపు, కుంకుమలను పళ్ళాలలో పోసి, పొన్నాకులతో పెద్ద విస్తళ్ళను కుట్టి అందులో పంచభక్ష్య పరమాన్నాలను పెట్టి భోజనం చెయ్యడానికి (ఆరగించడానికి) సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానిద్దాం.

ఈ సంక్రాంతి కన్య మంగళకరమైనది. భోగభాగ్యాలను ఇచ్చేది నృత్యాలతో, నాట్యాలతో ప్రియమైన రాగాలతో సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానిద్దాం.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు:

1. తేనెవాక = తేనె జల్లులు
2. వాడ = ఊరు
3. చందనం = గంధం
4. అపరంజి = బంగారం
5. తటాకం = చెరువు
6. ఆమంత్రించు = ఆహ్వానించు

### II. ప్రకృతి – వికృతి

1. లక్ష్మి – లచ్చి
2. వర్ణం – వన్నె
3. స్తంభం – కంబం
4. కన్నె – కన్నియ



### III. www.Trb Tnpsc.com రాయండి:

1. తీర్థమ్ములాడి
2. పొన్నాకు
3. ప్రియమైన

### IV. కింది వానికి సొంతవాక్యాలు రాయండి:

1. తటాకం
2. చందనం
3. వాకిళ్ళు
4. త్యాగం

### V. ప్రశ్నలు

1. సంక్రాంతి ఆంధ్ర దేశంలోకి ఎలా ప్రవేశించింది?
2. వేదికలను ఎలా అలంకరించారు?
3. సంక్రాంతి లక్ష్మిని ఎలా ఆహ్వానించారు?

### VI. విద్యార్థులకు సూచనలు:

తెలుగువారు జరుపుకొనే కొన్ని పండుగలపేర్లను, వాటి ప్రత్యేకతలను ఒక పట్టికలో రాయండి.

### VII. ఉపాధ్యాయులకు సూచనలు:

పండుగలు ఎందుకు జరుపుకుంటామో వాటి ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

కింది వాక్యాలను చదవండి. వీటిని పట్టికలో నున్న తెలుగు భాషా ప్రక్రియలలో సరైన వాటితో జతపరచి వాటిని వాక్యాలుగా రాయండి.

అ. ఉప్పు కప్పురంబు ఒక్క పోలికనుండు --------------

ఆ. అదిగో అల్లదిగో శ్రీహరి వాసము ----------

ఇ. నేను అన్నం తిని బడికి వెళతాను ----------

ఈ. బొబ్బిలి పులిని నేనురా సై దేశ రక్షణ చేసేదరా --------

ఉ. శ్రీ మద్రమారమణ గోవిందా హరి ---------

ఉదా॥ “ఉప్పుకప్పురంబు నొక్క పోలికనుండు' అనేది పద్య ప్రక్రియ

హరికథ
సంకీర్తన
బుర్రకథ
వచనం
పద్యం



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

విభాగం
8

గద్యభాగం

# 8.2 వాల్మీకి

అభ్యసన లక్ష్యాలు:

- సంస్కృత రామాయణాన్ని తెలుసుకుందాం.
- వాల్మీకి గొప్పతనాన్ని, పట్టుదలను తెలుసుకుందాం.

మనదేశంలో సంస్కృతంలో ఆదికవిగా ప్రసిద్ధి పొందినవాడు వాల్మీకి మహర్షి. ఇతని అసలు పేరు రత్నాకరుడు. ఈయన రచించిన మహాకావ్యమే రామాయణం.

రత్నాకరుడు మొదట వేటగాడుగానూ, బందిపోటుగానూ జీవనం సాగించేవాడు. అంతేకాకుండా, అడవి మార్గంలో వెళ్ళే బాటసారుల వద్ద ఉన్న ధనాన్ని కూడా దోచుకునేవాడు.

ఒక రోజు రత్నాకరుడు అడవిలో దొరికిన వాటితో తొందరగా ఇంటికి చేరుకొన్నాడు. వెంటనే అతని భార్య 'ఇంతలోనే తిరిగొచ్చారేమిటి? ఇంకా ఏమైనా దొరుకుతాయేమో చూడకూడదా?" అని అంది. దానికి రత్నాకరుడు ఏమైతేనేం? రేపు చూడు! నా తడాఖా! ఎంత పట్టుకొస్తానో అంటూ గబగబా బయటికి వెళ్లిపోయాడు.




ఒకరోజు సప్త ఋషులు ఆ మార్గంలో రావడం రత్నాకరుడు చూశాడు. వాళ్ళని అడ్డగించి, ఆగండి! ఆగండి! మీకు మీ ప్రాణాల మీద ఆశ ఉంటే మీవద్ద ఉన్న సొమ్మంతా ఇచ్చేయండి అని గద్దించాడు. 'అయ్యా మేం తపస్సు చేసుకొనే మునులం, మావద్ద ఏముంటుంది నాయనా? పొట్టపోసుకోవడానికి ఇలాంటి పాపకార్యాలు చేస్తున్నావే, ఒక విషయం అడుగుతాను, సమాధానం చెబుతావా? అన్నాడు వాళ్ళలో ఓ ఋషి.

'అదేదో అడిగి చావు! నీలాంటి వాళ్ళు దాపరిస్తే నేను నా పెళ్ళాం బిడ్డల్ని ఎలా పోషిస్తాను? అన్నాడు వేటగాడు. ఈ పాపకార్యాలు చేస్తూ నీ భార్యాబిడ్డల్ని పోషిస్తున్నావు గదా! నీవు సంపాదించిన పాపంలో వాళ్ళు కూడా భాగం స్వీకరిస్తారా?' అని అన్నాడు ఆ ఋషి. 'నిస్సంశయంగా పంచుకుంటారు' అన్నాడు



www.Trb Tnpsc.com



రత్నాకరుడు. "అయితే ఇప్పుడే వెళ్ళి ఈ విషయం వాళ్ళనడిగి మాకు చెప్పు, అంతవరకు మేము ఇక్కడే ఉంటాం" అన్నారు ఆ ఋషులు. 'అయితే ఇక్కడే ఉండండి! మీ మాటల మీద నమ్మకంతో వెళ్ళిపోతున్నాను' అంటూ ఆ కిరాతకుడు గబగబా తన గుడిసెలోకి వెళ్ళి భార్యాబిడ్డలతో ....... "ఏమే! నేను దారిదోపిడి చేసి తెచ్చేవన్నింటినీ తీసుకుంటున్నారు కదా! మరి నా పాపంలో కూడా భాగం పంచుకుంటారా! అని అన్నాడు. ఆం! అదెలా సాధ్యం? నువ్వు చేసే పాపం నీకే చెందుతుందిగానీ, మేమెలా భాగం పంచుకుంటాం? అసలు మీ పాపాల్ని మేమెందుకు పంచుకోవాలి? అని అంది రత్నాకరుని భార్య. భార్య మాటలు విన్న కిరాతకునికి పై ప్రాణం పైనే పోయింది. 'ఓరి దేవుడా! మరి భార్య ఏమిటి? బిడ్డలేమిటి? పాపం అంతా నాకే తగులుతుందా!' అని దగ్ధ హృదయంతో ఋషుల దగ్గరికి వచ్చాడు.

అతనిని చూసిన ఆ ఋషులు, నీ భార్య బిడ్డలేమన్నారు? అని అడిగారు. 'స్వామీ! నేను మహా పాపిని! మీరే నన్ను కాపాడాలి' అంటూ జరిగిన విషయాలను వివరించి, వారి పాదాల మీద పడ్డాడు రత్నాకరుడు.

కిరాతకునిలోని బాధను చూసి 'బాధపడకు నాయనా! అదిగో! ఆ చెట్టుకింద కూర్చొని 'మ, రా' అంటూ తన్మయత్వంతో జపం చేయి. అన్య విషయాలు ఏవీ ఆలోచించకు! మేం తిరిగి వచ్చేవరకు 'మ, రా' మంత్రం స్మరిస్తూనే ఉండు. భగవంతుడు నిన్ను ఆశీర్వదిస్తాడు అని తెలియజేసి వెళ్ళిపోయారు.

ఆ క్షణం నుండే కిరాతకుడు ఒక చెట్టు నీడన కూర్చొని 'మ, రా' మంత్రాన్ని జపించడం మొదలు పెట్టాడు. ఆ మంత్రమే 'రామ' అనే తారకమంత్రమైంది. రోజులు, నెలలు, సంవత్సరాలు గడిచినా అతడు కూర్చున్న స్థానం నుండి లేవనేలేదు. 'మ, రా' మంత్రాన్ని జపించడమూ మానలేదు. క్రమంగా అతని చుట్టూ ఒక వల్మీకం ఉద్భవించి అతణ్ణి పూర్తిగా ఆవరించుకొంది. చివరికి ఒకరోజు సప్తర్షులు అక్కడికి తిరిగి రానే వచ్చారు. పుట్టలో కూరుకుపోయిన అతన్ని 'నాయనా వాల్మీకి! పుట్ట నుంచి బయటికి రా!' అని పిలిచారు. అప్పుడతను దివ్య తేజస్సుతో ప్రకాశిస్తున్న ఋషి రూపంలో ఆ వల్మీకం నుంచి బయటకి వచ్చాడు.

'వల్మీకి' అంటే 'పుట్ట' అని అర్థం. నీవు వాల్మీకి ఋషిగా ఈ భూమండలమంతటా ప్రసిద్ధి పొందుతావు అని ఆశీర్వదించారు. తీవ్ర తపోసాధనలు సాగించి అమిత తేజస్విగా ప్రకాశించాడు వాల్మీకి మహర్షి. ఆ అడవిలో ఉన్న ఋషులందరూ ఆయన మీద ఎంతో భక్తి శ్రద్ధలు చూపేవారు. అప్పుడప్పుడు సత్సంగం కోసం అక్కడికి వచ్చేవారు.

కొన్ని సంవత్సరాల తరువాత ఒకరోజు నారద మహర్షి వాల్మీకి ఆశ్రమానికి విచ్చేశాడు. విచ్చేసిన నారదమహర్షిని 'మీ రాకతో ఈ ఆశ్రమం పావనమైంది. దయచేయండి అని స్వాగతించి ఆయనకు

9



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

తగిన ఉపచారాలు చేశాడు. త్రిలోక సంచారి అయిన నారదునితో మిమ్మల్ని ఒక విషయం అడగదల్చుకున్నాను స్వామీ! 'మానవులందరిలోనూ సర్వశ్రేష్ఠుడూ, ఆదర్శప్రాయుడైన వ్యక్తి ఎవరో దయతో తెలపండ' ని వాల్మీకి విన్నవించుకున్నాడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. సంస్కృతంలో ఆదికవిగా ప్రసిద్ధి పొందిన వారెవరు?
2. సప్తఋషులు ఏ మంత్రాన్ని కిరాతకునికి చెప్పారు?
3. వల్మీకమంటే ఏమి?

మంచి ప్రశ్నే అడిగావు. ప్రస్తుతం అయోధ్యను పరిపాలిస్తున్న శ్రీరామచంద్రుడు మానవులందరిలో ఆదర్శప్రాయుడు. ఆ రామచరితాన్నే చెబుతాను. శ్రద్ధగా విను! అని నారద మహర్షి శ్రీరామ చరితాన్ని వివరించాడు. రామచరితను వింటూ ఆహా! ఎంత అద్భుతమైన చరిత్ర! దీనిని వినిపించిన మీకు ఎలా ధన్యవాదాలు అర్పించుకోవాలో తెలియడం లేదని నారదుల వారి పాదాల మీద పడ్డాడు. శ్రీరామ చరిత్ర వాల్మీకి హృదయంలో అలాగే హత్తుకుపోయింది. రామగాథ అతనికి ఎంతగా నచ్చిందో చెప్పడానికి మాటలు చాలవు.

వాల్మీకి ఆశ్రమం 'తమసా' నదికి సమీపంలో ఉంది. ఎప్పటిలాగే ఒక రోజు ఉదయం ఆయన స్నానం చేయటానికి ఒక శిష్యుని వెంటబెట్టుకుని బయలుదేరాడు. దారి మధ్యలో ఒక చెట్టుపై చక్రవాక పక్షులజంట ఆనందంతో, ప్రేమతో ఉండటం గమనించాడు. అదే సమయానికి ఒక వేటగాడు ఆ రెండు పక్షులలో మగ పక్షిని బాణంతో కొట్టాడు. అది కింద పడి గిలగిలా కొట్టుకోవడం చూసి ఆడపక్షి ఏకధాటిగా విలపించసాగింది. వేటగాడు తాను చంపిన పక్షిని తీసుకుపోవడానికి వచ్చాడు. కోపంతో వాల్మీకి 'ఇదేమి ఘోరం! పాపిష్టివాడా పాషాణ హృదయుడవై ఇలా పక్షిని చంపేశావే. నువ్వేం బాగుపడతావ్? అంటూ తన శోకాన్ని తట్టుకోలేక ఛందోబద్ధంగా తన నోటి నుంచి వెలువడ్డ మాటలే శ్లోకంగా మారింది. ప్రపంచంలోనే ఇదే మొదటిసంస్కృత శ్లోకంగా పరిణమించింది.

ఆ రోజే సృష్టికర్తయైన బ్రహ్మదేవుడు వాల్మీకి ఆశ్రమం రావడం, బ్రహ్మదేవులకు శుభస్వాగతం కోరడం, వాల్మీకి యశస్వీభవ! అని ఆశీర్వదించడం లాంటివి చకచకా జరిగిపోయాయి. దేవ దేవా! అయితే నేను ఏం చేయాలో సెలవివ్వండి అని బ్రహ్మదేవుణ్ణి వేడుకున్నాడు వాల్మీకి. నాయనా శ్రీరామచరితం నారదుని ద్వారా విన్నావు కదా! ఆ కథను నీవు శ్లోకాలుగా రాసి కీర్తించాలి. శ్రీరామకథను రాయడానికి పూనుకున్న మరుక్షణం నుంచి రామ కథ మొదలు నుంచి చివరి వరకు నీ కళ్ళ ముందే జరిగినట్లు చూడగలవు. ఆ దృశ్యాలను శ్లోకాలుగా రాసుకుంటూ వెళ్ళమని చెప్పి బ్రహ్మదేవుడు అంతర్ధానమయ్యాడు.

ఆ రోజు నుండి వాల్మీకి ధ్యానయోగ స్థితుడయ్యాడు. ఆ యోగస్థితిలో రామాయణంలోని ప్రతి సంఘటన కళ్ళముందు జరిగినట్లు కనిపిస్తూ ఉంది. వాల్మీకి తన దివ్య దృష్టితో చూసిన దృశ్యాలన్నింటిని శ్లోకాలలో రాస్తూ గానం చేయసాగాడు. ఆ శ్లోకాలను లయబద్ధంగా గానం చేయడం విని, ఆశ్రమవాసులు ఇతర ఋషులు ఆస్వాదిస్తూ పరమానందభరితులయ్యారు. వాల్మీకి రచించిన రామాయణం భూమ్యాకాశాలు ఉండేవరకు ఆదికావ్యమై చిరస్థాయిగా ప్రసిద్ధి పొందుగాక! అని బ్రహ్మదేవుడు ఆశీర్వదించాడు.



www.Trb Tnpsc.com

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. ప్రసిద్ధి = బాగా పేరు పొందిన
2. బాటసారి = కాలినడకన పోయేవారు
3. స్వీకరించు = తీసుకొను
4. కిరాతకుడు = చెడ్డవాడు, వేటగాడు
5. ఉచ్చరించు = పలుకు
6. పావనమైంది = తరించింది
7. సృష్టికర్త = బ్రహ్మదేవుడు
8. పాషాణం = విషం

### II. ప్రకృతి -వికృతి

1. కావ్యం - కబ్బం
2. అడవి - అటవి
3. ఆశ - ఆస
4. పక్షి - పక్కి
5. ప్రాణం - పానం
6. కీర్తి - కీరితి

### III. ప్రశ్నలు

1. సప్త ఋషులు అన్న మాటలకు కిరాతకుడిలో వచ్చిన మార్పును వివరించండి.
2. మహర్షులు కిరాతకునికి తెల్పిన మంత్రం ఏమిటి? అతను ఆ మంత్రాన్ని ఎలా స్మరించాడు?
3. నారద మహర్షిని వాల్మీకి అడిగిన విషయమేమిటి?
4. బ్రహ్మదేవుడు వాల్మీకికి ఏమని చెప్పి మాయమయ్యాడు?

### IV. విద్యార్థులకు సూచన

1. వాల్మీకి లాంటి ఇతర కవుల జీవిత చరిత్రలను సేకరించండి.

### V. ఉపాధ్యాయులకు సూచన

1. రామాయణ కర్త వాల్మీకి గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు సవివరంగా చెప్పాలి.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## ప్రణాళికా పని

1. పట్టుదలతో సాధించలేనిది ఏమీ లేదని కొన్ని కథల ద్వారా చెప్పండి.

**సూక్తి**

మన సంస్కృతీ, సంప్రదాయాలను మనం గౌరవించుకోవాలి, రక్షించుకోవాలి.




www.Trb Tnpsc.com

విభాగం 8

ఉపవాచకం

# 8.3 సక్తుప్రస్థుడు



పాండవులు శ్రీకృష్ణుని సహాయంతో అశ్వమేధ యాగాన్ని అద్భుతంగా నిర్వహించారు. ధర్మరాజు సర్వ ప్రజలకు ఆనందం కలిగేటట్లుగా అమితమైన ధనధాన్యాదులిచ్చి, బ్రాహ్మణులకు అధికమైన బహుమానాలిచ్చాడు. అఖిల జనులు ఆశ్చర్యపడేటట్లుగా తేనె సొనలు జాలువారగా పూలవాన కురిసింది.

ఆ సమయంలో ఒక బిలం నుండి నకులం ఆ విప్రజన సమూహంలోనికి వచ్చి, "ఈ అశ్వమేధయాగం సక్తుప్రస్థుడి మహాధర్మానికి వీసమంత కూడా సాటిరాదు" అని చెప్పింది. ఈ మాటలు విన్న సభాసదులు సంభ్రమాశ్చర్యాలకులోనై "ఈ యజ్ఞంలో మంత్ర పఠనం, కర్మకాండ నిర్వహణ, దానధర్మాలు నిర్వహింపబడ్డాయి. అనేక దేవతలు ఈ యాగాన్ని ప్రశంసించారు. ఏ కారణం చేత ఈ మహాయజ్ఞాన్ని కించపరుస్తున్నావు? అని ప్రశ్నించారు. ముంగిస వారితో, "సభాసదులారా! వినండి. పుణ్యభూమిగా ప్రసిద్ధికెక్కిన కురుక్షేత్రంలో సక్తుప్రస్థుడనే గొప్ప బ్రాహ్మణుడున్నాడు. అతడికి కోరికలు లేవు. కోపం రాదు. సద్గుణ సంపన్నుడు. అతడికి తపస్సే సంపద. నియమనిష్ఠలే అతని ఆస్తి. అతడికి భార్య, కొడుకు, కోడలు ఉన్నారు.

ఇలా ఉండగా ఒకసారి వానలు కురవలేదు, పంటలన్నీ ఎండిపోయాయి. తిండి దొరకడమే కష్టంగా ఉంది. పంట పొలాల్లో ఎంత వెదికినా కావలసిన ధాన్యం లభించేది కాదు. వారి ఆకలి తీరేది కాదు. ఒక నాడు ఎలాగో ఉదయం నుండి సాయంత్రం దాకా కష్టపడి నలుగురికి సరిపడా తృణధాన్యం వెదికి తెచ్చారు. ఆ ధాన్యాన్ని దంచగా నాలుగు మానికల పేలపిండి అయ్యింది. ఆ పిండిని నలుగురూ పంచుకొని భుజించబోతుండగా, బాటసారియైన బ్రాహ్మణుడొకడు వారి వద్దకు వచ్చాడు. ఆ విప్రుని చూచిన నలుగురూ సంతోషంతో అతడికి ఎదురుగా వెళ్ళి, సాదరంగా ఇంటికి తీసుకొనిపోయి, పీట మీద కూర్చుండబెట్టారు. ఆ బ్రాహ్మణోత్తముని కాళ్ళు కడిగారు. అప్పుడు సక్తుప్రస్థుడు వినయంతో, "ఓ విప్రోత్తమా! ఈ పేలపిండి పాపం చేసి సంపాదించింది కాదు. దయచేసి దీనితో మీ ఆకలి తీర్చుకోండి" అని తన వంతు పేలపిండిని సమర్పించాడు. బాటసారిగా వచ్చిన బ్రాహ్మణుడు ఆ పిండిని భుజించాడు కానీ అతడికి తృప్తి కలగలేదు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

దీన్ని గమనించిన మునిపుంగవుడైన సక్తుప్రస్థుడు "ఇతణ్ణి ఏ విధంగా తృప్తి పరచాలి?" అని మనస్సులో ఆందోళనపడుతుండగా అతని భార్య, భర్త మనోభావాన్ని తెలుసుకొని "నా వంతు పేలపిండిని ఇస్తాను. మీరీ బ్రాహ్మణుని తృప్తిపరచండి" అని చెప్పింది. అప్పుడు సక్తుప్రస్థుడు తన భార్య ఆయాసమూ, ఆకలిని కళ్ళారా చూస్తూ "ఓ ఉత్తమాంగనా! నోరులేని జంతువులు, పక్షులు తాము వెదికి తెచ్చిన తిండిని ప్రేమతో తమ భార్యలకు పెడుతున్నాయి. అలాంటప్పుడు నీ భోజనాన్ని నేను తీసుకోవడం తగదు. తన భార్య సంతోషం కోరని నీచుడు ఈ లోకంలో అప్రతిష్ఠ పాలౌతాడు. నరకలోకంలో చిత్రహింసలకు గురి కావలసి ఉంటుంది." ఆ మాటలు విన్న సక్తుప్రస్థుడు భార్య 'స్త్రీకి చుట్టమైనా, తోడైనా, మిత్రుడైనా, తల్లి అయినా, తండ్రి అయినా, గురువైనా, దేవుడైనా భర్తయే. నీవు ఆకలితో మలమలమాడుతుండగా నాకు ఈ పేలపిండి ఎందుకు? నేను నా భాగాన్ని తీసుకోవడం పాపం కదా! ఈ విధంగా మిమ్మల్ని వదిలి నేను భోంచేయగలనా? కావున నా వంతు పేలపిండిని ఆ బ్రాహ్మణోత్తముడికి అర్పించండి" అని చెప్పి, మునిపత్ని తన వంతు పేలపిండిని బ్రాహ్మణుడికి ఇచ్చింది. ఆ అతిథి దానిని కూడా తిని తృప్తి పొందలేదు.

సక్తుప్రస్థుడు అతని మనసును గ్రహించి మరలా విచారిస్తుండగా, ఆ మునీశ్వరుడి కుమారుడు తండ్రి దుఃఖాన్ని గ్రహించి, తన వంతు పేలపిండిని తండ్రికి చూపి ఇలాగ అన్నాడు, "పిత్రోత్తమా! ఈ పిండి చేత అతడిని తృప్తిపరచండి. తండ్రి చేయవలసిన పనిని చేయడం కుమారుని ధర్మం" అన్నాడు. అప్పుడు ఆ ముని తన కొడుకుతో, "కుమారుడు ఎంత పెద్దవాడైనా తండ్రికి బాలుడుగానే కనబడతాడు. బాలురకు ఆకలెక్కువ. కావున నీ పేలపిండిని తీసుకోవడం తగని పని అని చెప్పాడు. అప్పుడా ముని కుమారుడు "తండ్రియే కుమారుడని వేదం చెబుతుంది కదా! కాబట్టి ఈ పిండిని అతడికిచ్చి నన్ను ఆనందింపజేయండి" అని పలికాడు. కొడుకు మాటలకు ఆ మహాత్ముడు సంతోషించి, అతడి పేలపిండిని అతిథికి సమర్పించాడు. అతిథి దాన్ని తిన్నాడు కానీ అతడి క్షుద్బాధ తీరలేదు.

ఇది చూసిన సక్తుప్రస్థుడు ఆవేదన చెందాడు. అతడి ముఖం ప్రదర్శించే బాధను పసిగట్టిన కోడలు తన వంతు పిండిని మామ ముందు పెట్టి "దీనిని కూడా అతిథికి సమర్పించండి" అని చెప్పగా "అయ్యో ఆకలి చేత నీ శరీరం వణుకుతున్నది, నీ మనసు వ్యాకులత చెందింది. నీ పేలపిండిని నేనెలా గ్రహిస్తాను? అని వాపోయాడు. అప్పుడు కోడలు, "మీరు నా గురువునకే గురువులు. ప్రాణాలు గానీ, అవయవాలు గానీ మహాత్ముల సేవకే అంకితాలు కదా! ఈ పేలపిండి ఇవ్వడం నా విధి, మీరు దయతో స్వీకరించండి" అని పలికింది. ఆ మాటలకు ఒప్పుకొన్న ఆ మునిపుంగవుడు కోడలు వంతుకు వచ్చిన పేలపిండిని కూడా ప్రీతితో అతిథికి సమర్పించాడు. ఆ బ్రాహ్మణుడు దాన్ని సంతోషంగా భోంచేశాడు. అప్పటికి అతనికి తృప్తి కలిగింది. అతని ముఖం కాంతివంతమైంది.

అప్పుడు సక్తుప్రస్థుడితో "ఓ సుగుణసంపన్నా! నేను యముడిని! నిన్ను చూడడానికి వచ్చాను. నీ సదాచార ప్రకృతికి, నీ అతిథి సత్కారానికి ఆనందభరితుడనయ్యాను." అని చెప్పి తన నిజస్వరూపాన్ని చూపాడు. ఇంతలో ఆకాశం నుండి వస్తున్న సువర్ణమణిఖచితమైన విమానం కనబడింది. సక్తుప్రస్థుడు, అతని భార్య, కొడుకు, కోడలు యముడికి సాష్టాంగ నమస్కారం చేసి నిలబడ్డారు. అప్పుడు యముడు వారితో "సత్యధర్మపరాయణులైన మీకు నేటితో మోక్షం ప్రాప్తించింది. మీకోసం బ్రహ్మదేవుడు విమానం పంపాడు. ఇక మీరు విమానం ఎక్కి బ్రహ్మలోకంలోని బ్రహ్మసభకు వెళ్ళండి" అని చెప్పగా సక్తుప్రస్థుడు తన వారితో పాటు విమానం ఎక్కి బ్రహ్మలోకానికి వెళ్ళిపోయాడు.



www.Trb Tnpsc.com

ఇదంతా చూస్తున్న నేను, కన్నం నుండి బయటికి రాగా నా శరీరం మీద పేలపిండి సువాసన వ్యాపించి, ఆ అతిథి కాళ్ళు కడిగిన నీటి తడి అంటుకొంది. సక్తుప్రస్థుడు చేసిన ధర్మ మహిమ వల్ల ఒక వైపు శరీరం మాత్రం బంగారం అయ్యింది. మరో వైపు మాత్రం నా శరీరం అలాగే ఉండి పోయింది. నా శరీరం మొత్తం బంగారం చేసుకోవడానికి అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించాను. యజ్ఞయాగాలు జరిగే స్థలాల్లోని యజ్ఞభస్మంలో పొర్లాడాను. నా శరీరం మొత్తం బంగారం అవుతుందేమో అని ఆశపడిన నాకు నిరాశే మిగిలింది.

అంతటితో ఆగక, లోకంలో శ్రేష్ఠమైన నడవడిక గల ధర్మరాజు అశ్వమేధయాగం చేస్తున్నాడని తెలిసి, ఇక్కడైనా నా శరీరంలోని సగభాగం కూడా బంగారం అవుతుందన్న ఆశతో అన్ని చోట్లా పొర్లాడాను. యజ్ఞభస్మంలో కూడా ప్రవేశించాను. కానీ నాకేమీ విశేషం కనబడలేదు. నా అర్ధ శరీరం బంగారం కాలేదు . అందుచేత పొలాల్లో రాలిన గింజల్ని ఏరుకుని తిని బ్రతికిన ఆ బ్రాహ్మణోత్తముడి ధర్మంతో ఈ అశ్వమేధయాగం సాటికాదు" అని పలికి ముంగిస తాను ఎవ్వరికీ తెలియకుండా ఎటో వెళ్ళిపోయింది.

## అభ్యాస వేదిక

ప్రశ్నలు

1. ధర్మరాజు నిర్వహించిన అశ్వమేధయాగాన్ని ముంగిస ఏమని చెప్పింది?
2. సక్తుప్రస్థుడి గొప్పతనం ఎటువంటిది?
3. సక్తుప్రస్థుడి భార్య పేలపిండిని సమర్పిస్తూ భర్తను గురించి ఏమని చెప్పింది?
4. సక్తుప్రస్థుడి కొడుకు తన పేలపిండిని సమర్పిస్తూ ఏమన్నాడు?
5. సక్తుప్రస్థుడి కోడలు తన పేలపిండిని ఇస్తూ ఏమన్నది?
6. ముంగిస శరీరంలోని సగభాగం ఎలా బంగారంగా మారింది?

సూక్తి:

నవ్వు అందరికీ ఆనందానివ్వాలి, నవ్వు ఒకరికి సంతోషం, మరొకరికి దుఃఖం కాకూడదు.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

విభాగం 8

వ్యాకరణం

# 8.4 వాక్యాలు – రకాలు

కొన్ని అక్షరాలు కలిస్తే పదం అవుతుంది. కొన్ని పదాలు కలిసి పూర్తి అర్థానిచ్చే దానిని "వాక్యం" అని అంటారు. వాక్యాలు మూడు రకాలు. అవి,

1. సామాన్య వాక్యం : వాక్యంలో కర్త, కర్మ, క్రియ ఉండి, అర్థాన్ని ఇచ్చేది సామాన్య వాక్యం.

   ఉదా॥ శ్రీను గుడికి వెళ్ళాడు.

2. సంశ్లిష్ట వాక్యం: వాక్యంలో ఒక అసమాపక క్రియ, ఒక సమాపక క్రియ ఉన్నట్లయితే సంశ్లిష్ట వాక్యం అని అంటారు.

   ఉదా॥ శ్రీను పాలు తాగి, నిద్రపోయాడు.

3. సంయుక్త వాక్యం : (మహా వాక్యం) సామాన్య వాక్యాలు, సంశ్లిష్ట వాక్యాలు ఏవైనా రెండు గాని, అంతకంటె ఎక్కువగాని కలిగి ఉంటె దానిని సంయుక్త వాక్యం లేక మహావాక్యం అని అంటారు.

   ఉదా॥ శ్రీను గుడికి వెళ్ళి, ఇంటికి వచ్చి, పాలు తాగి నిద్రపోయాడు.

ప్రణాళికా పని

అ) కింది సంశ్లిష్ట వాక్యాలను విడదీసి, సామాన్య వాక్యాలుగా రాయండి.

ఉదా॥ వ్యాసుడు కాశీనగరానికి వచ్చి, తపస్సు చేశాడు.

వ్యాసుడు కాశీనగరానికి వచ్చాడు. వ్యాసుడు తపస్సు చేశాడు.

1. మాధవ్ మైదానానికి వెళ్ళి, ఖోఖో ఆట ఆదాడు.

   జ) ----------------

2. ప్రకాష్ బడికి వచ్చి, తరగతి గదిలో నిద్రపోయాడు.

   జ) --------------------------

3) నిఖిల్ కథల పుస్తకం చదివి, కథను చెల్లెలికి చెప్పాడు.

   జ) -----------------------

4) పిల్లలు బొమ్మలు గీసి, రంగులు వేశారు.

   జ) ---------------------



www.Trb Tnpsc.com

ఆ) కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా రాయండి.

ఉదా॥ సీతయ్య పూలు తెచ్చాడు. సీతయ్య పూల గుత్తులు తయారుచేశాడు.

సీతయ్య పూలు తెచ్చి, పూలగుత్తులు తయారుచేశాడు.

1. ప్రత్యూష పాటలు పాడింది. ప్రత్యూష బహుమతులు గెల్చుకున్నది.

   జ) ----------------------------------------

2) భాస్కర్ సంచి తీసుకున్నాడు. భాస్కర్ రైతుబజారుకు వెళ్ళాడు.

   జ) ---------------------------------

3) తాతయ్య రైల్వేస్టేషన్‌కు వెళ్ళాడు. తాతయ్య రైలు ఎక్కాడు.

   జ) ---------------------------------

4. కుందేలు క్యారెట్ తిన్నది. కుందేలు పొదలోకి వెళ్ళింది.

   జ) --------------------



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Trb Tnpsc.com

పద్యభాగం

విభాగం 9

# 9.1 త్యాగనిరతి

\- నన్నయ

**అభ్యసన లక్ష్యాలు:**

- శిబిచక్రవర్తి ఔన్నత్యాన్ని గురించి తెలుసుకోండి.
- త్యాగ గుణ అవశ్యకతను గుర్తించండి.

**కవి పరిచయం**



పేరు : నన్నయ

కాలం : 11వ శతాబ్దం

ఇతర రచనలు : మహాభారతం, ఆంధ్రశబ్ద చింతామణి, ఇంద్ర విజయం.

**పాఠ్యభాగ నేపథ్యం:**

పూర్వకాలంలో శిబి భృగుతుంగ పర్వతంపై యజ్ఞం చేశాడు. అప్పుడు ఇంద్రుడు, అగ్నిదేవుడు, శిబిచక్రవర్తి గుణగణాలను పరీక్షించాలనుకున్నారు. అగ్ని పావురంగా మారాడు. ఇంద్రుడు డేగరూపం ధరించాడు. డేగంటే భయంతో పావురం శిబిచక్రవర్తి వద్దకు వచ్చి శరణు కోరింది.

మన ప్రాచీన సాహిత్యంలో నైతిక విలువలకు ఎంతో ప్రాధాన్యం ఉన్నది. భారత, రామాయణాలు ఉత్తములైన రాజుల కథలను వివరిస్తాయి. వారిలో శిబిచక్రవర్తి త్యాగగుణానికి తార్కాణంగా నిలుస్తాడు. తనను ఆశ్రయించిన ఒక పావురాన్ని డేగ నుండి రక్షించడానికి తన ప్రాణాలను సైతం లెక్కచేయలేదు. అది ఎలాగో తెలుసుకుందాం.

త్యాగనిరతి అను ఈపాఠ్యభాగం మహాభారతంలోని అరణ్యపర్వంలోని తృతీయ ఆశ్వాసం నుండి గ్రహింపబడింది.

1. ఆ॥ నిన్ను సత్య ధర్మ నిర్మలుఁగా వింద
నట్టి నీకు బాడియయ్యె? యిప్పు
డతి బుభుక్షితుండనై యున్న నాకు నా
హార విఘ్న మిట్టులాచరింప?





2. వ॥ సర్వ భూతంబులు నాహారంబున జీవించి వర్థిల్లు, నిదినాకు భక్ష్యంబు గానినాఁడు బభుక్షావేదనంజేసి ప్రాణవియోగంబగు, నట్లయిన నా పుత్రులు భార్యయు జీవింపనేర, రొక్క కపోతంబు రక్షించి పెక్కు జీవులకు హింస సేయుట ధర్మవిరోధంబు

3. క॥ ధర్మజ్ఞులైన పురుషులు
ధర్మువునకు బాధసేయు ధర్మువునైనన్
ధర్మముగా మదిఁ దలఁపరు
ధర్మువు సర్వంబునకు హితంబుగ వలయున్ ...

4. వ॥ ఇక్కపోతంబు నాకు వేదవిహితంబైన యాహారంబు
' శ్యేనాః కపోతాన్ ఖాదయన్తి ' యను వేదవచనంబు గలదు
గావున దీని నాకు నాహారంబుగా నిమ్మనిన దానికి శిబి యిట్లనియె ....

5. తే॥ ప్రాణభయమున వచ్చి యిప్పక్షి నన్ను
నాశ్రయించె నాశ్రితునెట్టి యధముఁడయిన
విడువఁడనినను నేనెట్లు విడుతు దీని?
నాశ్రిత త్యాగమిది ధర్మవగునె? చెపుమ

**ఆలోచించండి - చెప్పండి**


1. సత్యధర్మ నిర్మలుడని శిబిచక్రవర్తిని ఎందుకన్నారు?
2. ఆశ్రితులను ఎందుకు విడిచిపెట్టకూడదు?



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

6. వ॥ నీవు పక్షివయ్యును ధర్మమెఱింగినట్లు పలికితి, శరణాగత పరిwww.Padasalai.Netలి యధర్మం బొండెద్ది? నీయాఁకలి దీననకాని యొంట నుపశమింపదే? నీ యత్నం బాహారార్థం బేని యిప్పు డివ్వనంబున మృగ మహిష వరాహ ఖగ మాంసంబులు దీనికంటె మిక్కిలిగాఁ బెట్టెద, నిక్కపోతంబు వలని యాగ్రహం బుడుగుము, దీని నేనెట్లును విడువ' ననిన శ్యేనం బిట్లనియె ....

7. ఆ॥ నాకు విహిత భక్షణంబిది; యిపక్షిఁ
బాని కావ నీకు బుద్ధియేని
యువని నాథ! దీని యంత నీ మాంసంబు
దూచి నాకుఁబెట్టు తొలగ కిపుడ





8. చ॥ www.Trb.Tnpsc.comమహా విహగోత్తమ' యంచు సంతసం
బున శిబి తత్క్షణంబ యసి పుత్త్రిక నాత్మశరీర కర్తనం
బనఘుఁడు సేసి చేసి తన యంగమునం గల మాంసమెల్లఁబె
ట్టినను గపోతభాగము కడిందిగ డిందుచు నుండె నత్తులన్

9. క॥ దానికి నచ్చెరువడి ధర
ణీ నాథుడు తనువు నందు నెత్తురు దొరుఁగం
దాన తుల యెక్క నంతన్
వాని గుణోన్నతికి మెచ్చి వాసవ దహనుల్

10. వ॥ శ్యేనకపోత రూపంబులు విడిచి నిజరూపంబులఁ జూపి 'నీ ధైర్య శౌర్యాది గుణంబు లనన్య సాధారణంబులు గావున నీకీర్తి నిత్యంబై శబ్ద బ్రహ్మంబు గలయంత కాలంబు వర్తిల్లుచుండు' యని శిబికి వరంబిచ్చి యింద్రాగ్నులు చనిరి.

భావాలు

1 "ఓ శిబిచక్రవర్తీ!" నీవు సత్యధర్మాలను ఆచరించటంచేత కళంకం లేనివాడివని విన్నాను. అటువంటి నీవు ఈ సమయంలో మిక్కిలి ఆకలితో ఉన్న నాకు ఆహారం దొరకకుండా చేయటం న్యాయమేనా?.

2. అన్ని ప్రాణులు కూడా ఆహారం మూలంగానే బ్రతుకుతూ వృద్ధి పొందుతాయి. ఈ పావురం నాకు ఆహారం కాకపోతే ఆకలి బాధతో నా ప్రాణాలు పోతాయి. అట్లైతే నా పిల్లలు, భార్య కూడా బతుకజాలరు. ఒక్క పావురాన్ని కాపాడి ఇన్ని ప్రాణులను హింసించటం ధర్మానికి వ్యతిరేకమే కదా!.

3. ధర్మం తెలిసినవారు ధర్మానికి కీడుచేసే ఎటువంటి ధర్మాన్నైనా ధర్మమని మనస్సులో తలచుకోరు. ధర్మం అనేది అన్నింటికీ మేలును కలిగించేదిగానే ఉండాలి..

4. ఈ పావురం నాకు వేదంచే నిర్దేశింపబడిన ఆహారం. "డేగలు పావురాలను తింటాయి' అనే వేద వాక్యం ఉన్నది. కాబట్టి దీనిని నాకు ఆహారంగా ఇవ్వు" అని అడిగిన డేగతో శిబి ఈ విధంగా బదులు పలికాడు.

5. "ప్రాణ భయంతో వచ్చి ఈ పావురం నన్ను ఆశ్రయించింది. ఎంతటి నీచుడయినా రక్షించమని వచ్చిన ఆశ్రితుడిని విడిచిపెట్టడు. నేనెట్లా విడిచిపెడతాను? ఆశ్రితులను విడిచి పెట్టడం ధర్మం ఎట్లా అవుతుందో నీవే చెప్పు".

6. నీవు పక్షివి ఐనప్పటికీ ధర్మం తెలిసిన దానివలె మాట్లాడావు. రక్షించుమని కోరి వచ్చిన వారిని విడిచిపెట్టటం కన్న అధర్మం మరొకటుంటుందా? నీ ఆకలి ఈ పావురాన్ని తింటే కానీ తీరదా? నీ ప్రయత్నం ఆహారం కోసమే అయితే ఇప్పుడు అడవిలో ఎన్ని జంతువులు లేవు? లేళ్ళు, దున్నలు, పందులు, పక్షులు మొదలైన వాటి మాంసాలు దీని కన్నా ఎక్కువగా పెడతాను. ఈ పావురం మీద కోపాన్ని విడిచిపెట్టు. దీన్ని మాత్రం నేను విడవను" అని శిబి చెప్పగా డేగ ఇలా బదులు పలికింది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

7. ఓ రాజా! ఈ పావురం నాకు సహజసిద్ధంగా కల్పించబడిన ఆహారం. ఒకవేళ దీన్ని నువ్వు కాపాడాలని అనుకుంటే, దాని బరువుకు తూగినంత మాంసాన్ని నీ శరీరం నుంచి నాకు పెట్టు అని అడిగింది.

8. అనగా సంతోషించిన శిబి "పక్షులన్నింటిలో గొప్పదానివైన నువ్వు నాపై దయ చూపావు" అని చెప్పి వెంటనే చిన్న కత్తితో తన శరీరంలోని మాంసాన్ని కోసి తక్కెడలో వేస్తూ పావురం బరువుతో తూకం వేశాడు. తన దేహంలోని మొత్తం మాంసం వేసినప్పటికీ పావురం ఉన్నవైపే తక్కెడ మొగ్గుతుంది.

9. తన శరీరం నుండి ఎంత మాంసం ఇచ్చినా పావురంతో సరితూగక పోవడంలో ఆశ్చర్యపడ్డ శిబి చక్రవర్తి తానే తక్కెడలో కూర్చున్నాడు. ఇటువంటి ఆత్మార్పణతో కూడిన అతని త్యాగ గుణాన్ని చూసి ఇంద్రుడు, అగ్నిదేవుడు మెచ్చుకొని .......

10. డేగ, పావురం రూపాల్లో ఉన్న ఇంద్రుడు, అగ్ని వారి నిజ రూపాలతో సాక్షాత్కరించి "నీ ధైర్య, శౌర్య గుణాలు చాలా గొప్పవి. ఇవి ఇతరులకు సాధ్యంకావు. కావున నీ కీర్తి శాశ్వతంగా ఉంటుందని చెప్పి వెళ్ళిపోయారు.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. పుత్రులు = కుమారులు
2. ఆశ్రితుడు = ఆశ్రయం కోరేవాడు
3. అవని = భూమి
4. కపోతం = పావురం
5. తనువు = శరీరం

### II. వ్యతిరేక పదాలు

1. ధర్మం × అధర్మం
2. సత్యం × అసత్యం
3. నిత్యం × అనిత్యం

### III. ప్రకృతి - వికృతి

1. సత్యం - సత్తెం
2. ధర్మం - దమ్మం
3. అగ్ని - అగ్గి
4. ఆహారం - ఓగిరం
5. పక్షి - పక్కి



www.Trb Tnpsc.com

### IV. విడదీసి రాయండి

1. ఇంద్రాగ్నులు =
2. త్యాగమిది =
3. ఆహారార్థం =
4. నేనెట్లు =
5. శౌర్యాది =

### V. సొంత వాక్యాలను రాయండి

1. ప్రాణభయం -
2. ఆత్మార్పణ -

### VI. ప్రశ్నలు

1. పావురాన్ని డేగ ఎందుకు తరుముకుంటూ వచ్చింది?
2. పావురానికి రక్షణ కల్పించింది ఎవరు?
3. త్రాసులో పావురం బరువుకు సమంగా ఎవరి మాంసం తూచిపెట్టారు?
4. ఎవరిని పరీక్షించాలని అగ్ని, ఇంద్రుడు వచ్చారు?
5. త్యాగం చేయుటలో ఉన్న గొప్పతనాన్ని అనుభూతిని వివరించండి.

### VII. విద్యార్థులకు సూచన

1. త్యాగాన్ని, దాని గొప్పతనాన్ని గురించి తెలుసుకోవాలి.

### VIII. ఉపాధ్యాయులకు సూచన

1. శిబి చక్రవర్తిలాగే గొప్ప త్యాగధనులు, దానశీలురును గురించి కథల ద్వారా విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

1. బలిచక్రవర్తి, రంతిదేవుడు, కర్ణుడు మొదలైనవారి కథలను సేకరించి ఒక ఆల్బమ్‌ను తయారుచేయండి.

సూక్తి:

త్యాగం వల్ల సదాచారం, సత్ప్రవర్తన వల్ల మానవజన్మ సార్థకమవుతుంది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net


విభాగం 9

గద్యభాగం

# 9.2 స్వామి వివేకానంద

అభ్యసన ఫలితాలు:

- స్వామి వివేకానంద వైశిష్ట్యాన్ని తెలుసుకోవడం.
- ఆధ్యాత్మిక చింతనలో భారతీయుల దృక్పథాన్ని తెలుసుకోవడం



ఆధునిక భారతంలో ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ రంగాలన్నింటినీ అత్యంత ప్రభావితం చేసినవ్యక్తుల్లో ప్రముఖుడు శ్రీ వివేకానందుడు. బానిసత్వంలో మగ్గుతున్న దేశానికి అత్యవసర సమయంలో ఆత్మబలాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిన వ్యక్తి అతడు. ప్రగాఢమైన ఆధ్యాత్మిక వారసత్వం, సామాజిక స్పృహ ఈ రెండింటి మేలు కలయికవల్ల ఏర్పడిన వ్యక్తిత్వం వివేకానందునిది.

కలకత్తా నగరంలో విశ్వనాథదత్తనే సుప్రసిద్ధ న్యాయవాది ఉన్నాడు. ఆయన భార్య భువనేశ్వరీదేవి పేరుకు తగిన సుగుణాలరాశి. ఆ దంపతులకు 1863, జనవరి 12వ తేదీన మకర సంక్రాంతి పండుగ నాడు ఒక అందాల మగబిడ్డ జన్మించాడు. బిడ్డకు నరేంద్రనాథదత్త అని పేరు పెట్టుకున్నారు. ముద్దుగా 'నరేన్' అని పిలుచుకునేవారు.

ఆరేళ్ల వయస్సులో నరేంద్రుడు తన విద్యాభ్యాసం మొదలు పెట్టాడు. మొదట్లో కొన్ని రోజులు పాఠశాలకు వెళ్ళకుండా తల్లిదండ్రులు నియమించిన ఉపాధ్యాయుడి వద్ద ఇంట్లోనే పాఠాలు నేర్చుకునేవాడు. ఆట పాటల్లోను, చదువులోను ఎంతో చురుకుగా ఉండేవాడు. అతడి జ్ఞాపకశక్తి అమోఘం! ఏ పాఠమైనా గురువు ఒక్కసారి చెప్పటంతోనే నేర్చుకునేవాడు. మళ్ళీ అప్పజెప్పగలిగేవాడు.

ఏడేళ్ళ వయస్సు వచ్చేటప్పటికి అతన్ని ఈశ్వరచంద్ర విద్యాసాగర్ స్థాపించిన మెట్రోపాలిటన్ ఇన్స్టిట్యూషన్‌లో చేర్పించారు. నరేంద్రుడి తెలివితేటలూ, చురుకుదనం, ఎప్పుడూ చిరునవ్వు చిందించే ముఖం, అన్నిటా ఎంతో ఉత్సాహంగా పాల్గొనే స్వభావం వల్ల అనతికాలంలోనే తోటి బాలురందరికీ నాయకుడయిపోయాడు. ఆటలంటే ప్రాణం. పరుగులు తీయడం, కుస్తీ పట్టడం, బాక్సింగు, గోళీ ఆటలు, కప్పగంతులూ ఒకటేమిటి ఉన్న ఆటలన్నీ ఆడేవాడు. కొత్త కొత్త ఆటలు కూడా కనిపెట్టేవాడు.



www.Trb Tnpsc.com

చిన్న వయస్సులోనే అతనికి భగవంతుని దర్శించాలనే తపన ప్రారంభమైంది. బాల నరేంద్రుడు చిన్న వయస్సులో తన తల్లి వద్ద ఎన్నో విషయాలు నేర్చుకునేవాడు. తల్లి భాగవత, రామాయణ మహాభారతాల్లోని కథలన్నీ చక్కగా కళ్ళకు కట్టినట్లు చెప్పేది. ముఖ్యంగా శ్రీరాముడి కథంటే నరేంద్రుడికి పంచప్రాణాలు. మట్టితో చేసిన చిన్న సీతారాముల విగ్రహాన్ని తెచ్చి రకరకాల పూలతో పూజించేవాడు. రామాయణమంటే ఎంత ప్రేమో! దైవం గురించి తెలుసుకోవాలని పరమ ఆసక్తితో ఉండేవాడు.

16 వ ఏట ప్రవేశపరీక్షలో ప్రథమశ్రేణి సంపాదించి 18వ ఏట ఎఫ్.ఏ పరీక్షలో ఉత్తీర్ణుడైనాడు. అన్ని రకాల అంశాలపై ఎన్నెన్నో గ్రంథాలు చదివేవాడు. అతడు విద్యను ఆర్జించే ఒక నిజమైన విద్యార్థి. జ్ఞాన సముపార్జనే అతని లక్ష్యం. భగవంతుని చూడాలనే పట్టుదల, తత్వాన్వేషణ అధికమైనాయి. ఇంతలో నరేన్ తండ్రి విశ్వనాథదత్త మరణించాడు. కుటుంబ భారం నరేన్ పై పడింది. నరేన్‌కు ఉద్యోగం కూడా దొరకలేదు. మనోధైర్యం, ఆత్మవిశ్వాసం మాత్రం సడలలేదు. పెండ్లి గూర్చిన ఆలోచన పూర్తిగా మానేశాడు. దేశంలో తన కంటే పేదరికంలో బాధపడేవార్ని చూచి ఎంతో బాధపడేవాడు. తినటానికి తిండి లేక పస్తులుండేవారు ఎందరో ఉండగా, తాను మాత్రం ఎందుకు తినాలని అప్పుడప్పుడు తానూ పస్తులుండేవాడు. "మనిషిలోనే భగవంతుడుంటే మానవులు కష్టాలు పడవలసిన అవసరమేముంది? ఏమైనా సరే, భగవంతుణ్ణి పట్టుకోవాలి. భగవంతుడెక్కడున్నాడు? మీకు కనిపించాడా? నాకు చూపించగలరా?" ఇటువంటి ప్రశ్నలు అనేక తాత్వికుల్ని అడిగేవాడు. జవాబు దొరకనేలేదు. నరేంద్రుడు తనకు వచ్చిన సందేహాలన్నీ అనేక పండితుల ముందు వెలిబుచ్చాడు. వారంతా వాదనలలో ఆరితేరినవారు. కానీ వారి వాదనలేవీ నరేంద్రుడికి సంతృప్తినివ్వలేక పోయాయి.

ఒకనాడు నరేన్‌కు రామకృష్ణ పరమహంస సన్నిధి లభించింది. తనను వేధిస్తున్న ప్రశ్నలు ఆయననూ అడిగాడు. పరమహంస జవాబు చెప్పాడు "భగవంతుడున్నాడు; నిన్ను చూచినట్లే ఆయననూ చూస్తాను; నీకు చూపించగలను" అంటూ పరమహంస నరేన్‌ను స్పృశించాడు. అంతే! ఒక్కసారి మెరుపు మెరిసినట్లైంది. విద్యుద్ఘాతం తగిలినట్లైంది. నరేన్ స్పృహతప్పి పడిపోయాడు. తేరుకొని, మేలుకొని రామకృష్ణ పరమహంసను చూశాడు. ఆయన మాటలలోని నిజాన్ని తెలుసుకున్నాడు. హస్త స్పర్శ మాత్రం చేతనే భగవంతుని చూపగలిగినందుకు ఆ గురుదేవునకు తన జీవితాన్నే అంకితం చేశాడు. గురుదేవుని ఆశీస్సులతో అచిరకాలంలోనే "నరేన్" వివేకానందుడు కాగలిగాడు.

వివేకానందుడు గురుదేవుని సందేశాన్ని ప్రపంచానికి అందించవలసిన అవసరాన్ని గుర్తించాడు. ఆ సమయం ఆసన్నమైంది అమెరికాలోని చికాగో నగరంలో ప్రపంచ సర్వమత మహాసభ జరుగుతున్నది. వేదికపై వివేకానందుడు నిలిచాడు. ఆప్యాయత తొణికిసలాడే అమృత మధురస్వరంతో "అమెరికా సోదరీ సోదరులారా!" అని సంబోధించాడు. అప్పటిదాకా అమెరికాకు తెలియని వింత సంబోధన అది. కనివినీ ఎరుగని ఆత్మీయమైన ఆ సంబోధనతో 70,000 మంది ప్రతినిధులు నిలువునా పులకించి, నిలబడి ఐదు నిమిషాల పాటు అఖండ కరతాళధ్వనులు చేశారు. వివేకానందుడు గొంతెత్తి మృదుల గంభీర స్వరంతో విశ్వజనీనమైన హిందూమత సిద్ధాంతాలను విశదంగా వినిపించాడు. పాశ్చాత్య ప్రపంచం హిందూమతానికి ఎంత ఋణపడివుందో అందరూ తెలుసుకొనేటట్లు చేసి, స్వదేశానికి వచ్చాడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. నరేంద్రుడు జన్మించిన రాష్ట్రం పేరు చెప్పండి.
2. కలకత్తా నగరం ఏ సముద్ర ఒడ్డున కలదు?





kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

భారతీయ వేదాంతం మాటలలోనేకాక ఆచరణలో చూపిన కర్మవీరుడు వివేకానందుడు. ఆత్మ బలానికీ, శరీర బలానికీ సమ ప్రాధాన్యమిచ్చి "ఉక్కునరాలతో ఇనుప పిడికిళ్ళతో భారత యువకులు పురోగమించాలని ఆయన ఉద్బోధ చేశాడు. భారతీయాత్మను జాగృతం చేసి యువతను ప్రభావితం చేసి ప్రాచీన భారత వైభవాన్ని భారతీయులకే కాకుండా ప్రపంచ ప్రజలకు కూడా సాక్షాత్కరింప జేసిన ప్రజ్ఞ ఆయనది.

మంచి ఆరోగ్యంతో 39 సంవత్సరాల వయస్సులో ఉన్న వివేకానందుడు 1902 జూలై 4న సాయంకాలం ధ్యాననిష్ఠలో మునిగి, ప్రశాంతంగా ప్రాణం విడిచాడు. జీవించింది నలభైయేళ్ళ లోపే అయినా భారతీయుల గుండెల్లో కలకాలం జీవించగలిగిన చిరంజీవి ఆయన. ఆయన సూక్తులు చిరస్మరణీయాలు. 'పువ్వు పుట్టగానే పరిమళించును' అని పెద్దలు చెప్పినానుడి అక్షరాల వివేకానందునికి సరిపోతుంది.

## అభ్యాస వేదిక

### I. అర్థాలు

1. పరమహంస = ఉన్నత పదం పొందిన సన్యాసి
2. విద్యుద్ఘాతం = మెరుపు దెబ్బ
3. అఖండ కరతాళధ్వనులు = ఎడతెగని చప్పట్లు
4. గర్జాగంభీర రవం = సింహ గర్జనవలె లోలోపల నుండి వచ్చే గంభీర కంఠధ్వని
5. విశ్వజనీనం = ప్రపంచ ప్రజలు
6. పెళ్ళి = వివాహం
7. సుగుణాల రాశి = మంచి గుణవంతురాలు
8. ఉద్యోగం = ప్రయత్నం

### II. ప్రకృతి వికృతి

1. ఉపాధ్యాయుడు - ఒజ్జ
2. స్వామి - సామి
3. ప్రజ్ఞ - పగ్గి, పగ్గియ
4. దశ - దెస



www.Trb Tnpsc.com

### III. విడదీసి రాయండి

1. విద్యాభ్యాసం =
2. ఉపాధ్యాయుడు =
3. వివేకానందుడు =
4. తత్త్వాన్వేషణ =

### IV. జతపరచండి

1. నరేన్ - కలకత్తా
2. బెంగాల్ - చికాగో
3. అమెరికా - వివేకానందుడు
4. న్యాయవాది - విశ్వనాథదత్త

### V. ప్రశ్నలు

1. నరేంద్రుని బాల్యం, విద్యాభ్యాసం గురించి రాయండి.
2. నరేంద్రుడు బాల్యంలో ఏయే ఆటలుపై ఆసక్తిని కలిగున్నాడు?
3. నరేంద్రుని సందేహాలను ఎవరు తీర్చారు?
4. నరేంద్రునికి భగవంతుని చూడాలనే కోరిక ఎప్పుడు మొదలైంది?
5. వివేకానందుని అమెరికా పర్యటన విశేషాలు తెలపండి.

### VI. విద్యార్థులకు సూచన

1. వివేకానందుని వంటి మహనీయులు మరికొందరిని గూర్చి తెలుసుకోండి.
2. రామకృష్ణ పరమహంస జీవిత చరిత్రను తెలుసుకోండి.

### VII. ఉపాధ్యాయులకు సూచన

1. వివేకానందుని జీవితం నుండి గ్రహింపదగిన నీతిని వివరించి, వారి మాటలలో వాటిని తిరిగి చెప్పించాలి.



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## ప్రణాళికా పని

1. వివేకానందుడు స్థాపించిన మఠాలు, అవి ఉన్న నగరాల పేర్లను పట్టికపరచి చార్టులో రాయండి.

**సూక్తి**

వృక్షాలు పరోపకారులు, ఆవులు పరోపకారులు, నదులు పరోపకారులు,
మనమూ పరోపకారం చేయాలి.



www.Trb Tnpsc.com

విభాగం 9

ఉపవాచకం

# 9.3 దయ



పూర్వం కపిలవస్తు నగరాన్ని శుద్ధోధనుడు అనే రాజు పరిపాలించేవాడు. అతని కొడుకు గౌతముడు. అతనికి సిద్ధార్థుడు అనే పేరు కూడా ఉన్నది. గౌతముడు చిన్నతనం నుండి పెద్దల మీద గౌరవం, భూతదయ వంటి సుగుణాలతో పెరిగాడు. దేవదత్తుడు అతని చిన్ననాటి మిత్రుడు.

ఒకనాడు వాళ్ళిద్దరు నదీతీరానికి పోయారు. అక్కడ ఆకాశంలో హాయిగా ఎగిరే హంసలను దేవదత్తుడు చూశాడు. వాటిని వేటాడాలని బాణంతో కొట్టాడు. ఆ బాణం ఒక హంసకు తగిలి గిలగిలా కొట్టుకుంటూ గౌతముని ముందు పడ్డది. గౌతముడు జాలితో కింద పడ్డ హంసను ఒడిలోకి తీసుకొని నెమ్మదిగా బాణం తీశాడు. దాని శరీరాన్ని నిమురుతూ దానికి ఊరట కలిగించాడు.

అప్పుడు దేవదత్తుడు అక్కడికి వచ్చి, "నేను హంసను కొట్టాను కాబట్టి అది నాదే!" అన్నాడు. "మిత్రమా! ఆకాశంలో హాయిగా ఎగిరే హంసను ఎందుకు హింసించావు? జీవహింస పాపం కదా!" అంటూ హంసను ఇవ్వడానికి గౌతముడు ఇష్టపడలేదు. దాంతో వాళ్ళ కొట్లాట రాజుగారి దగ్గరికి పోయింది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

ఇద్దరూ రాజాస్థానంలో న్యాయాధికారికి విన్నవించారు. దేవదత్తుని బాణం వల్ల హంస చచ్చిపోతే అది అతనిది అయ్యేది. కాని భూతదయతో గౌతముడు దాని ప్రాణాన్ని కాపాడినందు వల్ల అది గౌతమునిదే అవుతుందని న్యాయాధికారి తీర్పు చెప్పాడు. ఈ తీర్పుతో దేవదత్తుడు సంతోష పడలేదు. వెంటనే న్యాయాధికారి ఒక పీటను తెప్పించి దానిమీద హంసను ఉంచమన్నాడు. గౌతమున్ని, దేవదత్తున్ని విడివిడిగా హంసను పిలవమన్నాడు. అది ఎవరి దగ్గరకు పోతే అది వారిది అవుతుందని చెప్పాడు. మొదట దేవదత్తుడు హంసను పిలిచాడు.

అతని కోపపు చూపుకు, కఠినమైన పిలుపుకు హంస రాలేదు. గౌతముడు ఆప్యాయంగా హంసను పిలువగానే ఆ హంస అతని ప్రేమ పూర్వకమైన పలుకులకు ఎగిరి వచ్చి చేతి పైన వాలింది. గౌతముని అహింసా పద్ధతికి సభలోని వారంతా చప్పట్లు కొట్టారు. రాజు, న్యాయాధికారి సంతోషించారు.

నీతి: కాఠిన్యం కంటే ప్రేమ, దయ ఉన్నవాళ్లకే అందరి మన్నన దొరుకుతుంది.

## అభ్యాస వేదిక

ప్రశ్నలు

1. పూర్వం కపిలవస్తు నగరాన్ని ఏ రాజు పరిపాలించాడు?
2. గౌతముడు ఎటువంటి సుగుణాలు కలవాడు?
3. దేవదత్తుడు ఎవరు?
4. మిత్రులిద్దరూ నదీ తీరానికి వెళ్ళి ఏమి చేశారు?
5. న్యాయాధికారి ఏమని తీర్పు ఇచ్చాడు?

సూక్తి:
సమస్త ప్రాణికోటి యెడల దయ, కరుణ కలిగి ఉండడమే నిజమైన ధర్మం, నిజమైన మతం.
- గౌతమ బుద్ధుడు.



www.Trb Tnpsc.com

వ్యాకరణం

విభాగం 9

# 9.4 అవ్యయాలు - రకాలు

లింగ, వచన, విభక్తులు లేనివి అవ్యయాలు. అవి:

1. సహజ అవ్యయాలు ( ప్రతిపదోక్త అవ్యయాలు) : భాషలో సహజంగా ఏర్పడిన అవ్యయాలను ప్రతిపదోక్త అవ్యయాలని మన వ్యాకరణకర్తలు నిర్ణయించారు.

ఉదా॥ ఆహా! ఓహో! అయ్యో! అకటా! అట్లు, ఇట్లు, ఎట్లు మొదలగునవి.

1. ఆహా! ఆ సముద్రం ఎంత పెద్దదిగా ఉంది.

ఉదా॥ శ్రీను గుడికి వెళ్ళాడు.

2. లాక్షణిక అవ్యయాలు: వ్యాకరణ శాస్త్రాన్ని అనుసరించి ఏర్పడిన అవ్యయాలను లాక్షణిక అవ్యయాలని వ్యాకరణ కర్తలు నిర్ణయించారు. అసమాపక క్రియా పదాలు కొన్నింటిని లాక్షణిక అవ్యయాలని అంటారు.

ఉదా॥ తిని, వచ్చి, తినుచున్, వండుచున్, వెళ్ళి, చేసి, పోయి మొదలగునవి.

ప్రణాళికా పని

కింది వాక్యాలలో గల అవ్యయాలను గుర్తించండి.

1. ఆహా ఈ భవనం ఎంత అందంగా ఉంది?
2. ఓహో ఈ తోట నందనవనంలా ఉంది.
3. ఓహో అదెంతపని? చిటికలో చేస్తాను.
4. అమ్మో వాగులో మునిగి పోతానేమో!
5. అయ్యో పై నుంచి కిందకు పడిపోతున్నాను.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Trb Tnpsc.com

# వేమనపద్యాలు

– వేమన



కవి పరిచయం

కవి: వేమన

కాలం: క్రీ.శ. 1540 – 1600 ప్రాంతానికి చెందినవాడని పండితుల అభిప్రాయం.

రచనలు: వేమన శతకం

బిరుదు: "ప్రజాకవి"

శైలి: పండితులకే కాక పామరులకు సైతం సులభంగా అర్థమయ్యే రీతిలో వేమన పద్యాలుంటాయి.

1\. ఆ॥ అన్నిదానములను నన్నదానమె గొప్ప
కన్న తల్లి కన్న ఘనత లేదు
యెన్న గురునకన్న నెక్కువ లేదయా
విశ్వదాభిరామ, వినుర వేమ!



2\. ఆ॥ అంతరంగమందు నపరాధములు చేసి
మంచివాని వలెను మనుజుడుండు
ఇతరు లెఱుఁగకున్న యీశ్వరుఁడెఱు గడా
విశ్వదాభిరామ, వినుర వేమ!

3\. ఆ॥ తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాఁడు గిట్టనేమి
పుట్టలోనఁ జెదలు పుట్టవా గిట్టవా!
విశ్వదాభిరామ, వినుర వేమ!

4\. ఆ॥ తప్పు లెన్నువారు తండోప తండంబు
లుర్వి జనుల కెల్ల నుండు తప్పు;
తప్పు లెన్నువారు తమ తప్పు లెరుగరు,
విశ్వదాభిరామ, వినుర వేమ!

5\. ఆ॥ పూజకన్న నెంచ బుద్ధి నిధానంబు
మాటకన్న నెంచ మనసు దృఢము
కులముకన్న నెంచ గుణము ప్రధానంబు
విశ్వదాభిరామ, వినుర వేమ!

భావాలు:

1. అన్ని దానాలలో అన్నదానమే గొప్పదైనట్లు, కన్న తల్లిని మించిన గొప్పతనం వేరొకటి లేదు. అదే విధంగా గురువును మించిన దైవం లేదని తెలుసుకోవాలి.
2. చెయాల్సిన తప్పులన్నీ చేసి, మంచివాడిలా నటిస్తే సరిపోతుందా? అలాంటి వాడి తప్పులు ఎదుటి వారికి తెలియకపోవచ్చు. దేవునికి తెలియకుండా పోతాయా? తప్పక తెలుస్తాయి.
3. తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడు, పుట్టినా ఒక్కటే, చచ్చినా ఒక్కటే, పుట్టలో కూడా చెదులు పుడుతూ, నశిస్తూ ఉంటాయి కదా! కాబట్టి దయాగుణం ముఖ్యం.
4. తప్పులు వెతికేవారు చాలా మంది ఉంటారు. తప్పులు చేయడం మానవుల స్వభావం. ఇతరుల తప్పులు ఎంచేవారు తాము చేసే తప్పులను తెలుసుకోలేరు. తన తప్పులను ఎవరైతే తెలుసుకొంటాడో వాడే గొప్పవాడు.
5. ఆడంబరంగా పూజలు చేయడం కన్నా మంచిబుద్ధితో ఉండటం మంచిది. పై పై మాటలు చెప్పడం కన్నా మంచి మనసు ఉండటం కావాలి. కులం కన్నా గుణమే ముఖ్యం.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

# వ్యాసాలు

## 1. ఐక్యమత్యం

"ఐకమత్యమే మహాబలం" కలసి ఉంటె కలదు సుఖం" అన్నారు పెద్దలు. ప్రజలందరు

కలిసిమెలసి కష్టసుఖాలను ఒకరినొకరు పంచుకుంటూ జీవించడాన్ని ఐక్యమత్యం అంటారు. మన శరీరంలో అవయవాలు సమన్వయంతో కలిసి పనిచేస్తేనే మనం ఆరోగ్యంగా జీవించగలం. అలాగే సమాజంలో మనందరం కలిసి మెలసి ఉంటేనే దేశం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది.

ప్రకృతిలో పశువులు, పక్షులు కూడా ఐక్యమత్యంతో ఉండి, వాటికి కావలసినవన్నీ సమకూర్చుకుంటున్నాయి. ఒక చీమ తీపి పదార్థాన్ని చూస్తే తన తోటి చీమల్ని తీసుకొని వస్తుంది, "బలవంతమైన పాము చలిచీమల చేత చిక్కి చనిపోతున్నది కదా!" అంటె ఇక్కడ చీమలు ఐక్యమత్యం వలనే బలవంతమైన పాముని ఎదుర్కొనగలిగాయి.

పూర్వం మన దేశరాజులలో ఐక్యమత్యం లేనందువలన ఎంతో మంది విదేశీ రాజులు భారతదేశంపై దండయాత్ర చేశారు. మన దేశాన్ని ఆక్రమించుకోలిగారు. ఇక్కడే స్థిరపడి సంస్కృతిని, మతాన్ని, భాషను కూడా వ్యాప్తి చేసుకోగలిగారు. అలా మన భారతదేశం భిన్నమతాలకు, సంస్కృతులకు నిలయమైంది. దాదాపు

300 సంవత్సరాలు ప్రజలను బానిసలుగా చేసుకొని ఆంగ్లేయులు మన దేశాన్ని పాలించారు. వారిని ఎదిరించిఎందరో పోరాటం చేశారు. అన్నింటిని ఆంగ్లేయులు సులభంగా అణిచివేశారు. కానీ రక్తపాతం లేకుండా మహాత్మగాంధీ నేతృత్వంలో భారతదేశమంతా ఉద్యమించింది. చివరికి ఆంగ్లేయులు మన దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చారు. దేశం వదిలి వెళ్ళిపోయారు. ఇంతటి మహత్కార్యం ప్రజలందరూ ఐక్యమత్యంతో పోరాడినందువలనే సాధ్యమైంది. భారతదేశం "భిన్నత్వంలో ఏకత్వానికి" నిలయమైంది.

ప్రజలందరూ ఒకరినొకరు అర్థం చేసుకొని, గౌరవించుకోవాలి. స్పర్ధలతో, స్వార్థంతో, అసూయాద్వేషాలతో హింసతో మనం జీవిస్తే సమాజంలో అశాంతి నెలకొంటుంది. దేశాభివృద్ధి క్షీణిస్తుంది. మళ్ళీ మన దేశంపై దండయాత్ర చేస్తారు. కాబట్టి మనమంతా సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలి. ఐక్యమత్యంతో ఉండాలి.



www.Trb Tnpsc.com

## 2. గ్రంథాలయాలు

"గ్రంథం" అనగా పుస్తకమని అర్థం. అనేక రకాలైన గ్రంథాలను సేకరించి భద్రపరచిన ప్రదేశాన్ని " గ్రంథాలయం" అంటారు. ఆంగ్లంలో దీనిని "లైబ్రరీ' అని అంటారు.

ప్రాచీన కాలంలో కవులు గ్రంథాలను తాళపత్రాలపై (తాటి ఆకుల) రాసేవారు. రాజులు వాటిని సేకరించి, రాయసగాళ్ళచేత నకళ్ళు రాయించి భద్రపరిచేవారు. తంజావూరు సరస్వతీ మహల్‌లో మద్రాసు విశ్వవిద్యాలయంలో తాళపత్ర భాండాగారం ఉన్నది. ఆధునిక కాలంలో జాన్‌గూటన్ బర్గ్ ముద్రణా యంత్రాన్ని కనుగొన్న తర్వాత గ్రంథాల ముద్రణ సులభతరమైంది. ఎంత ధనవంతుడైనా నిత్యం ప్రచురితమయ్యే గ్రంథాలన్నింటినీ కొని చదవలేడు. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉంటాయి. కాబట్టి వాటిని చదువుకొని జ్ఞానాభివృద్ధిని పెంచుకోవచ్చు.

గ్రంథాలయంలో అనేక అంశాలకు సంబంధించిన గ్రంథాలుంటాయి. పురాణాలు, ఇతిహాసాలు, జీవిత చరిత్రలు, విజ్ఞానశాస్త్రం, పిల్లలకు సంబంధించిన పుస్తకాలు, సాహిత్య గ్రంథాలు, వీటితో పాటు దిన, వార, పక్ష, మాస, సాంవత్సరిక పత్రికలు ఉంటాయి. గ్రంథాలయాల్లో అవినీతి, అసభ్యతను బోధించే పుస్తకాలు ఉండకూడదు.

గ్రంథాలయాన్ని నిర్వహించడానికి ఉద్యోగులుంటారు. వీరు పాఠకులకు కావలసిన గ్రంథాలను వారికిచ్చి, చదివిన తర్వాత తిరిగి భద్రపరుస్తారు. పుస్తకాలను నలపకుండా, పేజీలను చింపకుండా జాగ్రత్తగా తిరిగి ఇవ్వాలి. గ్రంథాలయంలో మనం నిశబ్దతను పాటించాలి.

నేటి కాలంలో గ్రంథాలయాలు ప్రతి పాఠశాలల్లో, కళాశాలల్లో, విశ్వవిద్యాలయాలల్లో ఉన్నాయి. అంతేకాక ప్రతిగ్రామం, నగరం, పట్టణాల్లో కూడా గ్రంథాలయాలు ఉన్నాయి. కొన్ని గ్రంథాలయాలు ప్రభుత్వంచే నిర్వహించబడుతున్నాయి. ఇవికాక సంచార గ్రంథాలయాలు కూడా ఉన్నాయి. ఇవి ఒక చోటు నుండి మరొక చోటుకు వాహనంలో సంచారం చేస్తూ పాఠకులకు గ్రంథాలను పంపిణీ చేసి తిరిగి తీసుకుంటాయి.

### ఉపయోగాలు:

గ్రంథాలయాల వలన అనేక లాభాలున్నాయి. పిల్లలు, పెద్దలు అందరూ పుస్తకాలు చదివి జ్ఞానాభివృద్ధి చేసుకోవచ్చు. పేదవారు ఖర్చులేకుండా ఉత్తమ గ్రంథాలను చదవగలరు. వారి వారి అభిరుచికి తగినట్లు అన్ని రకాల పుస్తకాలు ఒకేచోట లభిస్తాయి. మంచి పుస్తకాలు మిత్రులవలె తోడ్పడుతాయి. అంతేకాక మనకు కలిగే సందేహాలను తీరుస్తాయి. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్ళి తమ కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గ్రంథాలయాలు ఎక్కువగా ఉన్న దేశంలో ప్రజలు విజ్ఞానవంతులవుతారు. విజ్ఞాన వివేకాలున్న ప్రజల వలన దేశం అన్ని స్థాయిల్లో ఉన్నతాభివృద్ధిని సాధిస్తుంది.



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

## 3. వృత్తి విద్యలు

కుటుంబ పోషణకై జీవనాధారమైన మానవ కృషిని వృత్తి అని వ్యవహరిస్తారు. వృత్తులకు సంబంధించిన విద్యనే వృత్తివిద్య అంటారు. పూర్వకాలం నుంచి సంఘంలో రకరకాల పనులు జేస్తూ మనుష్యులు స్వార్థం, పదార్థం అనే రెండూ సాధించుకుంటూ వస్తున్నారు. ముఖ్యంగా నేత, వడ్రంగం, కమ్మరం, అల్లిక, గీతపని, వ్యవసాయం, పశుపోషణ వంటివి ప్రధాన వృత్తులలో ఉన్నాయి. వీటిని పిల్లలు తమతల్లిదండ్రుల వద్ద నేర్చుకొని తర్వాత వారు తిరిగి తమ పిల్లలకు నేర్పుట జరిగేది. వీటిని తోడుగా వైద్యం, వస్తు నిర్మాణం, వస్తు శిల్పం వంటివి ఉన్నత వృత్తులుగ పరిగణింపబడుతుండేవి.

మనదేశంలో ఎన్నో యేండ్ల నుంచి చేతితో రకాల వృత్తుల్నిజేసుకుంటూ పల్లెలోను, పట్టణాలలోను ఎన్నో కుటుంబాలు జీవిస్తున్నాయి. మనదేశం హస్తకళలకు పుట్టినిల్లు అన్నదానికి నిదర్శనంగా పట్టుతో చీర తయారుజేసి అగ్గి పెట్టెలో పెట్టి బ్రిటీషు మహారానికి బహుమతిగా పంపిన సంఘటన ఉన్నది. ఇరవయ్యో శతాబ్దం వచ్చేసరికి చేతితో తయారుచేయు వస్తువులకు యంత్రాలు రావటం, యంత్రాలపై తయారుచేయబడిన వస్తువులకు మంచి గిరాకీ తగ్గిపోయినది. ఆ చేతి వృత్తులవారు చేయుపనికి గిట్టుబాటులేక వస్తువులకు గిరాకీ తగ్గిపోయినది. ఆ చేతి వృత్తులవారు చేయుపనికి గిట్టుబాటులేక ఆ వృత్తులు మాని వేరే మార్గాలను చూసుకొనవలసివచ్చింది. వస్త్రాలు, రకరకాల వస్తువులు లోహపు పాత్రలు మొదలైనవి యంత్రాల మీద తయారుజేయుట వలన హస్తవృత్తులు చేసేవారికి ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అవసరమైంది. పెద్ద పెట్టుబడిలేక కూలీలుగా మారసాగారు. యంత్రాల నిర్మాణం, వాటి మరమత్తులు మొదలైనవి కొత్త పద్ధతులలో జరుగుచున్నందున ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వాళ్ళకే ఉద్యోగాలు లభించడం లేనివాళ్ళకు నిరుద్యోగం ప్రాప్తించింది.



www.Trb Tnpsc.com

## లేఖ

### 3. మీ పాఠశాలలో జరుపుకొనిన స్వాతంత్ర్యదినోత్సవాన్ని గురించి నీ మిత్రునికి / మిత్రురాలికి లేఖ

చెన్నై
తేది:

ప్రియమైన మిత్రురాలు / మిత్రునికి,

నేను ఇక్కడ క్షేమంగా ఉన్నాను. బాగా చదువుతున్నాను. నీవు కూడా బాగా చదువుతున్నావని అనుకుంటున్నాను. మా పాఠశాలలో ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో వేడుకగా జరుపుకొన్నాం. ఎంతోమంది త్యాగమూర్తుల కష్టానికి ఫలితం ఈనాటి స్వాతంత్ర్యదినం.

ఆ రోజు మా పాఠశాలలో ఎంతో ఘనంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నాం. మా ప్రార్థనా మందిరాన్ని రంగురంగుల తోరణాలతోను, విద్యుద్దీపాలతోను అలంకరించారు. మా ప్రధానోపాధ్యాయురాలు జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని గురించి, ఎందరో నాయకుల త్యాగఫలితాన్ని గూర్చి చక్కగా మాట్లాడారు. మాకు అందరికి మిఠాయిలను పంచిపెట్టారు. ఈనాటి కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా జరుపుకొన్నాం. మీ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను ఎలా జరుపుకొన్నారో నాకు లేఖ ద్వారా తెలుపు.

ఇంతే సంగతులు

ఇట్లు,
నీ మిత్రురాలు/మిత్రుడు
XXXX

విలాసం

XXXX
నెం. 15, పటేల్ వీధి,
రామాపురం గ్రామం,
తిరుత్తణి. - 631 209
తమిళనాడు.



www.Padasalai.Net

kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Trb Tnpsc.com

# VII Standard

## Telugu Reader


### Academic Advisor

**Dr. P. Kumar,**
Joint Director (Syllabus)
SCERT, Chennai-6

### Reviewer

**Dr. T. Rajeswari,**
H.O.D. of Telugu,
Bharathi Womens College
Chennai - 108

### Authors

**V.Revathibala,** B.T.Asst. Telugu,
K.T.C.T. Girls' Higher Secondary School, Chennai.

**Dr. A.Venkatesulu,** B.T.Asst.Telugu,
Govt. High School, Keechalam, Pallipat Taluk,
Thiruvallur Dist. 631208

**P.Babu,** B.T.Asst.Telugu,
S.K.D.T Higher Secondary School,
Villivakkam Chennai - 600 049

**G.Poornima,** B.T.Asst. Telugu,
K.T.C.T. Girls' Higher Secondary School,
Chennai.

**C.Sivappa** B.T.Asst (Telugu)
Rajaji Memorial Government High School
Perandapalli Hosur
Krishnagiri (DT)-635109

### Art and Design Team

**Layout**
John smith, Gopinath, Porselvan, Prasanth. P

**QC**
Rajesh Thangappan
Arun Kamaraj Palanisamy

**Wrapper Design**
Kathir Arumugam

**Co-ordination**
Ramesh Munisamy


**This book has been printed on 80 G.S.M.**
**Elegant Maplitho paper.**

Printed by offset at:
Senthil Offset Printers, Sivakasi - 626 123.

www.Padasalai.Net





kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.com

www.Padasalai.Net



kindly send me your key Answers to our email id - padasalai.net@gmail.com